ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్ fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

1-2-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 1 పేజీలు: 10+4 వెల: 6.50

ఢిల్లీ సిఎం కేజ్రీవాల్‌కు మళ్లీ ఇడి సమన్లు

ఇమ్రాన్‌ఖాన్ ఇక జీవితాంతం జైల్లోనే..

5లో




# 'ఆత్మనిర్భర్'తో భారత్ ముందడుగు

మన సంస్కృతి, సంప్రదాయాలు ప్రపంచానికి దిక్సూచి

**చంద్రుని దక్షిణ ధ్రువంపై తొలిసారి అడుగిడిన అద్భుత విజయం**

జి-20 సదస్సు ఘనంగా నిర్వహించాం

**370 ఆర్టికల్ రద్దు, మహిళలకు 33% రిజర్వేషన్లు ప్రభుత్వ ఘనతే..**

ఏక్ భారత్, శ్రేష్ఠ్ భారత్ నినాదంతో ముందుకు

**దేశంలో 25 కోట్ల మంది ప్రజలకు పేదరికం నుంచి విముక్తి**

**కొత్త పార్లమెంటులో తొలిసారి ప్రసంగించిన రాష్ట్రపతి ముర్ము**



బడ్జెట్ సమావేశాల సందర్భంగా బుధవారం పార్లమెంటులో తొలిసారి ప్రసంగిస్తున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

**న్యూఢిల్లీ, జనవరి 31:** భారత సంస్కృతి సాంప్రదాయాలు,సభ్యత సంస్కారాలు ఎంతోచైతన్యవంతమైనవని, మన పరిశోధనలు, శాస్త్రసాంకేతిక పరిజ్ఞానం ఇపుడు ప్రపంచదేశాలకు అనుసరణీయంగా మారాయని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. పార్లమెంటు బడ్జెట్‌సమావేశాల సందర్భంగా తొలి రోజు ఉభయసభలనుద్దేశించి ఆమెప్రసంగించారు. ఆత్మనిర్భర్‌దిశగా భారత్ ఎంతోముందంజలో ఉందన్నారు. భారత్‌లోని శాంతినికేతన్‌ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు లభించిందని, బిర్సా ముండా జన్మదినాన్ని జన్‌జాతీయ దివస్‌గా జరుపుకుంటున్నామని ఆమె అన్నారు. ఆదివాసీ యోధులను స్మరించుకోవడం భారత్‌కుగర్వకారణమని చంద్రుడి దక్షిణ ధృవంపై దిగిన తొలిదేశంగా భారత్‌రికార్డు సాధించిందని రాష్ట్రపతి అన్నారు. ఆదిత్య ఎల్‌వన్‌మిషన్‌ను భారత్ దిగ్విజయంగా ప్రయోగించిం దని, భూమినుంచి 15 లక్షల కిలోమీటర్లదూరంలోఉన్న కక్ష్యలోనికి ఆదిత్య ఎల్‌వన్ ప్రవేశించిందని ఆమె గుర్తుచేసారు. జి20 దేశాల సదస్సును భారత్‌లోనిర్వహించడం ద్వారా ప్రపంచదేశాలకు తలమానికంగా భారత్ నిలిచిందని, ఆసియా క్రీడల్లో భారత్‌తొలిసారి107 పతకాలుగెలిచి భారత్ క్రీడాపటిమను నిరూపించుకుందన్నారు.తొలిసారిగా భారత్‌చరిత్రలో నమో భారత్‌రైలును తెచ్చామని, మహిళా సాధికారతకు ప్రాధాన్యతనిస్తూ నారీ శక్తివందన్ అధినియం బిల్లును చట్టరూపంలోకి తీసుకురాగలిగా మన్నారు. దీనివల్ల చట్టసభల్లో 33% స్థానాలు మహిళలకేరిజర్వేషన్ కల్పించడం జరుగుతుందన్నారు. నాచిన్నప్పటినుంచి గరీబీహటావో నినాదం వింటూనే ఉన్నానని,

>>2

# 'నంది'కాదు.. ఇక గద్దర్ అవార్డులు



బుధవారం హైదరాబాద్‌లో జరిగిన గద్దర్ జయంతి వేడుకల్లో సిఎం రేవంత్, డిప్యూటీ సిఎం భట్టి

ఆయన పేరుతో ఒక జిల్లా, టాంక్‌బండ్‌పై విగ్రహం ఏర్పాటు

గద్దర్ 76వ జయంతి వేడుకలో ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్

**హైదరాబాద్ (రవీంద్రభారతి), జనవరి 31 ప్రభాతవార్త:** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఉద్యమం మొదలు పెట్టిన వ్యక్తి, సమసమాజ నిర్మాణం, సమాజ చైతన్యానికి కాళ్లకు గజ్జెకట్టి, భుజంమీద గొంగళి వేసుకొని గళం విప్పి తన జీవితాన్నే త్యాగంచేసిన మహోన్నత వ్యక్తి గద్దర్ అని, క్రితంలో ప్రభుత్వం తరఫున ఇస్తున్న నంది అవార్డుల స్థానంలో కవులు, కళాకారులు, సినీప్రముఖులకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున తెలంగాణ లెజెండ్, తెలంగాణ సంస్కృతికి బ్రాండ్ అంబాసిడర్ అయిన గద్దర్ పేరున ప్రతీ సంవత్సరం గద్దర్ అవార్డులను ప్రదానం చేస్తామని రవీంద్రభారతి ప్రధాన మందిరం గద్దర్ అభిమానులు, కుటుంబసభ్యులు, ప్రేక్షకుల హర్షధ్వానాల మధ్య మార్మోగుతుండగా.. ఈ వేదికగా చెబుతున్నా.. ఇదే శాసనం.. ఇదే జీవో అని ప్రకటించిన తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఈ అవార్డులు ఈ సంవత్సరం ఉగాది పర్వదినం సందర్భంగా ప్రదానం చేసినా వచ్చే సంవత్సరం నుండి జనవరి 31న ప్రభుత్వపరంగా జరిపే గద్దర్ జయంతి రోజున ప్రదానం చేయడం

>>2



ఇడి అదుపులో జార్ఖండ్

# సిఎం సోరెన్

ముఖ్యమంత్రి పదవికి రాజీనామా

**కొత్త సిఎంగా చంపై సోరెన్**

**రాంచి, జనవరి 31:** భూకుంభకోణానికి సంబంధించి నిధులు బదలాయించారని, అనేక అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై విచారణ జరుపుతున్న ఈడీ అధికారులు జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్‌సోరెన్‌ను ఏనిమిషంలో అయినాఅరెస్టుచేయవచ్చున్న భావనతో సోరెన్ తన పదవికి రాజీనామాచేసారు. ఆయనభార్య కల్పనాసోరెన్‌కు పదవిని కట్టబెడతారని ముందుగా ప్రచారం జరిగినా అంచనాలు తల్లకిందులుచేస్తూ ముఖ్యమంత్రి పీఠంపై కొత్త పేరును తెరపైకి తెచ్చారు. జార్ఖండ్ కొత్త సీఎంగా

>>2

# యేడాదిలోగా 2 లక్షల ఉద్యోగాలు



బుధవారం హైదరాబాద్‌లో నర్సులకు నియామక పత్రాలు అందజేస్తున్న సిఎం రేవంత్, డిప్యూటీ భట్టి

టిఎస్‌పిఎస్‌సి ద్వారా ప్రభుత్వ శాఖల్లో నియామకాలు

**పోలీసు శాఖలో 15 వేల ఉద్యోగాల భర్తీ**

**హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఏడాదిలోపు 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) ద్వారా వివిధ ప్రభుత్వ శాఖల్లోని ఖాళీలను భర్తీ చేయనున్నట్టు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా నియమించబడిన స్టాఫ్ నర్సులకు ఎల్‌బీ స్టేడియంలో బుధవారం ముఖ్యమంత్రి రేవంత్, ఇతరమంత్రుల సమక్షంలో నియామకపత్రాలను అందజేశారు. కొత్తగా ఎంపికైన 6956 మంది స్టాఫ్ నర్సులకు నియామక పత్రాలను అంజేశారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వైద్య, ఆరోగ్య మంత్రి దామోదర రాజనర్సింహ, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, సీఎస్ శాంతి కుమారి తదితరులు పాల్గొన్నారు. నిరుద్యోగులు, విద్యార్థుల త్యాగాల మీద తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్రం ఇస్తామని సోనియాగాంధీ హామీ ఇచ్చి.. 2014లో ప్రత్యేక రాష్ట్రం ఇచ్చామన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేస్తామని స్పష్టం చేశారు. నిరుద్యోగులకు హామీ ఇచ్చినట్టుగా ఏడాదిలోపు 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని సీఎం హామీ ఇచ్చారు. పోలీసు శాఖలో 15 వేల ఉద్యోగాలను భర్తీ చేస్తామన్నారు. అలాగే వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను టీఎస్‌పీఎస్‌సీ ద్వారా భర్తీ చేస్తామని తెలిపారు. స్టాఫ్ నర్సుల నియామకం చాలా రోజులుగా పెండింగ్‌లో ఉందన్నారు. ఎంపికైనా అభ్యర్థులకు నియామకపత్రాలను ఇస్తున్నట్టు తెలిపారు. అందరూ నియామక పత్రాలను తీసుకొని ఉద్యోగాల్లో చేరాలని సీఎం పిలుపునిచ్చారు. స్టాఫ్‌నర్సులంటే రోగులకు కుటుంబ సభ్యుల్లాగా ఉంటారని అన్నారు. డాటర్లు..డాక్టర్లు మీరేనని అలా వ్యవహారించాలని సూచించారు. ఆరోగ్య తెలంగాణ నిర్మించడంలో స్టాఫ్ నర్సులదే కీలక పాత్ర అన్నారు. గడచిన పదేళ్ల యువత ఆకాంక్షలను గత ప్రభుత్వం నెరవేర్చలేదన్నారు. తెలంగాణ కోసం పోరాడిన యువతపై కేసులు పెట్టిందని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. కేసీఆర్ కుమార్తెను ప్రజలు ఓడిస్తే వెంటనే ఎమ్మెల్సీ పదవి ఇచ్చారని.. తెలంగాణ కోసం పోరాడిన వారి ఉద్యోగాల గురించి మాత్రం కేసీఆర్ పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం తప్పక నెరవేరుస్తుందన్నారు. ఇప్పటికే టీఎస్‌పీఎస్‌సీ ప్రక్షాళనలో భాగంగా కొత్తగా ఛైర్మన్‌తోపాటు మరికొంత మంది సభ్యులను నియమించామని.. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయనున్నట్టు తెలిపారు.

# పంచాయతీల్లో స్పెషల్ ఆఫీసర్లు

ముగిసిన సర్పంచ్‌ల పాలన

ఫైళ్లన్నీ ప్రభుత్వ స్వాధీనం

రేపు అధికారులతో మంత్రి సీతక్క విడియో కాన్ఫరెన్స్




**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి31:** గురువారం నుంచి స్పెషల్ ఆఫీసర్ల ఆధీనంలోకి గ్రామ పంచాయతీలు వెళ్లనున్నాయి. మధ్యాహ్నం 2 గంటలలోపు అన్ని గ్రామ పంచాయితీలలో ప్రత్యేక అధికారులు చార్జ్ తీసుకోనున్నారు. ఇప్పటి వరకు సర్పంచ్,ఉపసర్పంచ్‌లకు జాయింట్‌గా చెక్ పవర్స్ ఉండగా, గురువారం నుంచి స్పెషల్ ఆఫీసర్– విలేజ్ సెక్రటరీకి ఆ పవర్ బదిలీ అయింది. ఫిబ్రవరి 2వ తేదీన స్పెషల్ ఆఫీసర్స్‌తో పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించనున్నారు. తిరిగి సర్పంచ్ ఎన్నికలు నిర్వహించేంత వరకు పంచాయతీలన్నీ వీళ్ల పర్యవేక్షణలోనే పనిచేస్తాయి.తెలంగాణలో సర్పంచుల పదవీకాలం జనవరి 31వ తేదీతో ముగిసింది. వాళ్ల స్థానంలో స్పెషల్ ఆఫీసర్లను(శిక్షణతో సహా) నియమిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే ఏర్పాట్లు చేసింది. అయితే ఎన్నికలు జరిగేంత వరకు తమ పదవీకాలం పొడిగించాలని సర్పంచ్‌లు విజ్ఞప్తి చేయగా..ప్రభుత్వం నిరాకరించింది. దీంతో ప్రత్యేక అధికారులను నియమించకుండా సకాలంలో ఎన్నికలు నిర్వహించేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని సర్పంచులు హైకోర్టులో పిటీషన్ వేశారు. ఒకవేళ ఎన్నికలు నిర్వహించడం కుదరకపోతే తమ పదవీ కాలాన్ని పొడిగించేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరారు. ప్రత్యేక అధికారులనియామకంపై స్టే ఇవ్వాలని

>>2

## రాజన్న ఆలయ అభివృద్ధికి రూ. 20 కోట్లు

సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

7లో



'జ్ఞానవాపి'లో పూజలకు

# కోర్టు అనుమతి

వారంలోగా చేస్తామన్న కాశీవిశ్వనాథ ట్రస్టు

**న్యూఢిల్లీ,జనవరి 31:** ఉత్తరప్రదేశ్ వారణాసి వివాదస్పద జ్ఞానవాసి వ్యవహారంలో కీలక మలుపు చోటు చేసుకుంది. మసీదులో పూజలు చేసేందుకు హిందువులకు అనుమతి లభించింది.ఈ మేరకు వారంలోగా పూజలకు ఏర్పాటుచేయాలని వారణాసి కోర్టు బుధవారం అనుమతులు జారీ చేసింది.దీంతో హిందు శ్రేణుల్లో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి.'జ్ఞానవాపి మసీదు సెల్లార్‌లో పూజలు చేసేందుకు హిందు పక్షంవారికి కోర్టు అనుమతి ఇచ్చింది.జిల్లా యంత్రాంగం ఏడు రోజుల్లో ఏర్పాటుచేయాల్సి ఉంటుంది. ఇప్పుడు ప్రతి ఒక్కరికి హక్కు ఉంటుంది.ఈ తీర్పు చరిత్రాత్మకమైనది.

>>2

నేడు పార్లమెంటుకు

# ఓటాన్ అకౌంట్

సమర్పించనున్న ఆర్థిక మంత్రి నిర్మలమ్మ



**న్యూఢిల్లీ, జనవరి 31:** పార్లమెంటుఎన్నికలు జరగనున్న క్రమంలో పార్లమెంటులోప్రవేశపెట్టనున్న ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌పై అందరి ఆశలు నెలకొన్నాయి. వాస్తవానికి ఈ బడ్జెట్‌లో వరాలేమీ ఉండబోవని ఇప్పటికే ఆర్థిక మంత్రి స్పష్టంచేసినప్పటికీ కేంద్రం ఎన్నికల తాయిలాలు ఏమైనా ప్రకటిస్తుందేమోనన్న ఉత్కంఠ సామాన్య మధ్య తరగతి కుటుంబాలతోపాటు వాణిజ్య,పారిశ్రామికరంగంలోకూడా ఉంది. అదేవిధంగా మూలధన వ్యయం పెంచడంద్వారా ఉపాధిపెంచే కార్యాచరణ ఏదైనా ఉందా అన్న అంశంపైనా నిరుద్యోగ యువత ఎదురుచూస్తోంది. ఆర్థిక స్థిరీకరణకే ప్రభుత్వంఎక్కువప్రాధాన్యత ఇస్తుందని పారిశ్రామిక, వాణిజ్య వర్గాలు అంచనావేస్తున్నాయి. మరీముఖ్యంగా అన్నదాతలకు మరింత అండగా నిలవాలని

>>2



కేంద్ర పద్దులో తెలంగాణ

# ఆశలు తీరేనా?

**ప్రాజెక్టులకు జాతీయ హోదా, అదనపు నిధులకై డిమాండ్లు**

**15వ ఆర్థిక సంఘం నిధుల కోసం ఇంకా ఎదురు చూపులు**

**ప్రధానితో సిఎం భేటీలో కీలక అంశాలపై సానుకూలత**

**హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త:** ఆశలు ఫలిస్తాయా.. అడియాశలవుతాయా అనేది గురువారం తేలనుంది. బడ్జెట్ ప్రతిపాదనలపై కసరత్తు పూర్తి చేసుకున్న తెలంగాణ కొత్త ప్రభుత్వం కేంద్ర ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో తమకేమిస్తోందననే ఆశతో వేచి చూస్తున్నది. 2024 25 ఆర్థిక ఏడాదికిగానూ కేంద్ర ప్రభుత్వం ఓటాన్ అకౌంట్ బడ్జెట్ పద్దును ప్రవేశపెడుతోంది. ఇది పూర్తిస్థాయి బడ్జెట్ కాకపోయినప్పటికీ తెలంగాణ సర్కార్ తమ రాష్ట్రా నికి భారీగా నిధులను కేటాయించాలని కోరుతోంది. ఇప్ప టికే ఈ దిశగా సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీకి వెళ్లి ప్రధాని మోడీకే వినతి పత్రాలు అందజేశారు. రాష్ట్రానికి రావా ల్సి న, ఇంకా కావాల్సి న, విభజన హామీలలో పేరుకుపోయిన వాటిపై నివేదికలిచ్చారు. ఈ నేపథ్యంలో తాజా బడ్జెట్‌లో వీటిపై స్పష్టత రానున్నది. కొత్తగా అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రాష్ట్రంలో నెలకొన్న ఆర్థిక స్థితిగతులను శ్వేతపత్రాల రూపంలో ప్రజలకు వివరించింది. ఈ నేపథ్యంలో అప్పులు, వడ్డీ భారాలను కేంద్రానికి కూడా నివేదించింది. ఈ క్రమంలో ప్రధాని మోడీ సానుకూలంగా స్పందించినట్లు వార్తలొచ్చాయి. ఇదే నిజమైతే తెలంగాణపై కేంద్రం కరుణ చూపనుందని అంటున్నారు. ఇది ఎన్నికల ఏడాది నేపథ్యంలో దక్షిణాదిపై పట్టు బిగించేందుకు, తెలంగాణలో ఎంపీ సీట్లను గెలుచుకునేందుకు వరాలు కురిపించే అవకాశాలు ఎక్కువగానే ఉన్నాయి. తెలంగాణ ప్రాజెక్టులకు జాతీయ హోదాపై కేంద్రం

>>2

# నేడు పార్లమెంటుకు ఓటాన్ అకౌంట్

>> చూస్తోంది. ఏడాదికి ఆరువేలుగా మూడుదఫాల్లో ఇస్తున్న పెట్టుబడిసాయం ఈసారి తొమ్మిదివేలకు పెంచుతుందన్న ప్రచారం ఉంది. మహిళారైతులకు పెట్టుబడిసాయం రెట్టింపుచేసే ఛాన్స్ కూడా లేకపోలేదన్న వాదన ఉంది. దీనివల్ల మహిళా ఓటర్లను మోడీ సర్కారు తనవైపునకు లాక్కునే యత్నంచేస్తోంది. పారిశ్రామిక ఉత్పత్తి మందగించిన నేపథ్యంలో గ్రామీణప్రాంతాల్లో డిమాండ్‌ను పెంచే చర్యలకు ఊతం ఇస్తోంది. ఎఫ్ఎంసిజి విక్రయాలు గత ఏడాది గ్రామీణ భారతావనిలో 9.6శాతంగా ఉన్నాయి. గ్రామీణుల ఆదాయం, కొనుగోలుశక్తిపెంపుపై కేంద్రం దృష్టిసారించాలి. వ్యవసాయేతర ఆదాయం పెంచుకునేలా చిన్నసన్నకారురైతులనుప్రోతనసహించాలి. విద్యవైద్యరంగాలకు కేటాయింపులుకూడా పెంచాల్సిన అవసరం ఉంది. పిఎం ఆవాస్‌యోజన, ఎంఎన్‌రేగా పథకాలకు ఈసారి బడ్జెట్‌లోప్రాధాన్యం పెరగవచ్చున్న అంచనాలున్నాయి. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న భౌగోళికరిస్థితులు భారత్‌పై ఎంతమాత్రం ప్రభావంచూపించలేదు. 2023-24లో దేశ జిడిపి వృద్ధిరేటు 7నుంచి 78.3శాతం ఉంటుందని ఆర్బీఐ అంచనావేసింది. 2047 నాటికి అభివృద్ధిచెందిన దేశంగా మారాలని, 2025కల్లా ఐదులక్షలకోట్ల డాలర్ల ఆర్థికవ్యవస్థగా రావాలన్న పట్టుదలతో ఉంది. ఇందుకుగాను మేకిన్‌ఇండియాను మరింతప్రోత్సహించాలి. రిటైల్‌ద్రవ్యోల్బణం డిసెంబరు 5.7శాతంగా ఉంది. కట్టడిచేయాల్సిన అవసరం ఎంతో ఉంది. బడ్జెట్‌లో హైస్పీడ్ రైళ్ల ప్రస్తావన ఉంటుంది. తాత్కాలికపద్దులోనే ఏకంగా 2.8నుంచి మూడులక్షలకోట్లవరకూ రైల్వేలకు కేటాయింపులుండొచ్చని తెలుస్తోంది. ఇక పునరుత్పాదక ఇంధనం, ఫిన్‌టెక్, విద్యుత్ వాహనాలు, ఆరోగ్యసేవలు బీమా బయోటెక్నాలజీ, కృత్రిమ మేధ వంటి రంగాలకు బడ్జెట్‌లోప్రోత్సాహకాలు కూడా ఉంటాయన్న ఆశలున్నాయి. భారత ఎగుమతుల్లో 40శాతం ఎంఎస్ఎంఇ రంగానిదే. వారికి రుణపరపతి వెసులుబాటు మరింతపెరగాలని ఆ రంగం డిమాండ్‌చేస్తోంది. మొత్తంగాచూస్తే ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో నిర్మలమ్మ పెద్దగా ఉపశమనంకల్పించే ప్రయోజనాలు ఉండకపోవచ్చని నిపుణులు పేర్కొంటున్నారు.

# 'నంది'కాదు.. ఇక గద్దర్ అవార్డులు

>>జరుగుతుందని స్పష్టంచేశారు. గద్దర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం రవీంద్రభారతి ప్రధాన మందిరంలో మొట్టమొదటిసారిగా తెలంగాణ ప్రభుత్వపరంగా నిర్వహిస్తున్న గద్దర్ జయంతి వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి, విశిష్ట అతిథులు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టు విక్రమార్క, సాంస్కృతిక, పర్యాటకశాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్, గౌరవ అతిథులు కె.సాంబశివరావు, శైలజరామయ్యర్, మధుయాష్కిగౌడ్, గుమ్మడి విఠల్ సూర్యకిరణ్, డా. సంగంరెడ్డి పృథ్వీరాజ్, ప్రొ. కంచెఐలయ్య, డా. వెన్నెల గద్దర్, డా. మామిడి హరికృష్ణ తదితర ప్రముఖులతో కలిసి గద్దర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, జ్యోతిప్రకాసనం చేసి గద్దర్‌పై వ్రాసిన పాటకు జీవకణం; గద్దర్ తరగ నిగని గ్రంథాలను ఆవిష్కరించి ప్రసంగిస్తూ ప్రజాప్రభుత్వం ఏర్పాడాలన్న గద్దర్ ఆశయం, ఆకాంక్ష మాకు స్ఫూర్తి అని, ఆయనతో మాట్లాడితే వెయ్యేనుగుల బలమొస్తుందని, ఆ బలంతోనే గడీల ఇనుప కంచెలు బద్ధలుకొట్టి ప్రజాప్రభుత్వంలో ఏ దళితుడినైతే సిఎం చేస్తానని మాటిచ్చి మోసం చేసిన కెసిఆర్‌కు గుణపాఠంగా ప్రగతిభవన్‌ను జ్యోతిరావుపూలే భవన్ మార్చామని అన్నారు. రాష్ట్రంలోని ఒక జిల్లా గద్దర్ పేరు, ట్యాంక్‌బండ్‌పై గద్దర్ విగ్రహాన్ని ఏర్పాటుచేసే అంశాన్ని క్యాబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకుంటామని హామీనిచ్చారు. శాసనసభ ఎన్నికల్లో నిక్కర్‌పార్టీ, లిక్కర్‌పార్టీలను ఓడించిన ప్రజల సహకారంతో పార్లమెంటు ఎన్నికల్లో కూడా ఓడించి ఇంటికి పంపాలని కోరారు. అసెంబ్లీలో పూలే విగ్రహ ప్రతిష్టకు కల్లకుంట్ల కవిత శాసనసభాపతికి వినతిపత్రం ఇవ్వడమే తమ ప్రభుత్వం ప్రజాస్వామికమనడానికి నిలువెత్తు నిదర్శనమని రేవంత్‌రెడ్డి అన్నారు. గద్దర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సూర్యకిరణ్ స్వాగతోపన్యాసంలో గద్దర్ ఆశయాలు కొనసాగించడమే తమ సంస్థ లక్ష్యమన్నారు. ఉపముఖ్యమంత్రి మల్లు భట్టువిక్రమార్క మాట్లాడుతూ గద్దర్ ఒక రాష్ట్రానికి కాకుండా ఆయన ఆయనొక విశ్వమానవుడని, ఆయన ఆలోచనలు, ఆశయాలను, సూచనలను తమ ప్రభుత్వం పాటిస్తుందని అన్నారు. జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ప్రజాయుద్ధనౌక గద్దర్ గొప్పనాయకుడే కాకుండా కళాకారుడు కూడానని ప్రతీ గ్రామం, మండలాల్లో గద్దర్ స్ఫూర్తితో కళాకారులు, సాహితీవేత్తలు సమసమాజం కోసం అంకితమవ్వడమే ఆయనకిచ్చే నిజమైన నివాళి అన్నారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్, మధుయాష్కిగౌడ్, జయరాజ్, వెన్నెల, రాములు తదితరులు ప్రసంగించారు. సభకుముందు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, భట్టి విక్రమార్క, జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్‌గౌడ్, మామిడిహరికృష్ణ, వెన్నెల తదితరులతో కలిసి రవీంద్రభారతి ఫోయర్‌లో ఏర్పాటు చేసిన గద్దర్ ఛాయాచిత్ర ప్రదర్శనను లాంఛనంగా ప్రారంభించారు.

## వారం - వర్జ్యం

తేది : 01-02-2024, గురువారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
పుష్య మాసం, ఉత్తరాయనం
హేమంత ఋతువు, బహుళపక్షం
బ.షష్ఠి మ.2.04, చిత్త రా.3.48
వ.ఉ.10.01-11.47, దు.ఉ.10.35-11.20
2) మ.3.08-3.53, శ్రావణ కార్తె
శుభసమయం ఉ.5.30-6.30
రాహుకాలం-మ.1.30-3.00 వరకు

## వార్తాఫలం

**మేషం:** ముఖ్యమైన కార్యక్రమాలలో జాప్యం జరిగినా సన్నిహితుల సాయంతో పూర్తిచేస్తారు.

**వృషభం:** ఆర్థికపరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. కొత్త రుణాల వేట కొనసాగిస్తారు. వస్తు లాభం.

**మిథునం:** వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు. బంధువుల నుండి శుభవార్తలు అందుకుంటారు.

**కర్కాటకం:** భాగస్వామ్య వ్యాపారాలలో ఏర్పడిన తగాదాలు పరిష్కరించుకుంటారు. ధనలాభం.

**సింహం:** అనుకోని అవకాశాలు లభిస్తాయి. వాటిని సద్వినియోగం చేసుకోండి. సభలలో పాల్గొంటారు.

**కన్య:** జీవితభాగస్వామి సలహాతో ముందుకు సాగుతారు. సంతాన సాంకేతిక అవకాశాలు పొందుతారు.

**తుల:** ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది. దూరప్రాంతాల నుండి వచ్చిన వార్త వల్ల ఊరట లభిస్తుంది.

**వృశ్చికం:** ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు పెరుగుతాయి. వివాదాలు పరిష్కారమవుతాయి.

**ధనుస్సు:** వృత్తి, వ్యాపారాలలో క్రమేపి అభివృద్ధి సాధిస్తారు. అనుకోని ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి.

**మకరం:** పారిశ్రామిక, రాజకీయ వర్గాల వారు అప్రయత్న కార్యసిద్ధి పొందుతారు. వాహన యోగం.

**కుంభం:** ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. వివాహ, ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి.

**మీనం:** నూతన అవకాశాలు లభిస్తాయి. షేర్లు, భూముల క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



బడ్జెట్‌సమావేశాల సందర్భంగా బుధవారం పార్లమెంటులోకి వెళ్తున్న రాష్ట్రపతి ముర్ము. చిత్రంలో ప్రధాని మోడీ తదితరులు

# 'ఆత్మనిర్భర్'తో భారత్ ముందడుగు

>> నిజమైన పేదరిక నిర్మూలన ఇప్పుడే కొన సాగుతున్నదని రాష్ట్రపతి పేర్కొన్నారు. లక్షకోట్లకు రక్షణ రంగ ఉత్పత్తులుపెరిగాయని, డిజిటల్ ఇండియా నిర్మాణం ఎంతో గొప్ప అంశమని పేర్కొన్నారు. డిజిటల్ ఇండియాతోనే బానయంకింగ్ లావాదేవీలు మరింత సులువయ్యాయని ఆయుష్మాన్‌భారత్‌లో 57 కోట్లమంది సభ్యులున్నారని, జాతీయ రహదారులపరంగా లక్షా 40 వేల కిలోమీటర్లునిర్మించామని రాష్ట్రపతి పేరొనకన్నారు. 39 వందేభారత్‌రైళ్లు, యుశకినత, నారీశక్తి, రైతులు, పేదల అభివృద్ధికి కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. పదిలక్షల ఉజ్వలగ్యాస్‌కనెక్షన్లు ఇచ్చామని, కరోనా మహమ్మారిని సమర్థవంతంగా ఎదుర్కొన్నట్లు ద్రౌపది ముర్ము అన్నారు. అంతేకాకుండా పదిలక్షల కిలోమీటర్లదూరంగ్యాస్‌పైపులైన్లు ఏర్పాటుచేసామని, ముంబయిలో అటల్‌సేతు అతిపెద్ద వంతెనను ప్రారంభించామన్నారు. అదేవిదంగ ఆసామాన్య మధ్యతరగతికి అందుబాటులోకి పన్నుల వ్యవస్థను తెచ్చామని, ఏడు లక్షల ఆదాయం వరకూ పన్నులే లేవని, రెండుకోట్లమంది మహిళలు స్వయం సమృద్ధి సాధించామన్నారు. పిఎంకిసాన్‌ద్వారా పదికోట్లమంది రైతులకు పెట్టుబడిసాయం అందిస్తున్నట్లు తెలిపారు. దేశంలో 25 కోట్లమందిప్రజలను పేదరికంనుంచి విముకినతకల్పించామని, సరళీకృత వాణిజ్యంలో మోడీ సర్కారు విప్లవాత్మక మార్పులుతెచినచందన్నారు. లక్షకుపైగా స్టార్టప్‌లను ప్రోతనసహించామని, డీబీటి కింద రూ.25 లక్షలకోట్లుప్రజలకు నేరుగా అందించామన్నారు. డిజిటల్ చెల్లింపుల్లోప్రపంచంలో 46శాతం భారత్‌దేనని అన్నారు. విద్యాపరంగా జాతీయ విద్యావిధానం ఎ ంతో మేలైనదన్నారు. ఇంజనీరింగ్, మెడిసిన్ విద్యలు కూడా మాతృభాషలో చదివే అవకాశం కల్పించామని, వైద్యకళాశాలలను గణనీయంగాపెంచామని అన్నారు. ఆత్మనిర్భర్‌భారత్‌తో భారత్ స్వయం సమృద్ధిని సాధించిందన్నారు. శతాబ్దాలుగా కలలుకన్న రామాలయ నిర్మాణం సాకారం అయిందని, ఎన్నో అడ్డంకులు అధిగమించి ఆలయం ప్రారంభించామన్నారు. 5జి నెట్‌వర్క్ వేగంగా విస్తరిస్తోందని కొత్తక్రిమినల్‌చట్టాలు తెచ్చామని, ఏక్‌భారత్‌శ్రేష్ఠ్‌భారత్ నినాదంతో ముందుకుపోతున్నామన్నారు. కరోనాకాలంలో 80 కోట్లమందికి ఉచిత రేషన్ అందించామన్నారు. గ్రీన్‌మొబిలిటీనిప్రోతనసహిస్తునానననమని, సౌర విద్యుదుత్పత్తిలో మనదేశంప్రపంచంలోనే ఐదోస్థానంలో నిలిచిందని, దేశలో లక్షకకుపైగా స్టార్టప్‌లున్నాయన్నారు. పర్యాటకరంగంలో యువతకు ఉపాధి కల్పించామని, అ ఒడమాన్, లక్షద్వీప్ వంటిప్రాంతాలపై పర్యాటకులకు ఆసకినతపెరిగిందని, అయోధ్యలోప్రాణప్రతిష్ఠ తర్వాత 13 లక్షలమంది బాలక్‌రామ్‌ను దర్శించుకున్నారని రాష్ట్రపతి తన ప్రసంగంలో పేర్కొన్నారు.



బుధవారం శాసనమండలిలో కొత్త ఎమ్మెల్సీలుగా ప్రమాణం చేసిన అనంతరం మహేశ్, బల్మూరిని అభినందిస్తున్న మంత్రి ఉత్తమ్. చిత్రంలో చైర్మన్ మందాజగన్నాథం

## మండలిలో కొత్త ఎమ్మెల్సీలు మహేశ్, బల్మూరి

# ప్రమాణస్వీకారం

**హైదరాబాద్, జనవరి 31,ప్రభాతవార్త:** ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీలుగా ఎన్నికైన మహేశ్‌కుమార్‌గౌడ్, బల్మూరి వెంకట్‌లు బుధవారం ప్రమాణస్వీకారం చేశారు. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి వీరి చేత ప్రమాణస్వీకారం చేయించారు. ప్రమాణస్వీకారానికి శాసనసభవ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు, టిపిసిసి అఖిలభారత కాంగ్రెస్ పార్టీ టిపిసిసి ఇంచార్జీ దీపాదాస్ మున్షి, వి.హనుమంతరావు, కోదండరామ్, అమీర్‌అలీఖాన్ ఖైరతబాద్ డిసిసి అధ్యక్షుడు రోహిన్ రెడ్డి పలువురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీనుంచి హాజరైనారు. అయితే గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా నియామకమైన ప్రొఫెసర్ కోదండరామ్, అమీర్ అలీఖాన్ ప్రమాణ స్వీకారం చేయకుండా హైకోర్టు అడ్డుపడింది. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకురెండు ఎమ్మెల్సీ స్థానాలకు సంబంధించి యథాతథస్థితి కొనసాగించాలని హైకోర్టు ఆదేశాలు జారీచేయడంతో వారి ప్రమాణస్వీకారం నిర్ణయించిన కాలమానం ప్రకారం జరుగలేదు. గత ఏడాది గవర్నర్ కోటాలో దాసోజు శ్రవన్ కుమార్ సత్యనారాయణను నియమించాలని మంత్రి మండలి సిఫార్సులతో గవర్నర్‌కు బిఆర్ఎస్ ప్రభుత్వం పంపగా వాటిని గవర్నర్ తిరస్కరించారు. మంత్రి మండలి ప్రతిపాదనలు పంపినా తిరస్కరించిన ఆనాటి ఇద్దరుసభ్యులు దాసోజు శ్రవణ్, సత్యనారాయణ పిటీషన్‌దాఖలుచేయగా జస్టిస్ అలోక్ ఆధారే జస్టిస్ ఎస్.నంద లతో కూడా ధర్మాసనం మధ్యంతర ఉత్తర్వులు జారీచేసింది.

# 'జ్ఞానవాపి'లో పూజలకు కోర్టు అనుమతి

>> 1983లో అయోధ్య రామాలయ తాళాలు తెరవాలని కృష్ణమోహన్ పాండ్ ఆదేశాలు ఇచ్చారు. ప్రస్తుతం జ్ఞానవాపిలోనే నెలమాళిక తాళాలు తెరవాలని కోర్టు ఆదేశించింది' అని హిందువు తరఫున న్యాయవాది విష్ణు శంకర్ తెలిపారు. సుప్రీం కోర్టు ఆదేశాలు ..ఏఎస్ఐ సర్వే నేపథ్యంతో మసీద్ బేస్‌మెంట్‌కు సీల్ వేశారు. అయితే తాజా కోర్టు ఆదేశాలతో ఆ బారికేడ్లను తొలగించనున్నారు. అంతే కాదు విశ్వనాథ్ ఆలయ పూజారులు పూజలు నిర్వహించవచ్చని కోర్టు స్పష్టం చేసింది. జ్ఞానవాసి మసీదు అంతకుముందున్న హిందూ ఆలయ నిర్మాణం పైనే నిర్మితమయిందా అన్న విషం తేల్చేందుకు గత ఏడాది వారణాసి కోర్టు అక్కడ ఏఎస్ఐ సర్వే జరపాలంటూ ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలోనే వారణాసిలోని జ్ఞానవాసి మసీదు కాంప్లెక్స్ స్థానంలో భారీహిందూ ఆలయ నిర్మాణం ఉండేదని భారత పురావస్తుశాఖ ఇటీవల నివేదిక ఇచ్చింది. ప్రస్తుతం నిర్మాణం అంతకు ముందున్న నిర్మాణంపైన కట్టిందేనని సర్వేలో తెలిపింది. దీంతో హిందూ పక్షం వారు పూజలు చేసుకోవడానికి వారణాసి కోర్టు అనుమతి ఇవ్వడం గమనార్హం.

# నేడు కెసిఆర్ ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం

## బిఆర్ఎస్ ఎమ్మెల్యేలకు ఆహ్వానం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి31:** బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు గురు వారం మధ్యాహ్నం అసెంబ్లీకి వెళ్లనున్నారు. ముందుగా ఆయన ప్రతిపక్ష నేత ఛాంబర్‌లో పూజలు చేయనున్నారు. అనంతరం స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ సమక్షంలో కేసీఆర్ గజ్వేల్ ఎమ్మెల్యే గా ప్రమాణం చేయనున్నారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి రావాల్సిందిగా బిఆర్ఎస్ ఎమ్మెల్యేలందరినీ కెసిఆర్ ఆహ్వానించా రు. కాగా, తుంటికి ఆపరేషన్ కావడంతో డాక్టర్ల సూచన మేరకు కెసిఆర్ గత కొంతకాలంగా విశ్రాంతి తీసుకుంటున్నారు. ఇటీవల కర్ర సాయంతో నడవగలుగుతున్నారు.

# తెలంగాణ ఆశలు తీరేనా?

>> స్పందించనుందని తెలంగాణ ప్రభుత్వం ఆశి స్తోంది. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా ఇవ్వాలని రాష్ట్రం కోరింది. కాగా 2014 తర్వాత దేశంలో ఏ ప్రాజెక్టుకూ జాతీయ హోదా ఇవ్వని కేంద్రం 60శాతం నిధులకు సానుకూలంగా ఉన్నట్లు సమాచారం. ఇక గతంలో విభజన చట్టంలో హామీనిచ్చిన విధంగా బీఆర్‌జీఎఫ్(వెనుకబడిన జిల్లాలకు ఆర్థిక నిధులు)కోరుతోంది. ఉమ్మడి తొమ్మిది జిల్లాలకు ఏడాదికి ఒక్కో జిల్లాకు రూ. 50కోట్ల చొప్పున రూ. 450కోట్లు ఆశిస్తున్నది. గత మూడేళ్ల బకాయిలు రూ. 1800కోట్లు విడుదల చేయాలని ప్రధానికి సూచించారు. కరీంనగర్, జనగామలలో లెదర్ పార్కుల ఏర్పాటుకు ప్రతిపాదనలు చేసింది. పీఎం మిత్ర పథకంలో భాగంగా వరంగల్‌లోని మెగా టెక్స్‌టైల్ పార్కుకు బ్రౌన్ ఫీల్డ్ హోదానిచ్చిందని, దీనికి గ్రీన్‌ఫీల్డ్ హోదా కావాలని కోరింది. ఇందుకు గ్రాంట్ల రూపంలో రూ. 300కోట్లు కోరింది. మిర్యాలగూడ నుంచి హైదరాబాద్ విజయవాడలకు నూతన పారిశ్రామిక కారిడార్‌కు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వాలని, ఇందుకు రూ. 2300కోట్లు కోరింది. తెలంగాణకు 15వ ఆర్థిక సంఘం రూ. 2233 కోట్లు సిఫార్సు చేయగా, ఇప్పటివరకు ఈ నిధులు ఇవ్వలేదని స్పష్టం చేసిన తెలంగాణ ప్రభుత్వం తక్షణమే వీటిని విడుదల చేయాలని కోరింది. బడ్జెట్‌లో కేటాయింపులు చేయాలని కేంద్రాన్ని కోరింది. గత యూపీఏ హయాంలో తెలంగాణకు నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజైన్ మంజూరీకాగా, దీనిని రాష్ట్ర విభజన తర్వాత ఏపీకి తరలించారు. దీనిని పునర్‌మంజూరీ చేయాలని కోరుతోంది. జాతీయ చేనేత సాంకేతిక కేంద్రం కోసం ప్రతిపాదించింది. ఏపీ ప్రభుత్వం వినియోగించిన రాజ్‌భవన్, లోకాయుక్త, హైకోర్టులకు రూ. 408కోట్లు ఇప్పించాలని విజ్ఞప్తి చేసింది. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకుగానూ ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద దీనిని అనుసంధానం చేయాలని కోరింది. మెట్రో రైల్‌కు నిధులు, ఆర్ఆర్ఆర్ భూ సేకరణకు, ఇతర ప్రాజెక్టులకు ఆర్థిక సాయం కోరింది. కేంద్ర కేటాయింపుల ఆధారంగా రాష్ట్ర బడ్జెట్ తుది రూపుకు చేరనున్నది. ఇప్పటికే శాఖల వారీగా ప్రిబడ్జెట్ సమావేశాలు, సమీక్షలు పూర్తయ్యాయి. గొప్పలకు పోకుండా వాస్తవికత కోణంలో బడ్జెట్ పద్దులు సిద్ధమయ్యాయి. కాగా ఆరు గ్యారెంటీలు, ఇతర హామీలకు ప్రత్యేకంగా పద్దులను పథకాల వారీగా కేటాయింపులతో రెడీ చేస్తున్నారని తెలిసింది. రివైజ్డ్ బడ్జెట్ అంచనాలు అందడంతో భారీగా కోతలు పడనుండగా, ఆశించిన దానికంటే లోటు ఎక్కువగా నమోదు కానున్నది. ప్రధానంగా పలు సంక్షేమ కార్యక్రమాలకు మూలధన వ్యయాల్లో తేడాలను రివైజ్డ్ ఎస్టిమేట్స్‌లో చూపనున్నారు. వ్యవసాయ, ఇరిగేషన్, వైద్య, విద్యారంగాలతోపాటు స్కీములకు తప్పనిసరి నిధులతో బడ్జెట్ లరారనున్నదని చెబుతున్నారు. అయితే ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌కు కూడా అవకాశాలు ఉన్న నేపథ్యంలో ఆరేడు రోజుల్లో సమావేశాలు ముగించేలా తాత్కాలిక కేటాయింపులను కూడా వేరుగా రెడీ చేసనతున్నారు. దీంతో ఫిబ్రవరి 12నుంచి 14 తేదీలలో రాననష్ట్ర బడ్జెట్ సమావేశాలు జరిగే అవకాశాలు ప్రస్ఫుటమవుతున్నాయి.

# పంచాయతీల్లో స్పెషల్ ఆఫీసర్లు

>> కోరినప్పటికీ, హైకోర్టులో సర్పంచులకు చుక్కెదురైంది. దీంతో సర్పంచుల స్థానంలో గ్రామ పంచాయతీలలో ప్రత్యేక అధికారులు గురువారం నుంచి రంగంలోకి దిగుతున్నారు. ప్రత్యేక అధికారుల జాబితాను కూడా సిద్ధం చేశారు. సర్పంచుల రికార్డులన్నీ స్వాధీనం చేసుకోవాలని సంబంధిత శాఖాధికారులు ఆదేశించారు. తెలంగాణలో 12వేలకు పైగా గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ప్రస్తుతం గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక అధికారుల పాలన మొదలవనుండగా మరో ఆరు నెలల తర్వాతనే రాష్ట్రంలో ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నది. అప్పటి వరకు ప్రత్యేక అధికారులే పాలన చేయనున్నారు. పార్లమెంట్ ఎన్నికలు అయ్యాక కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక రిజర్వేషన్లు మార్చాలనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తుంది. పార్లమెంట్ ఎన్నికల తర్వాత పాత రిజర్వేషన్లే అమలు అయితే జూన్ లేదా జూలైలో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. ఒకవేళ రిజర్వేషన్లు మార్చాలి అంటే మరోసారి చట్టం చేయాల్సి ఉండే అవకాశం ఉన్నందున మరికొంత ఆలస్యం కానుంది. ఇదే ఏడాదిలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు కూడా జరుగనున్నాయి.

ప్రత్యేక అధికారులతో పాలన కొనసాగించడం రాజ్యాంగానికి విరుద్ధమని కేంద్ర మంత్రి, తెలంగాణ బిజెపి చీఫ్ కిషన్‌రెడ్డి ఢిల్లీలో గురువారం మీడియాతో మాట్లాడుతూ పేర్కొన్నారు. తెలంగాణలో స్పెషల్ ఆఫీసర్లతో గ్రామ పంచాయతీల పాలన రాజ్యాంగానికి విరుద్ధం, ఎన్నికలు నిర్వహించలేకపోతే ఇప్పుడు సర్పంచులనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. గ్రామ ఒపచాయతీలు లేకుంటే గ్రామ సభలు ఎలా పెడతారు? లబ్దిదారుల ఎంపికకు గ్రామ సభలనేవి తప్పనిసరి అన్నారు. ఎన్నికల లోపే గ్రామ సభల్లో లబ్దిదారుల ఎంపిక పూర్తి చేసి ఆరు గ్యారంటీలు అమలు చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు.

# ఇడి అదుపులో జార్ఖండ్ సిఎం సోరెన్

>> హేమంత్‌కు అత్యంత సన్నిహితుడయిన చంపై సోరెన్‌ప్రమాణస్వీకారానికి రంగం సిద్ధం అయింది. ప్రస్తుతం సోరెన్ మంత్రివర్గంలో ఆయన కేబినెట్‌మంత్రిగా కొనసాగుతున్నారు. మధ్యాహ్నంఒంటిగంటనుంచి రాంచీలోని హేమంత్‌సోరెన్ నివాసానికి వచ్చిన ఈడీ అధికారుల బృందం భూకుంభకోణం కేసులో ఆయనను సుదీర్ఘంగా విచారించారు. ఈ క్రమంలోనే ఆయనపై ప్రశ్నల వర్షం కురిపించిన ఈడీ హేమంత్‌సోరెన్‌ను అరెస్టుచేసే అవకాశాలు ఉన్నట్లు కనిపించాయి. ఈక్రమంలోనే సీఎం పదవికిహేమంత్‌సోరెన్ రాజీనామాచేసారు. రాజ్‌భవన్‌కు చేరుకున్న సోరెన్ గవర్నర్‌కు రాజీనామా లేఖను అందించారు. జార్ఖండ్‌ముక్తిమోర్చా ఎమ్మెల్యేలు అంతా రాజ్‌భవన్‌కు చేరుకున్నారు. వారితోపాటు కూటమిలోని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కూడా ఉన్నారు. సోరెన్‌స్థానంలోనే చంపైసోరెన్‌ను శాసనసభా పక్ష నేతగా ఎన్నుకున్నారు. దీనితోజార్ఖండ్ తదుపరి సీఎంగా చంపాఐసోరెన్ ఎన్నిక లాంఛనమే స్పష్టం అయింది. ఇదిలా ఉంటే సుదీర్ఘ విచారణజరిపిన ఈడీ అధికారులు విచారణలో సోరెన్ తమకు సహకరించడంలేదని భావించారు. ఈనేపథ్యంలోనే ఆయన్ను అదుపులోకి తీసుకుని రాంచీలోని ఈడీ డైరెక్టరేట్ కార్యాలయానికి తరలించారు.

## SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:31/01/24

DAY - SINGAM SERIES Dr No:224
1st Prize Rs.100000/- 495724
2nd Prize Rs.7000/- 20159
3rd Prize Rs.3500/-
05371 16065 21115 33176 47391
47607 51993 54226 64166 98338
4th Prize Rs.200/-
0865 3289 3855 4090 5314 6532 7000
7559 8137 9953
5th Prize Rs.100/-
0259 0425 0434 0889 1238 2292 6274
8645 9780 9803
6th Prize Rs.50/-
0057 1855 2889 4529 5964 7152 8366
0093 1985 3293 4646 6064 7381 8468
0253 2024 3447 4862 6183 7542 8730
0399 2081 3499 4912 6187 7592 8804
0404 2121 3645 4966 6213 7677 9218
0479 2149 3792 4981 6229 7685 9220
0513 2242 3801 4996 6376 7729 9361
0592 2264 3875 5005 6388 7818 9579
0621 2455 3993 5237 6441 7856 9613
1055 2543 4011 5292 6485 7932 9992
1172 2573 4022 5469 6628 7949
1250 2591 4275 5534 6720 8145
1405 2712 4286 5593 6932 8226
1533 2851 4332 5691 7064 8288
1569 2869 4439 5727 7132 8337

DAY - KUIL SERIES Dr No:224
1st Prize Rs.100000/- 395180
2nd Prize Rs.7000/- 10436
3rd Prize Rs.3500/-
36525 57605 58458 61534 62455
63811 76208 81979 84893 90695
4th Prize Rs.200/-
0162 0219 0826 1399 3064 5154 6757
7513 8221 9711
5th Prize Rs.100/-
2777 2973 3518 3948 4179 4592 4814
4948 6415 9442
6th Prize Rs.50/-
0129 2106 3460 4837 6156 7784 9054
0301 2202 3476 4912 6223 7875 9426
0635 2264 3501 4921 6361 7899 9520
0659 2279 3755 5013 6499 7996 9536
0814 2374 3857 5078 6637 8018 9729
0877 2453 3919 5110 6713 8402 9768
1016 2559 4045 5249 6776 8434 9833
1243 2611 4139 5282 6861 8528 9881
1409 2724 4306 5411 7016 8567 9898
1498 2741 4600 5622 7312 8614 9944
1509 2786 4630 5701 7348 8628
1603 2790 4656 5844 7360 8870
1961 3044 4668 5913 7473 8903
2060 3272 4704 6066 7586 8928
2074 3282 4774 6111 7708 8929

## ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:31/01/24

DAY - ROSA SERIES Dr No:224
1st Prize Rs.100000/- 728563
2nd Prize Rs.7000/- 30290
3rd Prize Rs.3500/-
01301 07867 15360 16253 27183
61013 65535 69054 82612 83356
4th Prize Rs.200/-
0743 1038 2704 3320 4149 5033 6862
7159 8123 8766
5th Prize Rs.100/-
1046 1484 1766 4567 5062 5157 6256
7326 7515 8696
6th Prize Rs.50/-
0133 1283 2701 4392 6397 7813 9144
0181 1284 2823 4402 6422 7927 9255
0459 1304 3138 4687 6752 8089 9436
0467 1433 3145 4823 6858 8154 9606
0521 1708 3374 5089 6899 8155 9611
0543 1769 3376 5160 7031 8189 9642
0611 1785 3393 5445 7175 8301 9769
0709 2022 3465 5476 7193 8353 9846
0844 2025 3965 5562 7260 8523 9865
0850 2045 4026 5687 7547 8599 9956
0851 2241 4106 5827 7557 8676
1097 2249 4220 5836 7597 8686
1228 2461 4224 5923 7676 8703
1240 2587 4255 5960 7742 8833
1256 2678 4262 6196 7801 8978

DAY - DEAR SERIES Dr No:224
1st Prize Rs.100000/- 841427
2nd Prize Rs.7000/- 56309
3rd Prize Rs.3500/-
02055 05608 45395 56228 60207
61904 69361 83883 98077 99939
4th Prize Rs.200/-
0488 2251 3445 3912 4975 6612 8519
8983 9383 9675
5th Prize Rs.100/-
0250 1112 4055 5044 5454 5789 6331
6414 8708 9771
6th Prize Rs.50/-
0060 1999 3572 4943 5914 7620 8976
0260 2025 3716 5008 5974 7783 9075
0484 2221 3804 5019 5987 7938 9088
0792 2224 3931 5036 6007 8192 9101
1045 2245 3963 5098 6233 8292 9173
1399 2295 3978 5175 6323 8294 9394
1420 2404 4038 5225 6368 8355 9587
1428 2430 4060 5266 6379 8357 9720
1521 2443 4353 5455 6416 8415 9742
1526 2499 4428 5525 6959 8534 9909
1819 2507 4548 5695 7041 8542
1829 2613 4588 5712 7160 8596
1892 2837 4741 5737 7367 8783
1943 3343 4843 5738 7482 8949
1998 3554 4871 5814 7543 8975

## THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:31/01/24

DAY - THANGAM SERIES Dr No:224
1st Prize Rs.100000/- 137222
2nd Prize Rs.7000/- 09401
3rd Prize Rs.3500/-
00035 17072 28141 31484 38203
60583 65816 68395 78982 81051
4th Prize Rs.200/-
0289 1488 1587 1787 2286 6646 6727
7886 8391 9968
5th Prize Rs.100/-
0551 1803 1840 3050 5679 6180 6376
6928 8621 9019
6th Prize Rs.50/-
0002 1696 3352 4973 6271 8116 9213
0084 1753 3441 5122 6371 8226 9291
0162 1838 3565 5232 6436 8255 9377
0303 1968 3829 5316 6497 8310 9380
0314 2257 3988 5485 6628 8427 9388
0512 2290 4031 5559 6750 8482 9554
0589 2370 4081 5601 7076 8620 9564
0663 2372 4087 5612 7089 8705 9617
0790 2395 4176 5694 7259 8863 9627
0848 2543 4202 6047 7277 8865 9873
0886 2669 4389 6087 7293 8890
1336 2867 4581 6105 7421 9018
1485 3186 4647 6192 7451 9048
1498 3232 4724 6227 7727 9049
1512 3244 4827 6237 8050 9136

DAY - VAIRAM SERIES Dr No:83
1st Prize Rs.50000/- 241702
2nd Prize Rs.7000/- 47281
3rd Prize Rs.3500/-
01458 09716 12845 15942 40464
40735 42083 44052 86141 94343
4th Prize Rs.200/-
0276 0534 2135 2190 3375 3518 3780
4895 7324 7694
5th Prize Rs.100/-
0171 0220 2414 3154 3731 4109 4118
5968 6260 7652
6th Prize Rs.50/-
0002 1895 3634 4481 5722 6770 8279
0061 2066 3769 4603 6017 7009 8365
0374 2302 3822 4914 6028 7032 8493
0716 2341 3971 4926 6037 7083 8908
0959 2464 4051 5043 6128 7108 9126
1061 2655 4105 5180 6186 7283 9568
1107 2733 4142 5262 6197 7296 9624
1130 2791 4145 5313 6214 7491 9694
1213 2894 4152 5324 6339 7514 9743
1322 2988 4155 5328 6377 7590 9937
1406 3186 4181 5341 6507 7817
1486 3365 4291 5387 6520 7830
1505 3455 4364 5427 6522 7870
1660 3528 4446 5479 6612 8086
1854 3612 4455 5568 6643 8129

## NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:31/01/24

DAY - NALLANERAM SERIES Dr No:224
1st Prize Rs.50000/- 567248
2nd Prize Rs.7000/- 93240
3rd Prize Rs.3500/-
08844 12386 14430 23136 48673
65501 77750 81246 99647 99927
4th Prize Rs.200/-
0155 2707 5263 5396 5773 6397 6415
6833 8046 8998
5th Prize Rs.100/-
0810 1539 2392 4013 4543 5364 5960
6515 8129 8836
6th Prize Rs.50/-
0016 1153 3380 4735 6127 7488 8885
0153 1415 3416 4899 6138 7493 8899
0184 1560 3502 5001 6353 7547 9031
0299 1659 3702 5076 6453 7551 9115
0377 1816 3704 5107 6538 7577 9317
0459 2295 3748 5149 6641 8123 9411
0508 2312 3852 5230 6735 8159 9660
0581 2363 3914 5308 6821 8179 9724
0666 2372 3961 5332 6894 8214 9825
0681 2679 3969 5425 6984 8250 9915
0753 2777 4204 5447 7188 8482
0846 2780 4304 5675 7243 8524
1040 3103 4314 5961 7281 8572
1069 3141 4568 6030 7315 8658
1111 3191 4592 6040 7480 8706

DAY - MANI SERIES Dr No:83
1st Prize Rs.50000/- 685842
2nd Prize Rs.7000/- 26214
3rd Prize Rs.3500/-
01777 39698 49450 68262 85673
87672 88667 88793 95278 98900
4th Prize Rs.200/-
0200 1063 1932 3781 4297 5294 6415
7604 8254 8439
5th Prize Rs.100/-
0293 1209 1564 2629 3741 6385 6668
7451 7780 8140
6th Prize Rs.50/-
0119 1665 3205 4594 5729 6925 8513
0158 1742 3283 4611 5911 6948 8905
0373 1769 3286 4673 6090 6957 8948
0399 2054 3609 4682 6165 7053 9031
0500 2154 3744 4765 6190 7329 9278
0558 2215 3763 4828 6245 7447 9374
0618 2217 4151 4834 6258 7751 9486
0725 2284 4203 4837 6288 7881 9673
0837 2532 4247 4980 6351 8038 9847
0914 2651 4263 5115 6405 8045 9909
1042 2661 4273 5216 6422 8191
1176 2738 4393 5347 6679 8213
1289 2776 4452 5393 6687 8356
1556 3054 4467 5424 6877 8454
1600 3169 4487 5522 6923 8457

## KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:31/01/24

DAY - KUMARAN SERIES Dr No:224
1st Prize Rs.50000/- 922939
2nd Prize Rs.7000/- 77212
3rd Prize Rs.3500/-
15343 15693 28385 36010 40259
53044 81129 90892 94768 98975
4th Prize Rs.200/-
0076 0332 1082 3368 4077 5174 5276
5733 8605 9663
5th Prize Rs.100/-
0284 3346 3347 5732 6183 6292 6859
7224 7285 7841
6th Prize Rs.50/-
0030 1896 3043 4608 5974 7516 8979
0205 1915 3153 4663 6060 7541 9060
0435 1989 3183 4754 6130 7694 9153
0530 2179 3276 4792 6441 7859 9372
0571 2303 3418 4856 6497 7877 9378
0612 2561 3543 5028 6508 7976 9673
0692 2621 3581 5042 6569 8429 9747
0717 2643 3592 5048 6635 8436 9754
0784 2699 3639 5050 6726 8469 9882
0847 2760 3691 5273 6849 8488 9891
0887 2800 3734 5287 7070 8586
1031 2836 3817 5315 7103 8752
1045 2934 4117 5327 7151 8832
1061 2985 4266 5779 7399 8890
1845 3006 4574 5837 7493 8931

DAY - VISHNU SERIES Dr No:224
1st Prize Rs.50000/- 435261
2nd Prize Rs.7000/- 58769
3rd Prize Rs.3500/-
16226 20377 28999 31458 47970
59112 66490 70499 78490 79427
4th Prize Rs.200/-
0211 1985 3597 6519 7070 7398 7431
8028 8964 9942
5th Prize Rs.100/-
2027 3899 4732 5899 6764 6910 8121
8438 8572 9704
6th Prize Rs.50/-
0030 1101 1882 4148 6230 7743 9024
0064 1125 1918 4274 6390 7808 9175
0097 1220 2139 4477 6749 7864 9235
0109 1252 2370 4481 6824 7963 9260
0117 1266 2383 4505 6893 7996 9266
0185 1329 2601 4511 6919 8172 9324
0264 1374 2641 4695 6957 8186 9575
0265 1527 2859 4783 7050 8465 9623
0346 1637 3631 5071 7243 8483 9666
0416 1662 3777 5206 7263 8583 9778
0774 1663 3794 5274 7284 8755
1033 1685 3810 5451 7344 8969
1044 1724 3824 5648 7417 8997
1067 1800 3954 5796 7517 9005
1074 1877 4125 6182 7663 9022

## SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:31/01/24

SWARNALAXMI SERIES Dr No:224
1st Prize Rs.50000/- 831444
2nd Prize Rs.7000/- 75546
3rd Prize Rs.3500/-
18878 29490 31929 42702 53443
53629 64279 75177 86348 97399
4th Prize Rs.200/-
1156 1385 2167 4633 5427 6157 6346
7090 7819 9918
5th Prize Rs.100/-
0016 1239 1460 1732 2544 2850 4044
4912 5032 5289
6th Prize Rs.50/-
0036 1680 2768 4192 5698 7298 8803
0060 1707 2840 4305 5778 7482 8871
0129 1798 2889 4334 5963 7816 8989
0136 1921 2935 4412 5972 7926 9010
0541 1922 2985 4530 6162 8050 9028
0555 1936 3024 4673 6223 8079 9138
0605 1937 3040 4927 6493 8134 9291
0827 2139 3213 5060 6560 8225 9315
0828 2309 3363 5082 6711 8274 9826
0996 2326 3364 5163 6729 8415 9891
1002 2394 3424 5216 6758 8426
1480 2454 3529 5313 6797 8475
1564 2519 3670 5315 6931 8571
1596 2536 4099 5447 6984 8579
1608 2672 4151 5464 7215 8718

DAY - LION SERIES Dr No:83
1st Prize Rs.50000/- 574148
2nd Prize Rs.7000/- 96872
3rd Prize Rs.3500/-
17375 17974 28147 39172 39845
41521 52250 63641 74331 85917
4th Prize Rs.200/-
0537 0881 1243 3520 4416 7402 7837
7938 8402 8596
5th Prize Rs.100/-
0749 1224 1779 2700 4105 5347 8484
9086 9363 9481
6th Prize Rs.50/-
0115 1554 3242 4874 6509 8045 9068
0141 1609 3510 5112 6554 8049 9087
0154 1744 3624 5466 6566 8138 9133
0164 2001 3644 5471 6812 8159 9227
0279 2124 3688 5565 6822 8291 9276
0428 2153 3708 5684 6877 8326 9302
0507 2211 3754 5770 6903 8468 9310
0585 2237 4024 5970 7001 8519 9659
0588 2273 4123 6045 7048 8542 9944
0696 2358 4440 6337 7053 8644 9947
0883 2597 4532 6358 7345 8667
1261 2679 4587 6371 7484 8771
1387 2848 4733 6412 7659 8871
1403 2918 4750 6414 7963 8927
1404 3115 4835 6420 8020 8989

# నీటివాటాలపై మరుగుతున్న రగడ

**స్పష్టత ఇవ్వకుండా కెఆర్ఎంబికి అప్పగించబోమన్న తెలంగాణ**

**ఉభయరాష్ట్రాలు కెఆర్ఎంబికి అప్పగించడానికి సమ్మతించాయని జలశక్తి మంత్రిత్వశాఖ వాదన**

**బోర్డు శాసనాత్మకబాధ్యత నిర్వహణకు నిధులు ఇరు రాష్ట్రాలు సమకూర్చాలి**

**శ్రీశైలం ఎన్ఎస్‌పి నిర్వహణ నియమాలపై కెఆర్ఎంబి సమావేశం నేడు, తెలంగాణ అధికారుల హాజరుపై అనిశ్చితి**

**హైదరాబాద్,జనవరి 31,ప్రభాతవార్త:**కృష్ణా నదిలో నీటివాటపై స్పష్టత లేకుండా ఉమ్మడి ప్రాజెక్టులైన శ్రీశైలం, నాగార్జునసాగర్ అప్పగించేదిలేదని ఖరాఖండిగా తెలంగాణ భీష్మ ప్రతిజ్ఞ ఓ వైపు ఘంటాపథంగా వినపడోతుంది. అనేక వివాదాస్పద అంశాలపై మేం జనవరి 17న నిర్వహంచిన సమావేశంలో ఇరు రాష్ట్రాలు పరస్పరం అంగికరించాయని కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ వాదిస్తున్నది. తెలంగాణ ప్రభుత్వం కెఆర్ఎంబికి అప్పగించేందుకు అంగీకరించక పోయినా శ్రీశైలం, ఎన్ఎస్‌పి నిర్వహణ నియమావళి( మేనేజ్‌మెంట్ ప్రోటోకాల్) కృష్ణానది యాజమాన్య బోర్డు గురువారం సమావేశం ఏర్పాటు చేసింది. కెఆర్ఎంబి సూపరిటెండెంట్ ఇంజనీర్ ఆర్.వి. ప్రకాశ్ మంగళవారం కెఆర్ఎంబి సభ్యరాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్‌కు, తెలంగాణకు మీటింగ్ నోటీసు, ఎంజెండా కాపీ పంపినారు. ఇరు రాష్ట్రాల ఇఎన్‌సిలు గురువారం శ్రీశైలం నాగార్జునసాగర్ ప్రాజెక్టుల ఔట్‌లెట్ నిర్వహణకు నియమావళి రూపకల్పన అంశాలపై జరిగే సమావేశంకు వచ్చి చర్చించాలని ఆయన కోరారు. రెండు రాష్ట్రాలు కెఆర్ఎంబికి వాటిని అప్పగించేందుకు పక్కా కార్యచరణకు రావాలని ఆదేశించారు. కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ జనవరి 17న అనేక వివాదాస్పద అంశాలపై నిర్వహించిన సమావేశంలో రెండు రాష్ట్రాలు శ్రీశైలం,నాగార్జున సాగర్ ల ప్రధాన్య భాగాలనిర్వహణ, మొత్తం 15 ఔట్‌లెట్స్ అప్పగించడానికి అంగీకరించాయని రెండు రాష్ట్రాల ఇ ఎన్ సి కెఆర్ఎంబి చర్చించి ప్రోటోకాల్‌లను ఖరారు చేయడానికి అంగీకరించాయని ఆర్‌విప్రకాశ్ పంపిన లేఖలో ఉంది. కెఆర్ఎంబి నిర్వహణ పరిధిలో ఉండే డ్యాంల వద్ద సిఆర్‌పిఎఫ్ భద్రతా దళాల పహారాలో ఉంటాయని బోర్డు అనుమతి తీసుకొని మాత్రమే ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ఇంజనీర్లు డ్యామ్‌పైకి రావాల్సి వుంటుందని అందులో పేర్కొనగా దానికి కూడా తెలంగాణ అధికారులు సంతకాలు పెట్టాయని కేంద్రజలశక్తి పంపిన ఎజెండాలో ఉన్నాయి. గతంలో సమ్మతించిన రీతిలో నెలరోజుల్లో అంటే ఫిబ్రవరి 17లోగా ఔట్‌లెట్ అప్పగించాలని వారు ఎజెండాలో పేర్కొన్నారు. కెఆర్ఎంబి శాసనాత్మక బాధ్యతను సమర్థవంతగా నిర్వహించడానికి ఇరు రాష్ట్రాలు సమకూర్చాలని వారు కోరారు. గతంలో బకాయిలు కూడా వెంటనే చెల్లించాలని డిమాండ్ నోట్ ఎజెండాలో ఉంది. ఈ రెండు ప్రాజెక్టుల నిర్వహణ ఎవరివైపు వారు చేసుకోవాలని ఐతే నిర్మాణం మరమ్మతులు వంటి పనులు ముందుగా కెఆర్ఎంబికి రాతపూర్వకంగా విన్నవించుకొని కెఆర్ఎంబి పర్యవేక్షణలో వాటిని చేయాల్సి వుంటుందని తెలిపారు. ఇలాంటి తెలంగాణకు ప్రతికూల అంశాలు ఉండటంతో నేటి సమావే శంకు హాజరు అవడంపై తెలంగాణ ఇంజనీరు అధికారులు అనిశ్చితికి గురువుతున్నారు. ప్రభుత్వంకు నివేది స్తామని ఈ మీటింగ్ వెళ్ళడం అంటే ఆత్మహత్యా సదృశ్యమే అని ఓ నీటి నిపుణుడు వ్యాఖ్యానించారు.

# ఆర్టీసీ సిబ్బందిపై వరుస దాడులు

**కండక్టర్లు, డ్రైవర్లకు భద్రత కరవు**

**కఠిన చర్యలు తప్పవని అధికారుల హెచ్చరిక**

**హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త :** ప్రయాణికుల భద్రతే లక్ష్యంగా సేవలందిస్తోన్న ఆర్టీసీ సిబ్బందికే రక్షణ లేకుండా పోతోంది. డ్రైవర్లు, కండక్టర్లపై ఏదో ఒక చోట దాడులు నిత్యకృత్యంగా మారాయి. కొన్ని సందర్భాల్లో బస్సులోనే ఉన్న ప్రయాణికులు, మరికొన్ని సందర్భాల్లో రోడ్డుపై తమకు దారి ఇవ్వడం లేదన్న ఆగ్రహంతో వాహనదారులు దాడులకు పాల్పడుతుండటం ఆందోళన కలిగిస్తోంది. దీంతో తాము విధులు సక్రమంగా నిర్వర్తించుకోలేక పోతున్నామని ఆర్టీసీ సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ వరుస దాడుదలపై ఆర్టీసీ ఉన్నతాధికారులు స్పదించి హెచ్చరిస్తున్నప్పటికీ పరిస్థితిలో ఏమాత్రం మార్పు రాకపోవడం ఆందోళన గమనార్హం. తాజాగా, బుధవారం హైదరాబాద్‌లోని హయత్‌నగర్ డిపోకు చెందిన కండక్టర్‌పై మహిళా ప్రయాణికురాలు దాడి చేసింది. ఇద్దరు కండక్టర్లపై నానా దుర్భాషలాడుతూ దాడికి పాల్పడిన ఘటన చర్చనీయాంశంగా మారింది. కాగా, ఇలాంటి ఘటనలు గతంలోనూ జరిగాయి. ఆర్టీసీ సిబ్బందిపై దాడులకు పాల్పడితే ఉపేక్షించేది లేదనీ, చట్టబద్ధంగా చర్యలు తీసుకుంటామని టీఎస్ఆర్టీసీ ఎండి విసి సజ్జన్నార్ హెచ్చరించారు. అయినప్పటికీ కండక్టర్ చిల్లర ఇవ్వలేదనో, లేక వచ్చిన స్టాప్ సరిగా చెప్పలేదనో సరిగ్గా స్పందించలేదనో ఇలా ఎదో ఒక కారణంతో ఆర్టీసీ సిబ్బందిపై దాడులు జరగడం నిత్యకృత్యంగా మారింది. ఇదిలా ఉండగా, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించిన నేపథ్యంలో మహిళా ప్రయాణికులు ఆర్టీసీ కండక్టర్లతో వివాదాలు జరుగుతుండటం ఆర్టీసీ అధికారులను ఆందోళనకు గురి చేస్తోంది. ఇదిలా ఉండగా, నిబద్ధత, క్రమశిక్షణతో సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్న ఆర్టీసీ సిబ్బందిపై దాడులు సరికాదని టీఎస్ఆర్టీసీ ఉన్నతాధికారులు పేర్కొంటున్నారు. ఇలాంటి దాడి ఘటనలు సిబ్బందిలో ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయడంతో పాటు మనోవేదనకు గురి చేస్తున్నాయని పేర్కంటున్నారు. మహాలక్ష్మి పథకాన్ని వినియోగించుకోవాలంటే కచ్చితంగా ఒరిజిన్ గుర్తింపు కార్డును సిబ్బందికి చూపించి టికెట్ పొందాలని సూచిస్తున్నారు.

ప్రయాణికులు తమ ఫిర్యాదులు, సమస్యలను సంస్థ దృష్టికి తీసుకుని వచ్చేందుకు కేంద్ర కార్యాలయం బస్ భవన్‌లో పటిష్టమైన వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. 24 గంటల పాటు అందుబాటులో ఉండే టీఎస్ఆర్టీసీ కాల్ సెంటర్ నం.040 69440000 కాల్ చేసి సమస్యలను చెప్పవచ్చని పేర్కొన్నారు. అలాగే, నేరుగా సమీపంలోని డిపో కార్యాలయాలకు వెళ్లి వివరించవచ్చని పేర్కొంది. ఫిర్యాదు సంస్థ దృష్టికి వచ్చిన వెంటనే స్పందించి తగిన చర్యలను అధికారులు తీసుకుంటారని వెల్లడించారు. ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లపై దాడులకు పాల్పడే వారెవరైనా ఉపేక్షించేది లేదనీ, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# మరో మూడు గ్యారంటీలకు ఎంతెంత!


**ఖర్చులపై ఆరా...తేలిన లబ్దిదారుల సంఖ్య**

**పార్లమెంట్ ఎన్నికలకు ముందే ప్రయోజనం**

**హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త :** రాష్ట్ర బడ్జెట్‌లో ప్రస్తుతం అమలు చేస్తున్న రెండు గ్యారెంటీలకుతోడు మరో మూడు గ్యారంటీలకు నిధులు దక్కనున్నాయని సమాచారం. లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ వచ్చే అవకాశాల నేపథ్యంలో కొత్త పథకాల అమలుపై కోడ్ ప్రభావం పడుతుందని భావిస్తున్న రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఈలోగా మరో రెండు లేదా మూడు గ్యారంటీలను అమలు చేసితీరాలని యోచిస్తోంది ఈ నేపథ్యంలో తాజాగా మూడు గ్యారెంటీలపై కొంత సమాచారం సేకరించింది. ఎన్నికల్లో మహిళా ఓటర్లు మద్దతు తెలిపేందుకు వీలుగా ఈ పథకాలు ఉపకరిస్తాయని భావిస్తోంది. ఇందుకుగానూ రూ. 500లకు గ్యాస్ సిలిండర్ ఇచ్చే పథకంతోపాటు రూ. 2500ల పథకం, గృహనిర్మాణానికి రూ. 5లక్షల ఆర్థిక సాయంపై వచ్చిన దరఖాస్తులను పరిశీలించి లెక్కలు వేస్తోంది. ఆయా పథకాల అమలుతో ఖజానాపై పడే భారం అంచనా వేస్తోంది. ఒకవేళ వచ్చే నెలనుంచే అమలు చేయాల్సి వస్తే నెలకు ఎంత ఖర్చవుతుందనే అంచనాలను ఆర్థిక శాఖ రూపొందించి ప్రభుత్వానికి అందజేసింది.

**ఒక్కో పథకానికి ఇంత వ్యయం...**మహిళలకు నెలకు రూ. 2500 అందించే ఆర్థిక సాయం పథకానికి రాష్ట్రవ్యాప్తంగా 92.93 లక్షల దరఖాస్తులు వచ్చాయి. ఇందులోనుంచి ఇప్పటికే పింఛన్ తీసుకుంటున్న 42లక్షల మందిని తొలగిస్తే మరో 50లక్షల మందికి ఈ పథకం అందించాల్సి రానుంది. ఇందుకు రూ. 12,500కోట్లు వెచ్చించాల్సి రానున్నది. ఇందుకు నిధులపై ఆర్థిక శాఖకు కీలక సూచనలు జారీ అయ్యాయి. ఇక రూ. 500లకు గ్యాస్ సిలిఎండర్ పథకానికి 91.5లక్షల దరఖాస్తులు వచ్చాయి. ఒక్కో కుటుంబానికి ఏడాదికి ఆరు సిలిండర్లకు ఈ పథకం వర్తింపజేస్తే దాదాపు రూ. 2,300కోట్ల ఖర్చవనుంది. ఇందిరమ్మ ఇండ్ల పథకానికి కూడా కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ప్రధాని ఆవాస్ యోజనను వర్తింపజేసేలా డిమాండ్ చేస్తోంది. ఇప్పటికే ఆర్టీఈసీ బస్సుల్లో ఉచిత ప్రయాణానికి మహిళనుంచి మంచి మద్దతు వస్తున్న నేపథ్యంలో పార్లమెంట్ ఎన్నికలకు ఆయా పథకాలు మరింత మేలు చేస్తాయని, విపక్షాల విమర్శలకు అవకాశం లేకుండా చేసేందుకు ఈ మూడు గ్యారంటీలకు ముహూరనతం ఖరారు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఈ నేపథ్యంలో బడ్జెట్ కూర్పుపై జరిగిన సమీక్షా సమావేశాలలో అన్ని శాఖలతోపాటు ఈ మూడు గ్యారెంటీలపై విస్తృతంగా చర్చించారు. వాటికి అయ్యే నిధులను సమన్వయం చేసే మార్గాలపై కూడా పలు ప్రతిపాదనలు చేశారు. దీంతో సీఎం రేవంత్‌రెడ్డి తీసుకునే తుది నిర్ణయంపైనే ఆర్థిక శాఖ అధికారులు వేచిచూస్తున్నారు. ఒకవేళ ఆయా గ్యారంటీలను అమలు చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి అధికారికంగా ప్రకటించిన వెంటనే నిధులను చెల్లించేందుకు వీలుగా నగదును రెడీ చేస్తున్నారు. పౌరసరఫరాలు, గృహనిర్మాణ, మహిళా సంక్షేమ శాఖలకు ఈ దిశగా ఆదేశాలు జారీ చేశారు. ఏ క్షణమైనా సిద్ధంగా ఉండాలనే అంతర్గత ఆదేశాలతో అధికారులు అప్రమత్త మయ్యారు.

# హైదరాబాద్ ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి సమగ్ర ప్రణాళిక ఇవ్వండి



**హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త:** గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ట్రాఫిక్ సమస్యపై సిఎం రేవంత్ రెడ్డి బుధవారం నాడు ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. సచివాలయంలో జరిగిన ఈ సమీక్షలో చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి, డిజిపి రవి గుప్తా, నిఘా విభాగం అధిపతి శివధర్ రెడ్డి, సిటీ కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి, సైబరాబాద్, రాచకొండ కమిషనర్లు అవినాష్ మొహంతి, సుధీర్ బాబు, సిఎం ముఖ్య కార్యదర్శి శేషాద్రి, హెచ్ఎండిఎ కమిషనర్ దానకిశోర్, బల్దియా కమిష నర్ రొనాల్డ్ రోస్, సిఎం కార్యదర్శి షా నవాజ్ ఖాసీం సహా ట్రై కమిషనరేట్ల ట్రాఫిక్ విభాగం సహా ఇతర విభాగాల అధికారులు, బల్దియా, హెచ్ఎండిఎ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ట్రాఫిక్ సమస్యను పరిష్కారం కోసం సమగ్ర ప్రణాళికను రూపొందించాలని ఆదేశించారు. అంతర్జాతీయ నగరంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్‌లో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని క్రమపద్ధతి ప్రకారం నియంత్రించేందుకు పటిష్టమైన విధానం తయారు చేయాలని సిఎం కోరారు. ఈ విధానం భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా వుండడంతో పాటు ముందు చూపుతో వుండాలని ఆయన కోరారు. గ్రేటర్ పరిధిలో ట్రా ఫిక్ సమస్యను పరిష్కరించేందుకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, ఈ విషయంలో బల్దియాతో పాటు పోలీసు విభాగాలు మరింత సమన్వయంతో పనిచేయాలని సిఎం సూచించారు. ఈ విషయంలో కన్సల్టన్సీల చేత క్షేత్రస్థాయి పరిస్థితులపై అధ్యయనం చేయించాలని ఆయన కోరారు. పెరిగిన వాహనాల రద్దీకి అనుగుణంగా ట్రాఫిక్ నియంత్రించేందుకు తగినంత ట్రాఫిక్ సిబ్బంది వుండాలని, ఈ క్రమంలో మొదట హోంగార్డుల నియామకాలను చేబట్టాలని ఆయన సూచించారు. మూడు నెలల వ్య వధిలో ఈ ప్రక్రియ పూర్తి కావాలని సిఎం ఆదేశించారు. కొత్తగా భర్తీ అయ్యే హోంగార్డులకు తగిన శిక్షణను ఇవ్వాలని, అప్పటి వరకు ఇతర విభాగాల్లో డిప్యూటేషన్‌పై పనిచేస్తున్న హోంగార్డులను వెనక్కు రప్పించి ట్రాఫిక్ విభాగంలో వారి సేవలను వాడుకోవాలని సిఎం కోరారు. ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా వుండే ఉదయం, సాయంత్రం వేళల్లో ట్రాఫిక్ పోలీసులతో పాటు సివిల్ పోలీసుల సేవలను కూడా వాడుకోవాలని సిఎం రేవంత్ రెడ్డి కోరారు. ట్రై కమిషనరేట్లలో ట్రాఫిక్ పోలీసు స్టేషన్లను ఇప్పటి పరిస్థితులకు అ నుగుణంగా అప్‌గ్రేడ్ చేయాలని, మరింత మంది సిబ్బందిని నియమించాలని ఆయన ఆదేశించారు. రద్దీ జంక్షన్లతో పాటు ఇతర జంక్షన్ల వద్ద ఆటోమె టిక్ సిగ్నళ్లు వున్నప్పటికీ, ఈ వ్యవస్థ మీద ఆధారపడకుండా వుండేందుకు సిబ్బందిని నియమించాలని ఆయన కోరారు. ట్రాఫిక్ సమస్యను చక్కదిద్దేందుకు రహదారులు, జంక్షన్ల విస్తర ణపై దృష్టి సారించాలని రద్దీ ఎక్కువగా వుండే ప్రాంతాలలో ఎల్‌బి నగర్ తరహాలో సబ్ వే, అండర్ పాస్, సర్ఫేస్ వే నిర్మాణాలు చేబట్టాలని సిఎం ఆ దేశించారు. ట్రా ఫిక్ సమస్యను చక్కదిద్దేందుకు ట్రై కమిషనరేట్ల పరిధుల్లో బల్దియా జోనల్ కమిషనర్లతో పోలీసు అధికారులు సమన్వయంగా మెలగాలని రేవంత్ రెడ్డి సూచించారు. జ ంట నగరాలు, శివార్లలో పార్కింగ్ సమస్యను పరిష్కరించేందుకు మల్టీ లెవల్ కార్ పార్కింగ్ వ్యవస్థను ప్రోత్సహించాలని, ఇందుకు సంబంధించి ప్ర త్యేక పాలసీని రూ పొందించాలని ఆయన కోరారు. ఇందుకోసం ప్రైవేటు స్థలాలను గుర్తించాలని సిఎం సూచించారు. పార్కింగ్ కేంద్రాల ఏర్పాటుకు ముందుకు వచ్చే వారికి ప్రభుత్వ రా యితీ ఇవ్వాలని సిఎం పేర్కొన్నారు. అన్ని విధానాలతో ఈ పాలసీని రూపొందించాలని ఆయన కోరారు. రహదారులతో పాటు ఫుట్‌పాత్‌ల ఆక్ర మణలను తొలగించేం దుకు సమిష్టిగా కృషి చేయాలని ఆయన సూచించారు. లే అవుట్లకు హెచ్ఎండిఎ అనుమతులు ఇచ్చే సమయంలో అక్కడి రహదారులు,పార్కు లు, మౌలిక వసతులకు ఎంతస్థలం కేటాయించాలనే దానిపై మళ్లీ సమీక్షించాలని, ఈ విషయంలో అభివృద్ధి చెందిన దేశాల్లో వున్న పద్ధతులను అనుసరించాలని రేవంత్ రెడ్డి కోరారు.

గ్రేటర్ పరిధిలో అపార్ట్‌మెంట్లకు అనుమతులు ఇచ్చేటపుడు ఆయా ప్రాంతాలలో వుండే ట్రాఫిక్ రద్దీని దృష్టిలో వుంచుకోవాలని సిఎం సూచించారు. ట్రాఫిక్ సమస్య పరిష్కారం కోసం అధికారులు ప్రతీనెల సమావేశమవ్వాలని సిఎం కోరారు.

**కన్సల్టెన్సీలచే అధ్యయనం చేయించాలని ఆదేశం**

**డిజిపి, ఇతర ఉన్నతాధికారులకు సిఎం రేవంత్ సమావేశం**

**పోలీసు స్టేషన్ల స్థాయిని పెంచడంతోపాటు సిబ్బంది కొరతలేకుండా హోంగార్డులను నియమించాలి**

**పార్కింగ్ సమస్య పరిష్కారానికి మల్టీలెవెల్ పార్కింగ్ వ్యవస్థను ప్రోత్సహించాలి**

## హైకోర్టులో సీనియర్ న్యాయవాదుల గుర్తింపు..

**దరఖాస్తు గడువు 15 వరకు పొడిగింపు: హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్**

**హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త :** రాష్ట్ర హైకోర్టులో సీనియర్ న్యాయవాదుల గుర్తింపు గడువును పెంచారు. ఫిబ్రవరి 15 మధ్యాహ్నం 2 గంటల వరకు పొడిగిస్తూ ఉన్నత న్యాయ స్థానం నిర్ణయించింది. ఈ మేరకు హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ముందుగా నిర్ణయించిన ప్రకారం సీనియర్ న్యాయవాదుల గుర్తింపు గడువు జనవరి 31 సాయంత్రం 5 గంటలతో ముగిసింది.హైకోర్టు అడ్వకేట్స్ అసోసియేషన్ కార్యదర్శి వినతి మేరకు ఈ విషయం పరిశీలించి గడువును పొడిగించినట్లు ఉత్తర్వులో రిజిస్ట్రార్ జనరల్ పేర్కొన్నారు. ఉన్నత న్యాయస్థానం మార్గదర్శకాల ప్రకారం సీనియర్ న్యాయవాదుల గుర్తింపు ప్రక్రియ జరుగుతుంది.

## పెండింగ్ చలాన్ల చెల్లింపు గడువు మళ్లీ పెంపు

**హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పెండింగ్‌లో వున్న ట్రాఫిక్ చలాన్లను రాయితీతో చెల్లించేందుకు గడువును సర్కారును మరోసారి పొడిగించిం ది. ఇంతకు ముందు నిర్ణయించిన దాని ప్రకారం ఈ గడువు బుధవారంతో ముగియాల్సి వుంది. అయితే ఆశించినంత మేరకు చలాన్ల క్లియరెన్స్ కాకపోవడంతో దీనిని ఫిబ్రవరి 15వ తేదీ వరకు పొడిగించారు. గత ఏడాది డిసెం బర్ 26వ తేదీ నుంచి మొదలైన చలాన్ల క్లియరెన్స్ ఆఫర్ జనవరి 10వ తేదీన ముగియాల్సి వుండగా ఈ గడువును జనవరి 31వ తేదీ వరకు మొదట పొడిగిం చారు. తాజాగా దీనిని మరో 15 రోజులు పొడిగించారు. రాష్ట్ర వ్యాప్తంగా 3.59 కోట్ల పెండింగ్ చలాన్లు వుండగా ఇప్పటి వరకు కోటీ 53 లక్షలకు పైగా చలాన్లు చెల్లింపు జరిగింది. దీని ద్వారా సర్కారుకు 136 కోట్ల రూపాయల వరకు ఆదాయం సమకూరింది.

## గద్దరన్న జీవితమే ఓ పోరాటం జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్

**హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త:** ప్రజా యుద్ధనౌకగా పేరున్న గద్దర జీవితమే ఒక పోరాటమని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు. 'అతడు అనేక ప్రజా యుద్ధముల ఆరితేరిన యోధుడు..' అనే మాటలు ప్రజా యుద్ధ నౌక దివంగత గద్దర్ గారికి అన్వయించడం అతిశయోక్తి కాబోదని బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పోరాటమే జీవితం.. జీవితమే పోరాటంగా జీవన యానం సాగించిన విప్లవకారుడు గద్దర్ అని కొనియాడారు. మంది మాటలను పాటలుగా కూర్చి, ఆ పాటలనే తూటాలుగా పేర్చి జనం కోసం జనారణ్యంలో యుద్ధమొనరించిన సైనికుడు గద్దరన్నారు. ఎప్పుడు కలిసినా తమ్ముడా అంటూ పలకరించే ఆయన పలకరింపు నా గుండెకు చేరువుగా గోచరిస్తుందన్నారు. నీ నాయకత్వం యువతకు నేడు అవసరం అని ఆయన చివరి క్షణాల్లో చెప్పిన మాటలు నాలో సదా మారుమోగుతుంటాయన్నారు. గద్దర్ జయంతి సందర్భంగా తన పక్షాన, జనసేన పక్షాన ఆయనకు నివాళి అర్పిస్తున్నట్టు ప్రకటనలో పేర్కొన్నారు.

## వ్యవసాయం, బయో రిఫైనరీలపై పరిశోధనలు

**హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త :** వ్యవసాయం, బయో రిఫైనరీలకు సంబంధించి కృత్రిమ మేధస్సు (ఏఐ)లో అత్యాధునిక పరిశోధనలు చేయనున్నారు. దీనికి సంబంధించి కేఎల్ డీమ్డ్ టు బి యూనివర్సిటీకి చెందిన కేఎల్‌హెచ్ హైదరాబాద్ క్యాంపస్, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం మధ్య ఒక అవగాహనా ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందంలో భాగంగా వ్యవసాయ రంగం, బయో రిఫైనరీకి సంబంధించి వివిధ అంశాలు, మారుతున్న పరిణామాలు తదితర వాటిపై కృత్రిమ మేధస్సులో అత్యాధునిక పరిశోధనలకు అవకాశం కలుగుతుంది. అలాగే వ్యవసాయ రంగంలోని సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు, వాటిని పరిష్కరించేందుకు, స్థిరమైన భవిష్యత్ కోసం వినూత్న పరిష్కా రాలన అన్వేషించడానికి ఈ రెండు విశ్వవిద్యాలయాల మధ్య అవగాహ నతో ముందుకు వెళ్లనున్నట్లు వ్యవసాయ విశ్వవిద్యాలయ అధికారులు వెల్లడించారు.

# ఒకేసారి 85 మందిని బదలీ చేసిన కొత్వాల్

## పంజాగుట్ట పోలీసు స్టేషన్ లో అనూహ్య చర్య

**హైదరాబాద్, జనవరి 31:** పంజాగుట్ట పోలీసు సిబ్బందిపై మూకుమ్మడిగా వేటు పడింది. ఏకకాలంలో 85 మందిని బదిలీ చేస్తూ కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్ రె డ్డి బుధవారం ఆదేశాలు జారీ చేశారు. పంజాగుట్ట పోలీసు స్టేషన్‌లో గత డిసెం బర్ నెలలో మాజీ ఎంఎల్ఎ షకీల్ తనయుడు సాహిల్ తన స్నేహితులతో కలిసి వేగంగా కారు నడిపి ప్రజా భవన్ సమీపంలో బారికేడ్లను ఢీకొన్న ఘటన తరువాత ఈ పోలీసు స్టేషన్ పరిధిలో వరుసగా చోటుచేసుకున్న ఘటనలకు సం బంధించిన వివరాలు ముందుగానే లీక్ అవడం, ఈ కారణంగా నిందితులుగా వున్న వారు పోలీసులకు చిక్కకుండా ముందుగానే బెయిల్ పొందడం వంటివి జరిగాయి. ఇంకొన్ని ఘటనల్లో నిందితులు ఏకంగా విదేశాలకు ఉడాయించారు. వీరు విదేశాలకు వెళ్లేందుకు పోలీసు సిబ్బంది సహకారం వుందనే అభియోగాలు వచ్చాయి. వీటన్నింటి నేపథ్యంలో పంజాగుట్ట పోలీసు స్టేషన్‌లో వున్న వంద మందికి పైగా సిబ్బందిలో 85 మందిని ఉన్న పళంగా బదిలీ చేశారు.

వీరికి ఏ పోలీసు స్టేషన్‌లో పోస్టింగ్ ఇవ్వకుండా సాయుధ బలగం హెడ్ క్వార్టర్స్‌కు అటా చ్ చేశారు. నగర పోలీసు విభాగంలో ఒక పోలీసు స్టేషన్‌లో ఇంతమంది సిబ్బంది ఏకకాలంలో బదిలీ అవడం, వీరందరిని హెడ్ క్వార్టర్స్‌కు అటాచ్ చేయడం ఇదే తొలిసారి. కాగా బదిలీఅయిన వారిలో ఎస్ఐల నుంచి హోం గార్డుల వరకు వున్నారు. బదిలీ అయిన వారి స్థానంలో ఇతరపోలీసు స్టేషన్లనుంచి కొత్త వారిని నియమించారు. కాగా ఈ ఘటన సిటీ పోలీసు విభాగంలో కలకలం రేపింది.

# నేటి నుంచి ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు

**2032 కేంద్రాలు ఏర్పాటు**

**4,16,766 మంది పరీక్షలకు హాజరు**

**ఇంటర్ పరీక్షలకు 9,22,520 మంది ఫీజు చెల్లింపు**

**పరీక్షల నియంత్రణ అధికారి జయప్రద బాయి**

**హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నేటి(గురువారం) నుంచి ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రాక్టికల్‌న పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ నెల 15 వరకు పరీక్షలు కొనసాగనున్నాయి. పరీక్షలను ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్‌లలో నిర్వహించనున్నట్టు ఇంటర్ పరీక్షల నియంత్రణ అధికారి జయప్రద బాయి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణ కోసం 2032 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు.. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు పరీక్షలను నిర్వహిం చనున్నారు.పరీక్షలు బైపీసీ విద్యార్థులు 1,04, 089 మంది ఎంపీసీ విద్యార్థులు 2,17,714 మంది, జియాలజీ విద్యార్థులు 144 మంది, ఒకేషనల్‌లో మొదటి సంవత్సరం వారు 48,277 మంది, ద్వితీయ సంవత్సరం వారు 46,542 మంది ప్రాక్టికల్ పరీక్షలకు హాజరు కానున్నారు. మొత్తం 4,16,766 మంది ప్రాక్టికల్ పరీక్షలకు హాజరు కానున్నారు. మొత్తం మూడు స్పెల్స్‌లో పరీక్షలను నిర్వహిస్తున్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థులు 9,22,520 మంది పరీక్ష ఫీజు చెల్లించినట్టు తెలిపారు. మొదటి సంవత్సరం విద్యార్థులు 4,78,527 మంది, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 4,43,993 మంది ఉన్నారు.

నేటి నుంచి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షల కోసం జిల్లా పరీక్షల కమిటీలు(డెక్ కమిటీలు)ను ఇంటర్ బోర్డు ప్రకటించింది. రాష్ట్రంలోని 33జిల్లాలకు సంబంధించిన డెక్‌కమిటీలను ఇంటర్‌బోర్డు నియమించింది.

## ఆర్టీసీ బస్సులలో ఉచిత బస్సు ప్రయాణంపై హైకోర్టులో పిల్

**పిల్‌ను రిట్ పిటిషన్‌గా మార్చాలని రిజిస్ట్రీని ఆదేశించిన హైకోర్టు, విచారణ 2 వారాలు వాయిదా**

**హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త :** ఆర్టీసి బస్సులలో ఉచిత ప్రయాణం రద్దు చేయాలని దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యం (పిల్ ) లో ప్రజాప్రయోజనం లేదని, పిల్‌ను రిట్ పిటిషన్‌గా మార్చాలని రాష్ట్ర హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది. బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 47 ను రద్దు చేయాలని నగరంలోని నాగోల్‌కు చెందిన హరీందర్ దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ అలోక్ అరాధే ధర్మాసనం బుధ వారం విచారించింది.ఆర్టీసి బస్సులలో మహిళలకు ఉచితబస్సు ప్రయాణం సౌకర్యం కల్పించినందున రద్దీ బాగా పెరిగిందని, దీనివల్ల సీట్ల కోసం మహిళల మధ్య గొడవలు జరుగుతున్నాయని, కండక్టర్లపై దాడుల కూడా జరుగుతున్నాయని పిటిషనర్ తరపు న్యాయవాది వాదించారు. టిక్కెట్ కొనుక్కొని కుటుంబంతో సహా బస్సు ఎక్కితే నిలబడే పరిస్థితి కూడా లేదని కోర్టు దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా ధర్మాసనం జోక్యంచేసుకుని ఉచిత బస్సు సౌక ర్యం అనేది ప్రజల కోసమే ప్రవేశపెట్టారని కాదని ఎలా అన గలమని ప్రశ్నించింది. పిల్‌ను ప్రజా ప్రయోజన వ్యాజ్యంకాకుండా పిటిషన్‌గా దాఖలు చేసుకోవాలని సూచించింది. అందుకు పిటిషనర్ తరపు న్యాయవాది అంగీకరించడంతో పిల్‌ను రిట్ పిటిషన్‌గా మార్చాలని ధర్మాసనం రిజిస్ట్రీని ఆదేశించింది. తదుపరి విచారణను వాయిదా వేసింది.

# ఎన్నికలు జరపండి.. లేదా గడువు పెంచండి

**హైకోర్టులో సర్పంచ్‌ల పిటిషన్‌పై స్టే ఇచ్చేందుకు న్యాయస్థానం నిరాకరణ**

**విచారణ 4 వారాలు వాయిదా**

**హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త :** సర్పంచ్‌ల పదవీకాలం పొడిగించేందుకు ఉన్నత న్యాయ స్థానం నిరాకరించింది. అంతేగాక ప్రత్యేకాధికారుల నియామకాలను నిలుపుదల (స్టే) చేసేందుకు సైతం అంగీకరించలేదు. తదుపరి విచారణను 4 వారాలు వాయిదా వేసింది. తమ పదవీ కాలం జనవరి 31న ముగుస్తున్నందున ప్రత్యేకాధికారులను నియమించకుండా తమ గడువు పెంచాలని ప్రభుత్వాన్ని ఆదేశించాలని లేదా సకాలంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించేలా ఆదేశించాలని అభ్యర్థిస్తూ సర్పంచుల సంఘం దాఖలు చేసిన పిటిషన్‌పై బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. పిటిషనర్ల తరపు వాదనలు ఇలా ఉన్నాయి. సర్పంచులుగా గ్రామాలలో సొంత డబ్బులు లేదా అప్పులు చేసి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని, కానీ , వాటికి సంబంధించిన బిల్లులను సైతం గత ప్రభుత్వం చెల్లించలేదు. బిల్లులు విడుదలయ్యేంతవరకు పదవీ కాలం పొడిగిం చాలి..ప్రత్యేకాధికారులను నియమించ కుండా నిలుపుదల చేయాలని వాదించారు.

వాదనలు విన్న న్యాయస్థానం స్టే ఇస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసేందుకు నిరాకరించింది. ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. విచారణను వాయిదా వేసింది.

# ప్రైవేటు రంగ కార్మికులకు కనీస వేతనాలు ఖరారు

**హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రైవేటు రంగంలో పని చేస్తున్న వివిధ రంగాలకు చెందిన కార్మికులకు కనీస వేతనాలను తెలంగాణ సర్కార్ ఖరారు చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాణి కుముదిని ఉత్తర్వులు జారీ చేశారు. ప్రైవేటు బ్యాంక్‌లు, సహకార బ్యాంకులు, సంఘాలు, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు, ఉక్కు ఆధారిత పరిశ్రమలు, సిమెంట్, విద్యా సంస్థలు, కోచింగ్ సెంటర్లలోని బోధనేతర సిబ్బంది, పెట్రోలు బంక్‌లే, కోళ్ల ఫారాలు, హేచరీలు, దాణా ఉత్పత్తి సంస్థలు, ప్రింటింగ్, మోటారు రవాణా తదితర సంస్థల్లోని కార్మికులకు కనీస వేతనాలు, నివాస భత్యం నిర్ణయించింది. అంతేకాకుండా ప్రతీ నెలా 26 రోజుల పని దినాలు, రోజుకి ఎనిమిది గంటల పని సమయాన్ని నిర్ణయించింది. ఒకే పనికి మహిళలు, పురుషులకు సమాన వేతనాలు ఇవ్వాలని స్పష్టం చేసింది. నగరాలు, పట్టణాలు, గ్రామాల ప్రాతిపదికన కనీస వేతనాలకు సంబంధించి రెండు జోన్లగా విభించింది. విద్యా సంస్థ క్యాంపస్ ఇన్‌చార్జికి జోన్ 1లో 36,082 రూపాయలు, జోన్ 2లో 31.918 రూపాయలు, లైట్ మోటార్ వెహికల్ డ్రైవరకుకు 12,057 రూపాయలు, హెవీ వెహికల్ డ్రైవర్‌కు 13,093 రూపాయలు, కోళ్ల ఫారాల్లో పనిచేస్తున్న కార్మికులకు 11,512 రూపాయలు, పెట్రోలు బంకుల్లో సేల్స్‌మెన్‌కు 12,304 రూపాయలు ఖరారు చేస్తూ నిర్ణయం తీసుకుంది. తాజాగా ఖరారు చేసిన వాటి కన్నా ఇప్పటికే అమలు చేస్తున్న వేతనాలు అధికంగా ఉన్నట్లయితే వాటినే కొనసాగించాలని స్పష్టం చేసింది.

**The Singareni Collieries Company Limited**
(A Government Company)
Regd. Office: KOTHAGUDEM-507101, Telangana.
**E-PROCUREMENT TENDER NOTICE**

Tenders have been published for the following Services/Material Procurement through e-procurement platform. For details, please visit https://tender.telangana.gov.in-or- https://www.scclmines.com

**NIT/Enquiry No.- Description/Subject /Estimated Contract Value- Last date and time.**

**CRP/CVL/BHP/TN-78/2023-24, Dt: 25.01.2024** - Construction of School Building, Community Hall and 2 nos Anganvadi centers at R&R centre near Ramappa Colony (For Gaddiganipally PDFs for extension of KTK OC-II Project) Bhupalpalli Area, Jayashankar Bhupalpalli District, TS. Rs. 2,90,72,859/--09.02.2024 - 04..30 P.M.

**CRP/CVL/MMR/TN-79/2023-24, Dt: 29.01.2024** - Providing chain link mesh fencing along conveyor belt from KKOCP CHP to wharf loading system at proposed KK-1 CHP siding, Mandamarri Area, Mancherial Dist., Telangana State. Rs. 56,22,438/- - 13.02.2024 - 04.30 P.M. GM (Civil)

**MMR/CVL/E-MM/T-91/2023-24** - M & R Works to D-type quarters at IInd zone, Mandamarri area for the year 2023-24 (Phase-II), Mancherial Dist, TS. Rs. 41,42,619/- - 08.02.2024 - 04.30 P.M. GM (MMR)

**CW/STPP/E-12/T-22/2023-24, Date : 30.01.2024** - Renovation works to dispensary for conversion of 4 lecture halls, staff rooms with toilet blocks at Chennur Dispensary for Skill Development Training Centre, Mancherial District, Telangana State. Rs. 25,97,846/- - 06.02.2024 - 04-30P.M. AGM(Civil)/STPP

PR/2023-24/ADVT/CVL/MMR/STPP/75

**DIPR.No. 9935-PP/CL/Advt/1/2023-24. Dt: 31.01.2024**

వార్త

చెడును ఉపేక్షించడం అంటే మంచిని నిర్లక్ష్యం చేయడం అన్నమాట.

-టాల్‌స్టాయ్

# ప్రమాదాలకు అంతం లేదా?

ఒకరు కాదు ఇద్దరు కాదు, పదులు వందలు కాదు. దేశవ్యాప్తంగా వేల సంఖ్యలో రోడ్డు ప్రమాదాల్లో ప్రజలు అసువులు బాస్తున్నారు. ప్రమాదాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టామని ప్రభుత్వం ఎంత చెబుతున్నా, ఎన్ని సమీక్షా సమావేశాలు జరుపుతున్నా ప్రమాదాలు అంతకంతకు పెరిగిపోతున్నాయి తప్ప ఏమాత్రం తగ్గడం లేదు. రోడ్డెక్కిన మనిషి సురక్షితంగా ఇంటికి తిరిగి వస్తాడన్నభరోసా లేకుండాపోతున్నది. అభివృద్ధికి సోపానాలుగా వర్ధిల్లాల్సిన రహదారులు వికలాంగమో వీరస్వర్గమో అన్నట్లుగా దాపురించాయి. దేశవ్యాప్తంగా చూసినా ప్రమాదాల సంఖ్యభారీ స్థాయిలోనే జరుగుతున్నది. యేటా సరాసరి రెండు లక్షల యాభైవేల మంది వరకు మృత్యువాతపడుతున్నట్లు అధికార లెక్కలు చెబుతున్నాయి. గతపదేళ్లలో దేశవ్యాప్తంగా దాదాపు పదమూడులక్షల మందికిపైగా మరణించగా, యాభైలక్షల మందికిపైగా గాయపడినట్లు అంచనా. ప్రపంచంలోనే మొత్తం వాహనాల్లో ఒక్కశాతం కలిగి ఉన్న ఇండియాలో రోడ్డుప్రమాదాల్లో మాత్రం పది శాతానికి పైగా చోటు చేసుకోవడం ఆందోళన కలిగిస్తున్నది. రోడ్డు ప్రమాదాల వల్ల భారత్‌కు యేటా లక్షాముప్పైవేల కోట్ల రూపాయలకుపైగా నష్టంవాటిల్లుతున్నట్లు అంచనా. తెలుగు రాష్ట్రాల్లో కూడా జరుగుతున్న ప్రమాదాలు తక్కువేమీ కాదు. యేడాది యేడాదికి పెరుగుతున్నాయి. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే వచ్చే ఐదేళ్లలో ఈసంఖ్య రెట్టింపు అయ్యే అవకాశం ఉందంటున్నారు. భర్తలను కోల్పోయిన భార్యలు, తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలు, పిల్లలను కోల్పోయిన తల్లిదండ్రులు ఇలా ఒక్కరేమిటి గత పదేళ్లలో లక్షకుపైగా కుటుంబాలు పడిన, పడుతున్నమానసిక వేదన వర్ణనాతీతం. ఆదివారం రాత్రి అద్దంకి నార్కెట్‌పల్లి రహదారిపై జరిగిన రోడ్డుప్రమాదంలో ఇద్దరు చిన్నారులతోసహా ఆరుగురు మృతిచెందారు. దైవదర్శనానికి వెళ్లి వస్తూ మరో ఐదు, పదినిమిషాల్లో ఇంటికి చేరుకుంటున్నారన్న సమయంలో వాహనం అదుపుతప్పి డివైడర్‌ను ఢీ కొనడంతో కారు పల్టీకొట్టి అక్కడికక్కడే ఐదుగురు మరణించగా ఆస్పత్రిలో మరో చిన్నారి మరణించింది. ఇలా నిత్యం ఏదో ఒకచోట ప్రమాదాల్లో అమాయకులు బలైపోతున్నారు. ఈ ప్రమాదాల నివారణకు త్రికరణశుద్ధిగా ప్రయత్నాలు జరగడం లేదనిపిస్తుంది. అలాని సమీక్షలకు, సమావేశాలకు కొదవ లేదు. జనవరి 15 నుంచి ఫిబ్రవరి 15వరకు రోడ్డు భద్రతా మాసాన్ని దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. సోమవారం తెలంగాణ డిజిపి రవిగుప్తా ఆధ్వర్యంలో ప్రమాదాల నివారణకు సమిష్టిగాకృషి చేయాల్సిన అవసరాన్ని గురించి జిల్లా ఎస్పీలకు, ఇతర అధికారులకు దిశానిర్దేశనం చేశారు. రోడ్డు భద్రతా మాసాన్ని కేవలం ఒక నెలకే పరిమితం చేయకుండా నిరంతరం అమలు చేసేందుకు కృషి చేయాలని డిజిపి పిలుపునిచ్చారు. ఇప్పుడే కాదు ఎన్నోసార్లు భద్రతా మాసోత్సవాలు జరపడమేకాదు. పెద్దపెద్ద ప్రమాదాలు జరిగినప్పుడు లేక ప్రమాదాల్లో పెద్దలు చనిపోయినప్పుడు నేతలు చేసే హడావుడి అంతా ఇంతా కాదు. అనేక తర్జనభర్జనల అనంతరం రోడ్‌సేఫ్టీ ఆథారిటీని కూడా ఏర్పాటు చేశారు. డిజిపి స్థాయిగల అధికారిని అక్కడ నియమించారు. గత రెండు, మూడు దశాబ్దాలుగా అక్కడ ఉన్నతాధికారిని నియమిస్తున్నా సిబ్బందిని, నిధులు యేటా ఇవ్వడం విస్మరించారు. ఆ విభాగం నామమాత్రంగానే మిగిలిపోతున్నది. ఒకరకంగా చెప్పాలంటే కూర్చోబెట్టి యేటా లక్షలాది రూపాయల జీతం ఇస్తున్నారనే చెప్పొచ్చు. చివరకు రోడ్‌సేఫ్టీ ఆథారిటీ పరిస్థితి ఎంతవరకు వచ్చిందంటే తమ కక్షలు తీర్చుకోవడానికి పనిష్మెంట్ కింద అక్కడ పోస్టింగ్ ఇస్తున్నారన్న అభిప్రాయం వ్యక్తమవుతున్నది. అది వాస్తవం కూడా. ఇక దేశస్థాయిలో రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిర్వహణపై ఉపరితల రవాణా మంత్రిత్వశాఖ మాజీ కార్యదర్శి అధ్యక్షతన 2005లో కమిటీని ఏర్పాటు చేశారు. జాతీయ భద్రతా ట్రాఫిక్ నియంత్రణ బోర్డును, జాతీయ రోడ్డు భద్రతా నిధిని ఏర్పాటు చేయాలని ప్రతిపాదిస్తూ ఆ కమిటీ 2007లో ప్రభుత్వానికి ఒక నివేదిక సమర్పించింది. ఆ మేరకు కేంద్ర కేబినెట్ 2010లో జాతీయ రోడ్డు భద్రతా విధానాన్ని ఆమోదించింది. ఆ తర్వాత కూడా చట్టంలో ఎన్నో మార్పులు తీసుకువచ్చారు. భారీగా జరిమానాలు విధించే విధంగా రూపకల్పన చేశారు. కానీ అవేమీ క్షేత్రస్థాయిలో ఆశించిన ఫలితాలు ఇవ్వడం లేదు. ముఖ్యంగా డ్రైవింగ్ లైసెన్స్ ఇచ్చే విధానంలో సమగ్రమైన మార్పులు తీసుకురావాలి. దీనికితోడు మద్యం తాగి వాహనాలు నడిపేవారిపై పటిష్టమైన చర్యలు చేపట్టాలి. దేశంలో జరుగుతున్న ప్రమాదాల్లో అధికశాతం మద్యంమత్తులో జరుగుతున్నవే. ఈ విషయంలో అనేక అధ్యయనాల్లోనూ పరిశీలనల్లోనూ వెలుగుచూశాయి. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన నివారణ చర్యలు తీసుకోకపోతే మృతుల సంఖ్య ఊహించని విధంగా పెరిగే అవకాశం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఆర్టీఐ విభాగంలో అవినీతిపై, మధ్యదళారీ వ్యవస్థపై ఉక్కుపాదం మోపాలి. ఇష్టానుసారంగా రవాణాను నడిపి ఎంతమందిని చంపినా జరిమానా చెల్లిస్తే సరిపోతుందనే భావనపోవాలి. కొన్నివిదేశాల్లో లాగా మొదటితప్పుకు ఒక హెచ్చరిక, రెండో తప్పుకు మూడు నెలల లైసెన్స్ సస్పెన్షన్. ఆ తర్వాత అలాగే చేస్తే ఆ వ్యక్తి జీవితంలో స్టీరింగ్ పట్టుకునే అవకాశం లేకుండా చేయడం వంటి నిబంధనలను అమలు చేయాలి. రోడ్‌సేఫ్టీ ఆథారిటీకి సిబ్బందిని, నిధులను కేటాయించి మరింత పటిష్టపరచాలి. మాటల్లో కాకుండా చేతల్లో చూపాలి. అప్పుడే కొంతమేరకైనా ఆశించిన ఫలితాలు లభిస్తాయి. మరణాల సంఖ్య తగ్గుతుంది.

> పేదరికం కారణంగా ఇంతవరకూ ఏ దేశం సమసిపోలేదు. అవినీతి కారణంగానే దేశాలు నేలమట్టమయ్యాయి.
>
> 
>
> నానీ పాల్కీవాలా

> వినియోగించుకుంటే పుస్తకాలంత మంచివి ఏవీ లేవు. సరిగ్గా వినియోగించుకోకపోతే వాటంత చెడ్డవీ మరేమీ లేవు.
>
> 
>
> వివేకానందుడు

## ప్రజావాక్కు



### లౌడ్ స్పీకర్లతో ఇబ్బంది

**రాష్ట్రంలోని** వివిధ మతాలకు చెందిన ప్రార్థనా మందిరాలలో లౌడ్ స్పీకర్లు చేసే శబ్దాలు అంతా ఇంతా కాదు. ప్రజలకుఎంతోఇబ్బంది కలిగిస్తున్నాయి. ముఖ్యంగా విద్యార్థులు, వృద్ధులు, పసిపిల్లలు, గుండెజబ్బులు గలవారు. ఇతర వ్యాధిగ్రస్తులుపడే బాధలు వర్ణనాతీతం. తెల్లవారుజాముననాలుగు గంటలు మొదలు రాత్రి పదకొండు గంటల వరకు, ముఖ్యమైన రోజుల్లో అర్థరాత్రి దాటిన వరకుసాగుతుంది. దేవునిపై భక్తి ఉండటం తప్పు కాదు. శబ్దకాలుష్యం నేరం. నిశ్శబ్దంగా లేదా మైకులు లేకుండా ప్రార్థనలు, భజనలు, పూజలు చేసుకోవచ్చు. అంతేగాని బహిరంగంగా మైకులుపెట్టి మితిమీరిన శబ్దంతో పాటలు పాడటం, భజనలు చేయడం ప్రార్థనలు చేయడం వలన ప్రజలలో చికాకు కలిగించడమే కాకుండా ఉన్న భక్తిని పోగొడుతుంది. ఎంతో మందిని గుండె జబ్బులు, మానసిక వ్యాధులకు గురిచేస్తుంది. దీనిపై సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలి.

-తూలుగు రమణారావు, అక్కరాపల్లి

### అదనంగా ఆర్టీసీ బస్సులు నడపాలి

**తెలంగాణ** రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న మహిళలకు ఉచిత బస్సు సౌకర్యంవల్ల మహిళలు, ప్రయాణికులు సరైన సమయానికి బస్సులు రావడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బస్సులకోసం గంటల తరబడి వేచి చూడటం జరుగుతుంది. దీంతో ఆఫీసులకు వెళ్లే ఉద్యోగులు, స్కూల్ పిల్లలు ఇబ్బందులు పడుతున్నారు. బస్సులలో మహిళలు సీట్ల కోసం ఘర్షణ పడుతున్న సందర్భాలు చూస్తున్నాం. పరిమితికి మించి ప్రయాణికులు ఎక్కడంతో బస్సు అదుపు తప్పి ప్రమాదాలు జరిగిన సంఘటనలు చూస్తున్నాం. కావున వీటి అన్నిటికిని పరిష్కారం అదనంగా బస్సులు నడపడమే రాష్ట్ర ప్రభుత్వం చేయవలసిన పని.

-మిద్దె సురేష్, నాగర్ కర్నూల్

### పేలుడు పదార్థాల నిల్వను అరికట్టాలి

**రాష్ట్రవ్యాప్తంగా** పేలుడు పదార్థాలు నిల్వచేసే గోదాములు అనేక చోట్ల నిర్వహించబడుతున్నాయి. పేలుడు పదార్థాల నిల్వ చేసే గోదాముల పట్ల పర్యవేక్షణ కొరవడిందనే ఆరోపణలు లేకపోలేదు. ఈ గోదాముల నిర్వహణ పట్ల విధివిధానాలు, నియమనిబంధనలు ప్రకటించాలి.

- కె.నాగరాజు, నల్గొండ జిల్లా

### అవినీతిని అంతమొందించాలి

**ఈ మధ్యకాలంలో** కొంత మంది ప్రభుత్వ ఉద్యోగులు బరితెగించి ప్రజల నుండి ప్రభుత్వం ద్వారా తీసుకునే వేలాది రూపాయల వేతనాలు చాలక, మరీ కక్కుర్తికి, అత్యాశకుపోయి మామూళ్ల మత్తులో జోగాడుతున్న వైనం ఈ సమాజానికి సంబంధించి అత్యంత సిగ్గుచేటైనా, జుగుప్సాకరమైన విషయం. ఒక విధంగా చెప్పాలంటే వీరి వ్యవహారశైలిని చూస్తే అత్యంత బాధ్యాతాయుతమైన, గౌరవకరమైన వృత్తిలో కొనసాగుతూ కూడా వారి పవిత్ర వృత్తికి మచ్చ తెచ్చేలా, కళంకం వచ్చేలా ఇలా నానా గడ్డి మేస్తుండటం ఏ మేరకు, ఎంత మేరకు సబబో ఒక్కసారి వారి మనస్సాక్షిని ప్రశ్నించుకుంటే బాగుంటుంది. అయితే ఇలాంటి మితిమీరిన లంచం తీసుకునే ప్రభుత్వ అధికారులు ఉన్న నేటిసమాజంలో కూడా తమ విధులను సక్రమంగా నిర్వర్తిస్తూ తమ వృత్తిని దైవప్రదంగా భావిస్తూ, నీతి, నిజాయితీ, నడుచుకునే ప్రభుత్వ ఉద్యోగులకు సైతం కొదువ లేదు. కాసులకు కక్కుర్తిపడేకొంతమంది ప్రభుత్వఉద్యోగుల మూలాన మొత్తం ప్రభుత్వ వ్యవస్థనే అప్రతిష్టపాలు చేస్తున్నారు.

-బుగ్గనమధుసూదన రెడ్డి, బేతంచెర్ల, నంద్యాలజిల్లా

### ప్లాస్టిక్‌తో పర్యావరణానికి హాని

**ఇటీవల కాలంలో** ప్రపంచంలో ముఖ్యంగా మనదేశంలో ప్లాస్టిక్ వ్యర్థల వలన పర్యావరణం దెబ్బతింటుంది. ప్లాస్టిక్ కవర్లు, బాటిల్స్ వలన కలుషితం అయ్యే అవకాశం ఉంది. ప్లాస్టిక్ కవర్లలో తినుబండారాలు మిగిల్చిపారేయడం వలన అవి గోవులు, బర్రెలు తినిచనిపోతున్నాయి. కూల్‌డ్రింగ్ బాటిళ్లు, వాటర్ బాటిళ్లు తాగి ఎక్కడ పడితే అక్కడ పారేస్తున్నారు. అవి అలాగే పేరుకొనిపోయి పర్యావరణం దెబ్బతింటుంది. కావునా ప్రభుత్వం ఈ విషయాన్ని గమనించాలి.

-సరికొండ రవిప్రకాశ్ రాజు, సూర్యాపేటజిల్లా

### ప్రజాయుద్ధ నౌక

**జీవిత కాలం** ప్రజల కోసం పోరాడిన ప్రజల మనిషి గద్దర్. ప్రత్యేక తెలంగాణ కోసం ఆట, పాట, మాట అందించినవారు. వెన్నులో తుపాకీ గుండు మోస్తూ ప్రజల కోసం జీవితాన్ని త్యాగం చేసినారు. ప్రభుత్వం గద్దర్ విగ్రహాన్ని ట్యాంక్ బండ్‌పై నెలకొల్పాలి. చాలా చోట్ల కొన్ని విగ్రహాలను దుండగులు ధ్వంసం చేసిన సందర్భాలు ఉన్నాయి. ప్రజల ఆవేశాన్ని విగ్రహాల మీద చూపించకూడదు.

-రంగు శశిగౌడ్, సిద్ధిపేటజిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# ధరల పెరుగుదలను నియంత్రించలేరా?

*వ్యవసాయ రంగంలో స్వతంత్ర విధానాలు అమలు జరిపి దేశ ప్రజల ఆహార అవ సరాలను తీర్చేవిధంగా కాకుండా సామ్రాజ్యవాదుల ప్రయోజనాలకు అనుకూలమైన వ్యవసాయ విధానాలు అమలు జరపడం వల్లే పప్పు, నూనె గింజల్లో స్వయం సమృద్ధి లేకపోవడానికి కారణమైంది. 1970దాకా పెద్దఎత్తున బియ్యాన్ని దిగుమతి చేసుకుంటే నేడు పప్పులు, నూనెలు అదే తరహాలో దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. పప్పులు, నూనెల కొరత, దిగుమతుల వలన వాటి ధరలు నిరంతరంగపెరుగుతూ సామాన్య కుటుంబాలను ఆర్థిక సంక్షోభంలోకి నెడుతున్నాయి.*

**బొల్లిముంత సాంబశివరావు**

ఆయుధాలే కాదు ఆహార ధాన్యాలకు కూడా విదేశాలపైనే ఆధారపడాల్సిన పరిస్థితులను నేడు దేశం ఎదుర్కొంటున్నది. అధికార మార్పిడి జరిగిన దగ్గర నుండి పాలక ప్రభుత్వాలను వ్యవసాయ రంగంలో స్వతంత్ర విధానాలు అమలు జరిపి దేశ ప్రజల ఆహార అవసరాలను తీర్చేవిధంగా కాకుండా సామ్రాజ్యవాదుల ప్రయోజనాలకు అనుకూలమైన వ్యవసాయ విధానాలు అమలు జరపడం వల్లే పప్పు, నూనె గింజల్లో స్వయం సమృద్ధి లేకపోవడానికి కారణమైంది. 1970దాకా పెద్దఎత్తున బియ్యాన్ని దిగుమతి చేసుకుంటే నేడు పప్పులు, నూనెలు అదే తరహాలో దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. పప్పులు, నూనెల కొరత, దిగుమతుల వలన వాటి ధరలునిరంతరంగపెరుగుతూ సామాన్యకుటుంబాలను ఆర్థిక సంక్షోభంలోకి నెడుతున్నాయి. దేశంలో ప్రతి కుటుంబం తప్పని సరిగా కందిపప్పును ఆహారంలో వినియోగిస్తాయి. పేదలకు సామాన్యులకు లభించే పోషకాహారకందిపప్పే. ఇప్పుడు ఆ కందిపప్పు కూడా వారికి అందుబాటులో లేని విధంగా ధర పెరుగుతూ సంపన్న వర్గాలకే పరిమితమయ్యే పరిస్థితులు ఏర్పడ్డాయి. నాలుగైదు సంవత్సరాల క్రితం60 లేక 70 రూపాయలకు లభించిన కందిపప్పు నిరంతరం పెరుగూతూ నేడు కిలో 180 రూపాలకు చేరింది. 2023 ఫిబ్రవరి సీజన్‌లో 90 నుండి 100 రూపాయల ధర ఉన్న కందిపప్పు జూన్‌లో రూ.135 పెరిగి నేడు 185 రూపాయలకు ధర ఎగబాగికింది. మారుమూల ప్రాంతాల్లో 200 రూపాయలకు, మినపపప్పు 80 నుండి 120, మేలురకం 160 దాకా కిలోధర పలుకుతున్నది. సెనగపప్పు కూడా 70నుండి 100రూపాయలకు చేరింది. ప్రభుత్వ గణాంకాల ప్రకారం ఇప్పటి వరకు దేశంలో కంది సాగు 40.20 లక్షల ఎకరాలుగా ఉంటే, అందులో 11% కంటే ఎక్కువగా సాగు విస్తీర్ణత తగ్గింది. ఆంధ్రప్రదేశ్‌లో 12 లక్షలు, తెలంగాణలో 6లక్షల ఎకరాల్లో మాత్రమే కంది సాగుతున్నది. ఇది గత విస్తీర్ణత కన్నా తక్కువ. తెలుగు రాష్ట్రాలే కాకుండా మహారాష్ట్ర, కర్ణాటక తదితర రాష్ట్రాల్లో కూడా కందిపంట సాగు చేస్తున్నారు. కందిసాగు విస్తీర్ణత తగ్గటానికి ఆ పంటపై రైతాంగానికి న్యాయమైన ధర లభించకపోవటమే. 2018లో దేశంలో మొత్తం కందిపప్పు ఉత్పత్తి 43 లక్షల టన్నులు ఉండగా 2023లో 34 లక్షల టన్నులకు పడిపోయింది. 2022-23 పంటసీజన్లో కందిపప్పు ఉత్పత్తి లక్ష్యం45.50 లక్షల టన్నులుగా ఉండగా ఉత్పత్తి మాత్రం 34.30 లక్షలుగా ఉంది. ఫలితంగా భారతవార్షిక పప్పుధాన్యాల వినియోగంలో 15శాతం దిగుమతి చేసుకుంటుండగా, 2020-21లో 24.66 లక్ష టన్నుల పప్పులను దిగుమతి చేసుకుంటే, 2021-22 లో 26.99 లక్షల టన్నుల పప్పులను దిగుమతి చేసుకున్నాం. కందిపప్పు కనీస దిగుమతి ధరను 351 రూపాయలకు పెంచమని సెంట్రల్ అరెకానటీ అండ్ కోకో మార్కెటింగ్ అండ్ ప్రాసెసింగ్ ఆపరేటివ్(క్యాంప్కో) లిమిటెడ్ కోరగా అందుకు కేంద్రంఆమోదం తెలిపింది. ఇదే కాకుండా కందిపప్పు, మినపపప్పు దిగుమతులపై 2025 వరకు ఎటువంటి ఆంక్షలు ఉండవని ప్రభుత్వం పేర్కొన్నది. ఫలితంగా దేశీయ మార్కెట్లో కందిపప్పు ధర పెరుగుతూ ఉంది. దేశ అవసరాల కన్నా ఎక్కువ ధాన్యాన్ని పండించి బియ్యం ఎగుమతి చేసే స్థాయికి ఎదిగామని చెప్పే దేశ పాలకులు, అంతర్జాతీయ వాణిజ్య ఒప్పందం ప్రకారం విదేశాల నుంచి బియ్యం దిగుమతి చేసుకోవటాన్ని ఎందుకు మభ్యపెడుతున్నారు. దేశంలో బియ్యం ధరలుఎందుకు పెరుగుతున్నాయో కూడా చెప్పటం లేదు. దేశ అవసరాలనుమించి ధాన్యం ఉత్పత్తి జరిగి బియ్యం ఎగుమతి స్థాయికి చేరినప్పుడు బియ్యం ధరలు తగ్గాలి గాని పెరగకూడదుగదా! ధరలు ఎందుకు పెరుగుతున్నాయి. కోట్లాది మంది ప్రజలు ఆకలితో ఎందుకు అలమటిస్తున్నారు. 2022లో గోధుమ ఎగుమతులను, 2023లో బియ్యం ఎగుమతులపై నిషేధం ఎందుకు విధించారు అన్న ప్రశ్నలకు కేంద్ర ప్రభుత్వం నుంచి సమాధానం రావటంలేదు.



2018లో కిలో 40రూపాయలు ఉన్న మేలు రకం బియ్యం ఇప్పుడు 58 రూపాయలకు ఎందుకు చేరింది. ప్రైవేట్ మార్కెట్లో 75కేజీల మేలు రకం ధాన్యం బస్తాకు 2వేల ధర ప్రస్తుతం లభిస్తున్నది. బస్తాకి 45కేజీల పాలీష్ బియ్యం లభిస్తుంది. కేజీ 45 రూపాయలు పడుతుంది. వ్యాపారులకు మూడు రూపాయలు కలిపినా 48 రూపాయలకు మించదు. మార్కెట్లో మాత్రం వినియోగదారులు 58 రూపాయలు చెల్లిస్తున్నారు. అంటేవ్యాపారులకు మూడు రూపాయలు కలిపినా 48 రూపాయలు మించదు. మార్కెట్లో మాత్రం వినియోగదారులు 58రూపాయలు చెల్లిస్తున్నారు. అంటే కేజీపై అదనంగా వినియోగదారుల నుంచి 10 రూపాయలు వ్యాపారులు పొందుతున్నారు. దీనిప్రకారం బస్తాధాన్యంపై వ్యాపారులు 450 రూపాయలు ప్రజల నుంచి కాజేస్తున్నారు. ఈ దోపిడీని పాలకులు ఎందుకు అరికట్టలేకపోతున్నారు. మద్దతు ధర ప్రకారమైతే మేలురకం బియ్యం కేజీ 35రూపాయలకే ప్రజలకు అందించవచ్చు. ఆ పని ప్రభుత్వాలు ఎందుకు చేయటం లేదు. వంట నూనెల ఉత్పత్తిలో భారతదేశం చాలావెనుకబడి ఉంది. అవసరమైన వినియోగంలో 56% పైగా నూనెలు విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నాము. పామాయిల్ దిగుమతిలో 50% పైగా ఇండోనేషియా, మలేషియాల నుండి వస్తున్నది. 2022లో 80వేల కోట్ల విలువైన 1కోటి మెట్రిక్ టన్నులను ముడి పామాయిల్‌ను భారతదేశం దిగుమతి చేసుకుంది. దేశంలో 3లక్షల టన్నుల పామాయిల్ ఉత్పత్తి మాత్రమే జరుగుతున్నది. ఉక్రెయిన్, రష్యా, బ్రెజిల్ దేశాల నుంచి సన్‌ఫ్లవర్ ఆయిల్, యుఎస్ నుండి సోయాబిన్ దిగుమతి చేసుకుంటున్నాము. పామాయిల్ దిగుమతులు పెరగటానికి ప్రధాన కారణం ఎగుమతి దేశాలైన ఇండోనేషియా, మలేషియాలు అక్కడి పరిశ్రమలకు పెద్దఎత్తున ప్రోత్సాహం కల్పిస్తున్నాయి. ఇతర దేశాలకన్నా తక్కువ రేటుకు ఎగుమతి చేస్తున్నాయి. ఇది కాక ప్రపంచంలోనే ప్రముఖంగా కూరగాయల కొనుగోలు దారుగా భారత్ ఉంది. నూనెలకు ఎక్కువగా దిగుమతులపై ఆధారపడటం వలన అంతర్జాతీయమార్కెట్లో వీటి ధరలు ఆధారపడి ఉన్నాయి. మార్కెట్ ధరలను తమ ప్రయోజనాలకు అనుకూలంగా బడా అంతర్జాతీయ వ్యాపార సంస్థలు ధరలను నిర్ణయిస్తున్నాయి. వాటి ప్రయోజనాలు కోసమే అప్పుడప్పుడు ధరలు తగ్గించినట్లు ప్రచారం చేస్తున్నాయి. అందులో భాగంగా భారత్‌లో నేడు ధరల తగ్గింపు ప్రచారం. తగ్గింపు ప్రచారం కొన్నిసంస్థలు లీటరు పైనా రూ.15 నుంచి 30తగ్గించినట్లు ప్రచారం చేస్తున్నాయి. 2021లో సన్‌ఫ్లవర్ ఆయిల్ లీటర్ 190నుంచి 200, పామాయిల్ 160 నుంచి 170 వరకు ధర పెరిగింది. 2023 మేలో కూడా సన్‌ఫ్లవర్ ఆయిల్ 180 రూపాయల ధర ఉంది. ప్రస్తుతం దాని ధర తగ్గిన మాట వాస్తవమే. వంట గ్యాస్ ధర 700 పెంచి రెండు వందలు తగ్గించునట్లు ప్రచారం చేసినట్లుగానే, వంట నూనెల ధరలు బాగా పెంచి 20 రూపాయలు తగ్గిందని చెబితే అది వంచన మాత్రమే. కొద్ది రోజుల్లోనే అంతర్జాతీయ మార్కెట్లలో ధరలు పెరిగాయనే పేరుతో దేశంలో వంటనూనెల ధరలు తిరిగి పెరుతాయన టంలో సందేహానికి ఆస్కారం లేదు. అపరాలు, బియ్యం, నూనెలధరలు పెరగటానికి పాలకప్రభుత్వాలు అనుకరిస్తున్న విధానాలు, పంటల సమతుల్యత లోపించుట మౌలికకారణం అన్నది అర్థం కావాలి. 1970 దాకా గ్రామీణ రైతు కుటుంబాలు నూనెలు, పప్పులు, బియ్యం విషయంలో స్వయం సమృద్ధికలిగి ఉన్నారు. ధాన్యంతోపాటు కంది, మినుము, పెసర, నువ్వులు, ఆవాల పంటలుపండించేవారు. ధాన్యంతో పాటు, కందులు, మినుములు సంవత్సరానికి సరిపోను ఇంట్లో నిల్వచేసుకునేవారు. బయట మార్కెట్లో చాలా తక్కువమంది మాత్రమే కొనుగోలు చేసేవారు. రాయలసీమ, ఇతర గరువు నేలల ప్రాంతాల్లో వేరుశనగ పండించేవారు. నూతనంగా ఆర్థిక విధాల ప్రవేశంలో పంటల సమతుల్యత స్థానాన్నే ఎగుమతికి అవసరమైన వాణిజ్య ధరలు పెరుగుతున్నాయి. నూనె గింజల సేద్యం విస్తీర్ణత, ఉత్పత్తి పెరగకపోవటం వలన దేశంలో వంటనూనెల కొరత ఏర్పడి దిగుమతులపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీని ఫలితమే నూనెధరల పెరుగుదల. దేశంలో అన్ని రకాల సాధారణ బియ్యం ఎగుమతులపై నిషేధం విధించి, మేలు రకాల బియ్యం ఎగుమతికి అనుమతించటమే దేశంలోని దాని ధరల పెరుగుదలకు కారణమైంది. దేశ ప్రయోజనాలకు అనుకూలమైన సొంత వ్యవసాయ విధానాలు అమలుజరిపి, ఆహార పంటల సమతుల్యత పాటించి, మేలురకమైన విత్తనాలతో కందులు, మినుములు, వేరుశనగ, సన్‌ఫ్లవర్ ఆయిల్, నువ్వుల పంట విస్తీర్ణత పెంచి, వాటి దిగుబడులు పెరిగేలా చేసి స్వయం సమృద్ధిని సాధించినప్పుడే పప్పుల, నూనెల ధరలు తగ్గుతాయి. ఇందుకోసం ప్రజలు ఉద్యమించాలి. •

# నిధుల లేమితో నీరుగారిపోతున్న బాలల సంరక్షణ!

**సంపతి రమేశ్**

జాతికి నిజమైన సంపద బాలలే. కావున వీరి భావితరానికి బంగారు బాటలు వేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. అందుకు వారి ఎదుగుదలకు కావలసిన వనరులను సమకూర్చాలి. అప్పుడే ఉత్తమ పౌరసమాజం నిర్మితమవుతుంది. బాలల హక్కుల సంరక్షణ జరగాలంటే వారికి శారీరక, మానసిక ఒత్తిడి నుంచి రక్షణ కల్పించాలి. అంతేకాకుండా పౌర, సాంస్కృతిక, ఆర్థిక, సామాజిక, రాజకీయ హక్కులు కల్పించి వారి ఉన్నతికి తోడ్పడాలి. ముఖ్యంగా బాలల మనుగడకు ప్రభుత్వాలు సమకూర్చే నాణ్యమైన ఆహారం, ఆరోగ్యం, విద్య, వినోదం, అభివృద్ధి, కుటుంబ జీవనంపై ఆధారపడి ఉంటుంది. దీనికై బడ్జెట్లో నిధులుకేటాయింపే కీలకం కానుంది. గత కొన్ని సంవత్సరాలుగా బాలలకు జరిగే కేటాయింపు, ఖర్చుల మధ్య అంతరాలు ఏర్పడుతున్నాయి. మరోవైపు వారి వారి పథకాలను హేతుబద్ధీకరించడం ఆందోళన కలిగిస్తుంది. 2016లో నేషనల్ ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఫర్ చిల్డ్రన్ బాలల సంక్షేమానికి కనీసం ఐదుశాతం కేంద్రబడ్జెట్లో ఖర్చు చేయాలని సిఫార్సు చేసింది. అయినప్పటికీ ఖర్చులు, కేటాయింపులు 2.3 నుండి 3.4 శాతం వరకు ఉన్నాయని విశ్లేషకుల అంచనా. కావున ఇప్పటికైనా వారిపట్ల కొనసాగుతున్న దుర్విచక్రణను రూపుమాపడానికి బడ్జెట్లో నిధులు కేటాయించాలని బాలల హక్కుల ఉద్యమకారుల ప్రధాన డిమాండ్. భారతదేశ విషయానికి వస్తే బాలల అభివృద్ధికి భారత రాజ్యాంగం, చట్టాలు వాళ్ల హక్కులకు ప్రత్యేక రక్షణలను కల్పించింది. అయినప్పటికీ బాలల పరిస్థితి రోజురోజుకు దిగజారుతుంది. తాజాగా జాతీయ నేరగణాంక సంస్థ విడుదల చేసిన నివేదికల్ని పరిశీలిస్తే ఆ కుటుంబాలు ఎంతగాఆవేదన చెందుతున్నాయో స్పష్టమవుతోంది. దేశంలో 2018తర్వాత అదృశ్యమైపోతున్న చిన్నారుల సంఖ్య పెరుగుతూ వస్తోంది. జాతీయ నేర రికార్డుల బ్యూరో తాజా నివేదిక ప్రకారం 2017-18 నుండి 2022 -23 మధ్య ఐదుసంవత్సరాలలో 47 వేల మంది చిన్నారుల ఆచూకీ తెలియడం లేదు. వారిలో 71.4 శాతంమంది మైనర్ బాలికలేనని ఆ నివేదిక తెలిపింది. అంతేకాకుండా కనీసం అవసరాలను పొందలేని పిల్లలసంఖ్య కూడా నేటికీ తాండవిస్తోంది. దీని ప్రభావం పిల్లలపై తీవ్రంగాపడింది. భారతదేశ జాతీయ కుటుంబ ఆరోగ్యసర్వే 2019-20 ప్రకారం ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లల్లో 35.5శాతం ఎదుగుదల లోపం, 19.3 శాతం బలహీనంగా, 32.1 శాతం తక్కువ బరువుతో ఉన్నట్లు పేర్కొంది. బాలల పోషణకు సరైన రీతిలో నిధుల కేటాయింపు జరగకపోవడమే దీనికి కారణం. పాఠశాలకు వెళ్లే పిల్లల్లో అత్యధికులు శారీరక దృఢత్వం లేకుండా బలహీనంగా ఉంటున్నారని ఇటీవల దేశవ్యాప్తంగా నిర్వహించిన స్పోర్ట్స్ విలేజ్ దేశవ్యాప్త సర్వేలో వెల్లడించింది. ఈ క్రమంలో బాలల శారీరక, మానసిక అభివృద్ధికి మరిన్ని చర్యలకు శ్రీకారం చుట్టి వారి భావి జీవితానికి బాటలు వేయాలి. అధిక జనాభాగల భారతదేశం బాలలహక్కులను సంరక్షణ నిధులతో ముడిపడిఉంది. మొత్తం జనాభాలో 37శాతం బాలలున్నారు. ముఖ్యంగా అందరికీ ఉచిత విద్య, వైద్య అవకాశాలు మెరుగుపరచడానికి ప్రస్తుతం ఉన్న చట్టాల, విధానాలను పునఃసమీక్షించాలి. పిల్లలను పేదరికం నుండి విముక్తి చేయడానికి కుటుంబ సామాజిక భద్రత పథకాలపె ఆడపిల్లల అభివద్ధికి ప్రత్యేక ప్రాధాన్యంఇవ్వాలి. ఒత్తిడి, భయం, అభద్రత తదితర ప్రతికూల ప్రభావాలు తొలగించి సానుకూల దృక్పథాన్ని పెంపొందించడానికి ప్రత్యేక కౌన్సిలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలి. పౌష్టికాహార లోపాన్ని అధిగమించడానికి మంచి నాణ్యతతో కూడిన మధ్యాహ్నభోజన సౌకర్యం కల్పించాలి. దీనికై ఇప్పుడున్న నిధుల కన్నా అధికంగా కేటాయింపు జరగాలి. పిల్లల్లోదాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసి, నైపుణ్యాన్ని పెంపొందించే విద్యను అందించాలి. బాలల హక్కుల సంరక్షణకు మరిన్ని చట్టాలుచేసి పటిష్టంగా అమలుపరచాలి. బాలల సంరక్షణ కోసంపోక్సో చట్టం 2012, బాలల న్యాయ చట్టం 2015, బాల హక్కుల పరిరక్షణ కమిషన్ 2005 లాంటివి ఉన్నాయి. వీటిని పటిష్టంగా అమలుపరచాలి. •

# స్మగ్లింగ్ నిరోధంలో తీరరక్షణ దళం పాత్ర కీలకం

**రామ కిష్టయ్య సంగనభట్ల**

భారత తీర రక్షణ దళం నావికాదళం, మత్స్యశాఖ, రెవెన్యూశాఖ కేంద్ర, రాష్ట్ర పోలీసు దళాల సహకారంతో పనిచేస్తుంది. 1977 ఫిబ్రవరి 1వ తేదీన భారత తీర రక్షణ దళం ఉనికిలోకి వచ్చింది. 1960లలో స్మగ్లింగ్ కార్యకలాపాలు ఎక్కువ కావడం కారణంగా కస్టమ్స్ శాఖ వారికి, తీర గస్తీకి నౌకదళం అవసరం ఏర్పడింది. స్మగ్లింగ్ నిరోధక ప్రయత్నంలో పెట్రోలింగ్ సహాయం కోసం భారత కస్టమ్స్ విభాగం తరచూ భారత నావికాదళాన్నిపిలిపించేది. క్రమంగా భారతీయ ప్రభుత్వం, నౌక వైమానిక దళ అధికారులతో సమితిని ఏర్పాటు చేసింది. భారత తీర రక్షణ దళ స్థాపన కోసం భారత నావికాదళం మొదట దేశానికి సైనిక రహిత సముద్ర సేవలను అందించడానికి ప్రతిపాదించింది. సమస్యను అధ్యయనం చేయడానికి భారత నావికాదళం, భారత వైమానిక దళం భాగస్వామ్యంతో నాగ్‌చౌదురి కమిటీని ఏర్పాటు చేశారు. ఆగస్టు 1971లో భారతదేశంలోని విస్తారమైన తీరప్రాంతంలో పెట్రోలింగ్ చేయవలసిన అవసరాన్ని కమిటీ గుర్తించింది. అక్రమ కార్యకలాపాలను గుర్తించడానికి ఆఫ్‌షోర్ షిప్పింగ్ ఓడల రిజిస్ట్రీని ఏర్పాటు చేసింది. చట్టవిరుద్ధ కార్యకలాపాలలో నిమగ్నమైన ఓడలను అడ్డగించడానికి సమర్థవంతమైన, సుసంపన్నమైన రక్షణశక్తిని ఏర్పాటు చేసింది. ఆ సేవలను అందించడానికి అవసరమైన పరికరాలు, మౌలిక సదుపాయాలు, సిబ్బంది సంఖ్య, స్వభావాన్ని కూడా కమిటీ పరిశీలించింది. 1973 నాటికి భారతదేశం పరికరాలను సంపాదించడానికి ఒక కార్యక్రమాన్ని ప్రారంభించింది. అంతర్గత భద్రతా నిర్వహణ చట్టం నిబంధనల ప్రకారం, స్మగ్లింగ్ నిరోధక, చట్ట అమలు పనుల కోసం భారత నావికా దళానికి చెందిన సిబ్బందిని నియమించడం ప్రారంభించింది. అప్పటి నావికాదళ సిబ్బంది చీఫ్ అడ్మిరల్ సౌరేంద్ర నాథ్ కోహ్లీ రక్షణ కార్యదర్శికి ఒక సిఫారసు చేశారు. రక్షణ విధులను చేపట్టడానికి ప్రత్యేక సముద్ర సేవ అవశ్యకతను, దానిస్థాపనలో నేవీ సహాయాన్ని అందించాల్సిన అవసరాన్ని వివరించారు. అడ్మిరల్ కోహ్లీ సిఫారసుపై రక్షణ కార్యదర్శి 1974 ఆగస్టు 31న కేబినెట్ కార్యదర్శికి నోట్ సమర్పించారు. పర్యవసానంగా 1974 సెప్టెంబరులో భారత మంత్రివర్గం ఖుస్రోఫరాముర్జ్ రుస్తాంజీ అధ్యక్షతన రుస్తాంజీ కమిటీని ఏర్పాటుచేసింది. నేవీ, వైమానిక దళం, రెవెన్యూ శాఖల భాగస్వామ్యంతో భద్రత, చట్టం అమలులో అంతరాలను పరిశీలించడానికి భారత నావికాదళం, కేంద్ర, రాష్ట్ర పోలీసు దళాలు, బొంబయి హై నుండి చమురు ఆవిష్కరణ, సముద్ర చట్ట అమలు, రక్షణ సేవ అవసరాన్ని మరింతనొక్కి చెప్పింది. ఈ కమిటీ 31జులై 1975న రక్షణ మంత్రిత్వ శాఖలో ఇండియన్ కోస్ట్‌గార్డ్ ఏర్పాటుకు సిఫారసు చేసింది. కేబినెట్ కార్యదర్శి ఈసేవను హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ కింద ఉంచాలని సిఫారసు చేశారు. అప్పుడు ప్రధాని ఇందిరాగాంధీ కేబినెట్ కార్యదర్శిని తప్పుపట్టి, ఈ సేవను రక్షణ మంత్రిత్వశాఖ కింద ఉంచడానికి రుస్తాంజీ కమిటీ అసలు సిఫార్సును అంగీకరించాలని నిర్ణయించుకున్నారు. 1 ఫిబ్రవరి 1977న తాత్కాలిక ఇండియన్ కోస్ట్‌గార్డ్ అమలులోనికి వచ్చింది. ఇందులో రెండు చిన్న కొర్వెట్టలు, ఐదు పెట్రోల్ బోట్లు నేవీ నుండి బదలీ చేయబడ్డాయి. కోస్ట్‌గార్డ్ చట్టంలో రక్షణదళం విధులు అధికారికంగా నిర్వచించబడ్డాయి. దీనికి భారత పార్లమెంట్ 18 ఆగస్టు 1978న ఆమోదించింది. తద్వారా వెంటనే అమలులోకి వచ్చింది. భారత నావికా దళానికి చెందిన వైస్ అడ్మిరల్ వి.ఎ కామత్‌ను వ్యవస్థాపక డైరెక్టర్ జనరల్‌గా నియమించారు. సేవ ప్రారంభోత్సవంలో ప్రధాని మొరార్జీదేశాయ్ గార్డ్ఆఫ్ ఆనర్‌ను పరిశీలించారు. వైస్ అడ్మిరల్ కామత్ 1984 నాటికి ఐసిజిని శక్తివంతమైన శక్తిగా అభివృద్ధి చేయడానికి ఐదేళ్ల ప్రణాళికను ప్రతిపాదించాడు. కాని ఆర్థిక వనరుల సంక్షోభం కారణంగా ఈప్రణాళిక పూర్తి లక్ష్యంనెరవేరలేదు. ఇండియన్ కోస్ట్ గార్డ్ అధికారికంగా 18ఆగస్టు 1978న భారత పార్లమెంట్ కోస్ట్‌గార్డ్ చట్టం, 1978 చేత స్థాపించబడింది. ఇండియన్ కోస్ట్‌గార్డ్ ఒక ప్రత్యేక సముద్రనేవీ చట్టం కలిగిఉంది. ఎన్‌ఫోర్స్‌మెంట్ అండ్ సెర్చ్ అండ్ రెస్క్యూ ఏజెన్సీ రక్షణ మంత్రిత్వశాఖ కింద పనిచేస్తుంది. ఇది భారతదేశ సముద్ర ప్రయోజనాలను పరిరక్షిస్తుంది. సముద్ర చట్టాన్ని అమలు చేస్తుంది. ఇండియన్ కోస్ట్‌గార్డ్ (ఐ.సి.జి)ప్రపంచంలోని ఇతర కోస్ట్‌గార్డ్‌లతో కలిసి సమన్వయంతో పనిచేస్తుంది. మే 2005లో పాకిస్థాన్, మారిటైమ్ సెక్యూరిటీ ఏజెన్సీతో సంబంధాలు ఏర్పరచుకోవడానికి ఐసిజి అంగీకరించింది. 2006లో ఇండియన్ కోస్ట్‌గార్డ్ తన జపనీస్, కొరియన్ సహచరులతో కలిసి కార్యకలాపాలు నిర్వహించింది. 2008ముంబై దాడుల తరువాత భారత ప్రభుత్వం ఐసిజి ఫోర్స్ ఆస్తులు, మౌలిక సదుపాయాలను విస్తరించే కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఇండియన్ కోస్ట్‌గార్డ్ డైరెక్టర్ జనరల్ కోస్టల్ కమాండ్ తీర భద్రతకు సంబంధించిన అన్నివిషయాలలో కేంద్ర, రాష్ట్రసంస్థల మధ్య సమన్వయానికి బాధ్యత వహిస్తారు. కృత్రిమద్వీపాల రక్షణ, సముద్రంలో మత్స్యకారులు, నావికులకు రక్షణ, సహాయం, కాలుష్య నియంత్రణతో సహా సముద్ర పర్యావరణం, పర్యావరణ పరిరక్షణ, తీరం గురించి శాస్త్రీయ సమాచార సేకరణ, స్మగ్లింగ్ నిరోధక చర్యలలో కస్టమ్స్ శాఖ, ఇతర అధికారులకు సహాయం, రక్షణ ప్రాదేశిక, అంతర్జాతీయ జలాల్లో చట్టం అమలు, తదితర కార్యక్రమాలను నిర్వహిస్తుంది. •



# రాహుల్ జోడోయాత్ర వాహనంపై రాళ్లు



## వెనుక అద్దం పగిలినా అదే వాహనంపై రాహుల్ యాత్ర

**పాట్నా, జనవరి 31:** భారత్‌జోడో న్యాయ్ యాత్రలో రాహుల్‌ప్రయాణిస్తున్న కారు విండ్‌షీల్డ్ పగిలిపోవడంతో యాత్రకు కొంతమేర ఆటంకాలు ఏర్పడ్డాయి. కటిహార్‌లోని డిఎస్ కళాశాల సమీపంలో ఉత్సాహం ఎక్కువయిన కార్యకర్తలు వాహనం చుట్టూచేరి నినాదాలు చేయడంతోను, కారు అద్దాలను గుద్దుతూ నాయకుడు కావాలన్న నినాదాలు పెరిగిపోవడంతో కారు విండ్‌షీల్డ్ పగిలింది. అయినా కూడా రాహుల్‌గాంధీ అదే వాహనం టాప్‌పై కూర్చుని యాత్రను కొనసాగించారు. రాహుల్ ప్రయాణిస్తున్న కారుపై రాళ్లురువ్వారని, పశ్చిమ బెంగాల్‌లోని మాల్దాలో ఈ సంఘటన జరిగిందని, ఇదంతా యాత్రకు వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకనేనని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. బెంగాల్ కాంగ్రెస్ చీఫ్ అధిర్‌రంజన్‌చౌదరి మాట్లాడుతూ మాల్దాలోని హరిశ్చంనరదాపూర్ ప్రాంతంలో గుర్తు తెలీని పురుషులు రాహుల్ కాన్వాయ్‌పై రాళ్లురువారని ఆరోపించారు. వాహనం వెనుక అద్దం రాళ్ల తాకిడికి పూర్తిగా పగిలిపోయిందని ఇది ఎంతమాత్రం ఆమోద యోగ్యం కాదని చౌదరి అన్నారు. బీహార్‌లో ఇటీవల చోటుచేసుకున్న రాజకీయ పరిణామాలు ఇండియా కూటమికి విఘాతం కలిగిస్తాయని భావించినా యాత్రకు భారీ ఎత్తున స్పందన లభించింది. పార్టీ నాయకుడు జైరామ్‌రమేష్ యాత్రకు లభించిన ఆదరణనుచూసి విస్మయాన్ని వ్యక్తంచేసారు. బీహార్ రాజకీయాల్లో ఒక్కసారిగా నితీష్‌కుమార్‌చేసిన జంపింగ్‌కు కూటమి కుదుపునపడింది. పూర్ణియాలో హాజరయిన కార్యకర్తలుప్రజలనుద్దేశించి రాహుల్‌గాంధీ మాట్లాడుతూ నితీష్‌కుమార్ మళ్లీ ఎన్డీయే కూటమిలోకి వెళ్లడంపై మాట్లాడుతూ బీహార్ రాజకీయాల వాస్తవరంగులు అర్థం అవుతున్నాయన్నారు. బిజెపి ఆధ్వర్యంలోని కేంద్రం నుంచి ఒత్తిళ్లు పెరగడం వల్లనే ఆయన జెండా మార్చారని సామాజిక న్యాయ సాధనలో నితీష్‌కుమార్ బీహార్‌కే కాదు జాతీయ రాజకీయాలకు సైతం ఎంతమాత్రం అవసరం లేదని అన్నారు. పూర్ణియా తర్వాతనుంచి ఆరారియా జిల్లాలోని అంబేద్కర్‌చౌక్‌నుంచి మళ్లీ యాత్రను కొనసాగించారు. కటిహార్‌లో రోడ్‌షోతోపాటు మార్గం పొడవునా లభించిన జనాదరణకు కాంగ్రెస్ నేతల్లో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి.



# సోరెన్ 'అదృశ్యం' వెనుక కేజ్రీవాల్

## బిజెపి తీవ్ర ఆరోపణలు

**రాంచీ, జనవరి 31:** కొన్ని గంటల పాటు కనిపించకుండా పోయిన జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ తిరిగి రాంచీ చేరుకోవడంపై బిజెపి విమర్శలు గుప్పించింది. ఆయన ఢిల్లీ నుంచి రాంచీకి వచ్చేందుకు సిఎం అరవింద్ కేజ్రీవాల్ సహాయం చేసినట్లు ఆ పార్టీ నేత నిషికాంత్ దూబే ఆరోపించారు. భూ కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న హేమంత్ సోరెన్‌ను విచారించేందుకు ఇడి అధికారులు ఢిల్లీలోని ఆయన నివాసానికి సోమవారం వచ్చారు. రాత్రి వరకు ఎదురుచూసినా ఆయన రాలేదు. దీంతో ఆయనకు చెందిన రెండు కార్లు, రూ.36 లక్షల నగదు, కొన్ని పత్రాలను స్వాధీనం చేసుకుని అధికారులు వెళ్లిపోయారు. ఆ తర్వాత ఢిల్లీ నుంచి రాంచీకి సోరెన్ చేరుకున్నారు. సంకీర్ణ ప్రభుత్వ ఎమ్మెల్యేలతో సమావేశమయ్యారు. 'హేమంత్ సోరెన్ తిరిగి రాంచీ చేరుకోవడానికి సిఎం అరవింద్-కేజ్రీవాల్ సహాయం చేసినట్లు మాకు సమాచారం అందింది.

ఢిల్లీ నుంచి వారణాసికి చేరుకున్న సోరెన్‌ను అక్కడి నుంచి జార్ఖండ్ మంత్రి ఒకరు రాంచీకి తీసుకెళ్లారు' అని ఎక్స్‌లో నిషికాంత్ దూబే ఆరోపించారు. ఇద్దరు నేతలు కలిసి కుట్రలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. సోరెన్ ఏర్పాటు చేసిన సమావేశానికి 35 మంది ఎమ్మెల్యేలు మాత్రమే హాజరయ్యారని, ఆయన సతీమణి కల్పనా సోరెన్‌కు సిఎం బాధ్యతలను అప్పగించే ప్రతిపాదనపై సమావేశంలో ఏకాభిప్రాయం కుదరలేదని పేర్కొన్నారు.



# బస్సు, ట్రక్కు ఢీ 19 మంది మృతి

**మెక్సికో, జనవరి 31:** మెక్సికోలో ఘోర రోడ్డు ప్రమాద ఘటన చోటు చేసుకుంది. ఓ బస్సు, ట్రక్కు ఢీకొన్న ఘటనలో 19 మంది మరణించారు. మరో 18 మంది గాయపడ్డారు. దీంతో గాయపడిన వారిని వెంటనే ఆసుపత్రికి తరలించారు. వివరాల్లో వెళితే, ఉత్తర మెక్సికోలోని సినలోవాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బస్సు, ట్రక్కు ఢీకొనడం వల్ల 19 మంది మృతి చెందగా, మరో 22మంది గాయపడ్డారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో మొత్తం 43 మంది ప్రయాణికులు ఉన్నారు. కాగా పసిఫిక్ తీర రాష్ట్రం సినాలోవాలోని జాతీయ రహదారిపై సరుకులను రవాణా చేసే ట్రక్కు, బస్సు ఢీ కొనడం వల్ల ఈ ప్రమాదం జరిగిందని స్థానిక అధికారులు పేర్కొన్నారు. ఈ ప్రమాద ఘట నకు సంబంధించి సమాచారం అందిన వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు.

# వీసాలమోసాలకు అమెరికా చెక్!




**వాషింగ్టన్, జనవరి 31:** హెచ్‌వన్‌బీ వీసాల రిజిస్ట్రేషన్‌ప్రక్రియలో మోసాలను అరికట్టేందుకు అగ్రరాజ్యం అమెరికా కీలకనిర్ణయం తీసుకుంది. 2025 ఆర్థిక సంవత్సరానికి జారీచేసే వీసాల ఎంపికప్రక్రియకు కొత్త నిబంధనలు ప్రకటించింది. ఇకపై ఒక లబ్ధిదారు బహుళ దరఖాస్తులు చేసుకున్నా ఒకే దరఖాస్తుగా పరిగణిస్తారు. రిజిస్ట్రేషన్ల సంఖ్యతో సంబంధం లేకుండా దరఖాస్తుదారులందరికీ సమాన అవకాశాలు కల్పించడంకోసం ఈ కేంద్రీకృత ఎంపిక ప్రక్రియ నిర్ణయం తీసుకున్నట్లు అమెరికా పౌరసత్వ వలస సేవల విభాగం యుఎస్‌ఐసిఎస్ వెల్లడించింది. 2025 ఆర్థిక సంవత్సరానికి గాను మొదలయ్యే వీసాల రిజిస్ట్రేషన్‌ప్రక్రియలో ఈ నిబంధనలను అమలుచేయనున్నారు. అంతేకాకుండాప్రతి లబ్ధిదారు సరైన పాస్‌పోర్టు వివరాలు ప్రయాణ పత్రాలను తప్పనిసరిగా సమర్పించాలి. తప్పుడు సమాచారం ఇస్తే ఆ పిటిషన్లను తిరస్కరించే లేదా రద్దుచేసే అధికారం యుఎస్‌సిఐఎస్‌కు ఉంది. పాస్‌పోర్టు, ఇతర గుర్తింపు వివరాల ఆధారంగా దరఖాస్తుదారడి రిజిస్ట్రేషన్‌ను పరిగణనలోనికి తీసుకుంటారు. హెచ్‌వన్ వీసాలకోసం మొదటి రిజిస్ట్రేషన్ పీరియడ్ మార్చి ఆరునుంచి మార్చి 22వరకూ కొనసాగుతుంది.

ఈ వ్యవధిలో పిటిషనర్లు, సంస్థలు రిజిస్ట్రేషన్ దరఖాస్తు రుసుము చెల్లింపులకోసం తప్పనిసరిగా యుఎస్‌సిఐఎస్ ఆన్‌లైన్ అకౌంట్‌ను వినియోగించాల్సి ఉంటుంది. ఫిబ్రవరి 28 నుంచి కంపెనీలు తమ ఖాతాలు తెరుచుకునేందుకు అనుమతిస్తారు. ఫామ్ ఐ129, నాన్‌క్యాప్‌హెచ్‌వన్‌బి పిటిషన్లకోసం ఫామ్ ఐ907 పత్రాలను ఆన్‌లైన్‌లోనమోదుచేయాల్సి ఉంటుందని యుఎస్‌సిఐఎస్ వెల్లడించింది. వృత్తి నిపుణులకు ప్రతి ఏడాదిపరిమిత సంఖ్యలో హెచ్‌వన్‌బీ వీసాలుజారీచేసానతరు. ఇందుకోసం ఏటా కొత్తగా దాదాపు 65 వేల వీసాలతోపాటు అమెరికాలో మాస్టర్స్ డిగ్రీకోసం మరో 20 వేల వీసాలను కేటాయిస్తారు. అమెరికాలో కొంత కాలం ఉండేందుకు ఇచ్చే హెచ్‌వన్‌బీ వీసాలు పొందేవారిలో ఎక్కువగా భారతీయులే ఉంటారు. కంప్యూటరైజ్డ్ లాటరీ విధానంతో వీటిని జారీచేస్తుంటారు. గత కొంతకాలంగా ఈ విధానాన్ని కొందరు దుర్వినియోగంచేస్తూ మోసాలకు పాల్పడుతున్నట్లు అధికారులు గుర్తించారు. గత ఏడాది ఈ వీసాలకోసం ఏకంగడా 7.80 లక్షల దరఖాస్తులువచ్చాయి. ఒకే లబ్ధిదారుని తరపున బహుళ రిజిస్ట్రేషన్లు సమర్పించి కొన్ని సంస్థలు లాటరీ విదానంలో అనుచితప్రయోజనం పొందేందుకు యత్నిసున్నాయి. దీనితో వీటిని అరికట్టేందుకు తాజా నిబంధనలు తీసుకువచ్చారు.

# ప్రధాని మోడీ 190 అడుగుల కాంస్య విగ్రహం!

**న్యూఢిల్లీ, జనవరి 31:** దేశంలో ఎన్నో విగ్రహాలను ఏర్పాటు చేశారు. ఎన్నో వంతెనలను కూడా ప్రధాని ప్రారంభించారు. దేశంలో తొలిసారిగా ప్రధాని మోడీ విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నారు. అది కూడా 190 అడుగుల కాంస్య విగ్రహం. 200 కోట్ల రూపాయలతో ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనుకుంటున్నారు. ఈ విగ్రహం మొత్తం 60 అడుగుల పీఠభాగంతో కలుపుకొని విగ్రహం ఎత్తు 250 అడుగులు ఉంటుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీపై తనకున్న అభిమానాన్ని అస్సోంకు చెందిన ఓ వ్యాపారవేత్త ఈ విధంగా తీర్చుకుంటున్నారు. మోడీపై తనకున్న అభిమానంతో 190 అడుగుల ఎత్తైన ప్రధాని కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ ప్రాజెక్ట్‌కు సోమవారమే ఆ వ్యాపారవేత్త భూమి పూజ కూడా ప్రారంభించారు. అస్సోంకి చెందిన వ్యాపారవేత్త నవీన్‌చంద్ర బోరా. గువాహటి నగరానికి సమీపంలో ఉన్న తన స్థలంలోనే ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నారు. దీని శంకుస్థాపన కార్యక్రమాన్ని కూడా ఆయన మూడు రోజుల పాటు నిర్వహించారు. ఈ విగ్రహం మెడ భాగంలో అస్సోం సంస్కృతికి చిహ్నంగా గమోసా ఉంటుందని నవీన్‌చంద్ర బోరా తెలిపారు. ఈ విగ్రహ ప్రతిష్ఠాపన వివరాలతో గత సంవత్సరం ప్రధాని కార్యాలయానికి లేఖ కూడా పంపినట్లు ఆయన చెప్పారు. నవీన్ చంద్ర బోరా ప్రధానమంత్రి నరేంద్రమోడీకి వీరాభిమాని. ఆయన చేతుల మీదుగా 2016లో ప్రశంసాపత్రాన్ని కూడా అందుకోవడం జరిగింది. ఆ సమయంలోనే మోడీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఆయన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. సొంతడబ్బులతో, గౌహతిలోని జలుక్‌బరిలోని బస్టాండ్ సమీపంలోని తన సొంత స్థలంలో ఈ విగ్రహ ఏర్పాటుకు ఆయన పనులు ప్రారంభించారు. ఈ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ప్రధాని మోడీ హాజరవుతారని ఆశిస్తున్నానని నవీన్‌చంద్ర వెల్లడించారు.

# హిమాచల్ ప్రదేశ్‌లో భారీ హిమపాతం

## అటల్ టన్నెల్ వద్ద 300 మందిని రక్షించిన పోలీసులు




**సిమ్లా, జనవరి 31:** భారీ హిమపాతం కారణంగా హిమాచల్‌ప్రదేశ్‌లో పర్యాటకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోహతంగ్‌లోని అటల్ టన్నెల్ సౌత్ పోర్టల్ సమీపంలో భారీ మంచు కారణంగా చిక్కుకుపోయిన దాదాపు 300 మంది పర్యాటకులను పోలీసులు రక్షించారు. ఎటిఆర్ సౌత్ పోర్టల్ సమీపంలో దాదాపు 50 వాహనాలు, ఒక హిమాచల్‌రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ బస్సు చిక్కుకుపోయాయి. వీటిలో దాదాపు 300 మంది పర్యాటకులుఉన్నారని, ఈ క్రమంలో ఎటిఆర్ నుంచి వాళ్లను ఖాళీ చేయించినట్లు కులు ఎస్పీ సాక్షివర్మ తెలిపారు. రెస్క్యూ ఆపరేషన్‌లో తనతోపాటు మనాలీ ఎస్డీఎం, తహసీల్దార్, స్టేషన్ హౌస్ ఆఫీసర్ సహా ఇతర అధికారులు పాల్గొన్నట్లు చెప్పారు. అంతకుముందు జనవరి 30 నుంచి ఫిబ్రవరి 3 వరకూ హిమాచల్‌ప్రదేశ్‌లోని ఎత్తైన ప్రాంతాలలో భారీ హిమపాతం, వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు చేసింది. ఫలితంగా లాహౌల్, స్పితి, కిన్నౌర్, చంబా, కులు, మండి, సిర్మౌర్, సిమ్లా జిల్లాల్లోని ఎత్తైన ప్రాంతాలు సిమ్లా, పరిసర ప్రాంతాలలో భారీ హిమపాతం, వర్షాలు కురిసే అవకాశం ఉందని ఒక ప్రకటనలో తెలిపింది. రాష్ట్రంలోని దిగువ కొండలు, మైదానాల్లోనూ ఉరుములు, మెరుపులతో వర్షాలు పడే ఛాన్స్ ఉందని, ఎత్తైన పర్వతాల్లోని పలుప్రాంతాల్లో ఈ కాలంలో ఈదురు గాలులను రావచ్చని అంచనా వేసింది. రాబోయే ఆరు రోజుల్లో హిమాచల్ ప్రదేశ్‌లోని ఎత్తైన ప్రాంతాలలో వర్షం కురిసే అవకాశం ఉంది. జనవరి 31, ఫిబ్రవరి 1 తేదీల్లో చంబా, లాహౌల్,స్పితి, కిన్నౌర్, కులు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ మంచు కురిసే అవకాశం ఉంది. ఈ ప్రాంతాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశాం. కాంగ్రా, బిలాస్‌పూర్, సిమ్లా జిల్లాల్లో ఉరుములు మెరుపులతో కూడిన వర్షం పడే అవకాశాలు ఉన్నాయని ఐఎండి సీనియర్ శాస్త్రవేత్త సందీప్‌కుమార్ శర్మ ఓ ప్రకటనలో తెలిపారు.

# ఇండిగో విమానం రద్దుతో ప్రయాణికుల ఆగ్రహం

**న్యూఢిల్లీ, జనవరి 31:** ఇండిగో విమానం ఆలసనయం అవడంతో కొందరు ప్రయాణికులు ఢిల్లీ ఎయిర్‌పోర్టులో నిరసనకు దిగారు. ఈ దృశ్యాలు వైరల్‌గా మారాయి. దేశ రాజధాని ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రమంలో కొందరు ప్రయాణికులు బుధవారం నిరసనకు దిగి ఎయిర్‌లైన్‌సకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దేవగఢ్‌కు వెళ్లాల్సిన ఇండో విమానం ఆలసనయకాకడమే ఇందుకు కారణం. ఢిల్లీ నుంచి ఝార్ఖండ్‌లోని దేవగడ్‌కు బుధవారం విమానం వెళ్లాల్సి ఉంది. కొన్ని కారణాలవల్ల రద్దు చేయడంతో ప్రయాణికులు నిరసరకు దిగడంతో గందరగోళ వాతావరణం నెలకొంది. దీనిపై ఎయిర్‌పోర్టు అధికారులు స్పందిస్తూ ఎయిర్‌పోర్ట్ టేకాఫ్, ల్యాండింగ్ జరుగుతున్న ప్పుడు క్యాట్ త్రీలో లేని విమానాలకు సమస్యలు తలెత్తవచ్చు. ప్రయాణీకులు ఎయిర్‌లైన్స్‌ను సంప్రదించి సమాచారం తెలుసుకోవాలని కోరు తున్నాం. అసౌకర్యానికి చింతిస్తుంది. ఇటీవల పొగమంచు కారణంగా విమానాల అంతరాయం కలిగిన టేకాఫన ఆలస్యంకావడంతో ఓ ప్రయాణి కుడు ఆగ్రహం చేస్తే పైలట్‌పై దాడి చేసిన విషయం తెలిసిందే. ఢిల్లీలో పొగమంచు కారణంగా విజిబిలిటీ పడిపోయింది. వీటలో 11 విమానాలు రద్దు చేశారు. ఎయిర్‌పోర్టు అంత రాయ సూచిక 3.0కి పెరిగింది. ట్రాకర్‌ప్రకారం వాతావరణ ప్రతికూల పరిస్థితుల వ్ల 94 విమా నాలు

# రాజ్యసభ ఎంపిగా రెండు సార్లు ప్రమాణం చేసిన స్వాతి మలివాల్



**న్యూఢిల్లీ,జనవరి 31:**ఆమ్ ఆద్మీ పార్టీ నేత, డిసిడబ్ల్యూ మాజీ చీఫ్ స్వాతి మలివాల్ పార్లమెంటు సభ్యురాలిగా రాజ్యసభలో బుధవారం నాడు ప్రమాణ స్వీకారం చేశారు.పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల తొలిరోజు ఆమె ప్రమాణ స్వీకారం చేసినప్పటికీ, ఒకసారి కాకుండా రెండుసార్లు ప్రమాణం చేయాల్సి వచ్చింది. తొలుత ప్రమాణ స్వీకారం అనంతరం చివర్లో 'ఇంక్విలాబ్ జిందాబాద్' అంటూ స్వాతి మలివాల్ ముగించారు. దీనిపై బిజెపినేత పీయూష్ గోయల్ అభ్యంతరం వ్యక్తం చేశారు.దీంతో ఆమె ప్రమాణ స్వీకారాన్ని రద్దు చేశారు. అనంతరం సభా విధానాలకు అనుగుణంగా స్వాతి మలివాల్ రెండోసారి ప్రమాణ స్వీకారం చేశారు. ఇటీవల జరిగి ఢిల్లీ రాజ్యసభ ఎన్నికల్లో అప్ అభ్యర్థిగా స్వాతి మలివాల్ ఆ పార్టీ నిలబెట్టగా, ఆమె ఎకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# మాల్దీవుల ప్రాసిక్యూటర్ జనరల్‌పై పట్టపగలే దాడి

**మాలె, జనవరి 31:** మాల్దీవుల్లో కొత్త ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి మొదలైన రాజకీయ ఘర్షణలు పతాక స్థాయికి చేరాయి. ప్రతిపక్షం నియమించిన ప్రాసిక్యూటర్ జనరల్ హుస్సేన్ షమీమ్‌ను రాజధాని మాలెలో గుర్తు తెలియని దుండగుడు పదునైన వస్తువుతో దారుణంగా పొడిచాడు. ఆయన ఉదయం పూట వ్యాయమం చేస్తుండగా ఈ దాడి చోటు చేసుకొంది. షమీమ్ ఎడమ చేతికి గాయమైనట్లు స్థానిక పోలీసులు చెబుతున్నారు. ప్రస్తుత రాజకీయ సంక్షోభం నేపథ్యంలో ఈ దాడి కలకలం సృష్టిస్తోంది. 2019లో ఎంపిడి అధికారంలో ఉన్న సమయంలో నాటి అధ్యక్షుడు ఇబ్రహీం సోలి, షమీమ్‌ను ప్రాసిక్యూటర్ జనరల్‌గా నియమించారు. ఆయన పదవీకాలం నవంబర్ వరకు ఉంది. ఇప్పటికే ఆ దేశంలో గ్యాంగులు పలు మార్లు రాజకీయ నాయకులను లక్ష్యంగా చేసుకున్నాయి. అధ్యక్షుడు మహమ్మద్ ముయిజు'పై అభిశంసనకు విపక్షాలు పట్టుబట్టిన సమయంలో ఈ ఘటన జరగడం విశేషం. మరోవైపు ప్రతిపక్ష ఎంపీలు అధ్యక్షుడిపై అభిశంసన తీర్మానానికి అవసరమైన సంతకాల సేకరణలో తలమునకలయ్యారు. త్వరలోనే ఈ తీర్మానాన్ని పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్నారు. ఇటీవల ముయిజు 'ప్రభుత్వంలో ముగ్గురు మంత్రుల నియామకాన్ని పార్లమెంట్ తిరస్కరించిన విషయం విదితమే. ఈ క్రమంలో అక్కడే ఉన్న అధికార పక్షమైన పిఎన్‌సి-పిపిఎం సభ్యులు ఎండిపి ఎంపిలతో ఘర్షణకు దిగారు. ఈ ఘటనలో పలువురు సభ్యులు గాయపడడంతో వారిని చికిత్స నిమిత్తం తరలించారు. ఈ దృశ్యాలు వైరల్‌గా మారాయి.

అధ్యక్షుడు ముయిజు' చైనాకు దగ్గరయ్యే క్రమంలో భారత్ వ్యతిరేక వైఖరిని అవలంభిస్తున్నారు. ఆయన అండ చూసుకొని ఇటీవల కొందరు మంత్రులు భారత ప్రధానిపై హద్దులు మీరి వ్యాఖ్యలు చేయడంతో అక్కడ రాజకీయ వివాదం మొదలైంది. ఆతర్వాత సదరు మంత్రులను పదవుల నుంచి తప్పించారు. అధికార పక్ష వైఖరిని ప్రతిపక్ష ఎండిపి తప్పు పడుతోంది. న్యూఢిల్లీతో విరోధం మాలెకు ఏ మాత్రం క్షేమం కాదని చెబుతోంది.

# తైవాన్‌కు డ్రాగన్ వేధింపులు

**బీజింగ్, జనవరి 31:** ద్వీపదేశం తైవాన్‌ను వేధించేందుకు చైనా మరో ఎత్తుగడ వేసింది. ఆ దేశ పౌర వైమానిక భద్రతను ప్రశ్నార్థకంగా మార్చేందుకు ప్రయత్నించింది. ఇందుకోసం అత్యంత సున్నితమైన తైవాన్ జలసంధిలోని మీడియన్ లైన్‌కు సమీపంనుంచి తమ పౌర విమానాలు ఎగిరేలా ఏర్పాట్లు చేసింది. ఈ చర్యతో తైపీ వైమానిక రంగం, ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలపై ఒత్తిడి పెరిగిపోతుంది. చైనా పౌర విమానయానశాఖ ఓ ప్రకటన విడుదల చేసింది. వైమానిక మార్గంలో తమ విమానాలు తైవాన్ జలసంధి వద్ద మీడియన్ లైన్‌కు ఆరు నాటికల్ మైళ్లదూరంలో వెళ్లాల్సిన అవసరం లేదని పేర్కొంది. దీంతో చైనా విమానాలు ఆ రేఖకు అత్యంత సమీపంలోకి వెళ్లేఅవకాశం లభించింది. వాస్తవానికి 2015లో ఆ రేఖకు ఆరు నాటికల్ మైళ్ల దూరంలో ప్రయాణించేలా ఇరు పక్షాలు ఒప్పందం చేసుకొన్నాయి. ఎం503 మార్గాన్ని అనుసంధానించేలా ఫుజియాన్ ప్రావిన్స్‌లోని ఫుజువా, షియామిన్‌నగరాలనుంచి మరో రెండు అనుబంధ మార్గాలనుకూడా ప్రారంభిస్తున్నట్లు బీజింగ్ తెలిపింది. ఈ నిర్ణయంతో తైవాన్‌లోని మట్సు, కిన్మెన్ ద్వీపాల మీదుగా ప్రయాణించే పౌరవిమానాలు ప్రమాదకర పరిస్థితిని ఎదుర్కొంటాయి. ఈ నిర్ణయంపై తాము తీవ్రంగా ఆందోళన చెందుతూ నిరసన వ్యక్తం చేస్తున్నట్లు తైపీ ప్రకటించింది. తైవాన్‌లో చైనా వ్యవహారాలను పర్యవేక్షించే మెయిన్ ల్యాండ్ అఫైర్స్‌కౌన్సిల్ స్పందిస్తూ వైమానిక రంగం భద్రతను పూర్తిగా నిర్లక్ష్యం చేయడమేనని పేర్కొంది.

# కేజ్రీవాల్‌కు ఇడి మళ్లీ సమన్లు

## రేపు విచారణకు రావాలని ఆదేశం

**హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనంరేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రివాల్‌కు కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఇడి)మరోసారి సమన్లు జారీ చేసింది. ఫిబ్రవరి రెండవ తేదీన విచారణకు రావాలని ఇడి అధికారులు సమన్లలో కోరారు. ఇడి అధికారులు లిక్కర్ స్కాంలో కేజ్రీవాల్‌కు సమన్లు జారీ చేయడం ఇది ఐదవసారి. ఇంతకు ముందు నాలుగుసార్లు సమన్లు దాఖలు చేసినా ఒక్కసారి కూడా ఆయన విచారణకు హాజరు కాలేదు. కేజ్రీవాల్‌కు నవంబర్ రెండవ తేదీన మొదటిసారి, డిసెంబర్ 21వ తేదీన రెండవసారి, జనవరి మూడవ తేదీన మూడవసారి, జనవరి 13వ తేదీన వరుసగా ఇడి సమన్లు జారీ చేయడం తెలిసిందే. నాలుగుసార్లు విచారణకు రాకపోవడంతో ఈసారి విచారణకు తప్పకుండా హాజరు రావాలని ఇడి అధికారులు కోరారు. ఈసారి విచారణకు కేజ్రీవాల్ రాకుంటే అరెస్టు వారంట్ జారీ చేసే వీలుందని ఢిల్లీలో వార్తలు వెలువడుతున్నాయి.

# ఇమ్రాన్ ఖాన్ ఇక జీవితాంతం జైల్లోనే!

## తోడుగా భార్య..ఎన్నికల్లో పోటీకీ అనర్హుడు



**ఇస్లామాబాద్, జనవరి 31:** పాకిస్థాన్ తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్ అధినేత, ఆ దేశ మాజీ ప్రధానమంత్రి ఇమ్రాన్ ఖాన్‌కు ప్రత్యేక న్యాయస్థానం బిగ్ షాక్ ఇచ్చింది. ఊహించినట్టే సంచలనం రేపిన సైఫర్ కేస్ ఆయనకు మెడకు చుట్టుకుంది. ఈ కేసులో ఆయనను దోషిగా తేల్చింది ప్రత్యేక న్యాయస్థానం. ఇమ్రాన్ ఖాన్‌తో పాటు ఆ దేశ విదేశాంగ శాఖ మాజీ మంత్రి షా మహ్మద్ ఖురేషీ ఇదే కేసులో దోషిగా తేలారు. వారిద్దరికీ 10 సంవత్సరాల కారాగార శిక్షను విధించింది. ఈ మేరకు ప్రత్యేక న్యాయస్థానం న్యాయమూర్తి అబ్దుల్ హస్నత్ మహ్మద్ జుల్కర్ తుది తీర్పును వెలువడించారు. దీని నుంచి తేరుకోకముందే మరో బిగ్ షాక్ తగిలిందాయనకు. మరోకేసులో కూడా ఇమ్రాన్ ఖాన్ దోషిగా తేలారు. అత్యంత వివాదాస్పదమైన తోషాఖానా కేసులో దోషిగా గుర్తించింది న్యాయస్థానం. 14 సంవత్సరాల కఠిన కారాగార శిక్షను విధించింది. ఇదే కేసులో ఆయన తొలి భార్య బుష్రా బిబికి కూడా 14 సంవత్సరాల జైలు శిక్షను వర్తింపచేసింది. అక్కడితో ఆగలేదు న్యాయస్థానం. 10 సంవత్సరాల పాటు ఏ ప్రభుత్వ కార్యాలయంలోకూడా ఏ రూపంలో అయినా ఇమ్రాన్ ఖాన్ పని చేయడానికి అనర్హుడని తేల్చింది. అలాగే 787 మిలియన్ల జరిమానాను విధించింది. దీన్ని బట్టి చూస్తే ఫిబ్రవరి 8వ తేదీన జరగబోయే పాకిస్థాన్ పార్లమెంట్ ఎన్నికల్లో ఆయన పోటీకి అనర్హుడని స్పష్టం చేసినట్లయింది. వెంటవెంటనే రెండు కీలక కేసుల్లో ఇమ్రాన్ ఖాన్ దోషిగా తేలడం సంచలనం రేపింది.

పాకిస్థాన్ రాజకీయాల్లో ప్రకంపనలను పుట్టించింది. ప్రస్తుతం ఆయన పిటిఐ తరపున సార్వత్రిక ఎన్నికలకు సిద్ధపడుతున్న పరిస్థితుల్లో రెండు కేసుల్లో కలిపి 24 సంవత్సరాల పాటు జైలు శిక్షను ఎదుర్కోవాల్సి రావడం కలకలం సృష్టించింది. తాజా తీర్పులపై పిటిఐ అభ్యంతరం వ్యక్తం చేసింది. ఉన్నత న్యాయస్థానంలో అప్పీల్‌కు వెళ్తామని తెలిపింది. ఫిబ్రవరి 8వ తేదీన సార్వత్రిక ఎన్నికలు జరగాల్సి ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో ఇమ్రాన్ ఖాన్‌పై అక్రమ కేసులను బనాయించి, రాజకీయంగా లబ్ధి పొందాలని అధికార పార్టీ భావిస్తున్నట్లు ఆరోపించింది.

# డిపాజిట్లు సేకరించవద్దని పేటిఎంకు ఆర్బీఐ ఆదేశాలు!




**ముంబయి, జనవరి 31:** పేటిఎం పేమెంట్స్ బ్యాంకును డిపాజిట్లు సేకరించడం చెల్లదని ఆర్బీఐ ఆదేశాలు జారీచేసింది. ఎలాంటి కస్టమర్ ఖాతానుంచి కూడా డిపాజిట్లు సేకరించడానికి వీలులేదని ఆదేశాలు జారీచేసారు. వాలెట్లు, ఫాస్టాగ్‌లు ఎలాంటిప్రీపెయిడ్ వ్యవస్థలనుంచి అయినా డిపాజిట్లు సేకరించడానికి వీలులేదని ఫిబ్రవరి 29వ తేదీనుంచి ఈ సేకరణను వెంటనే నిలిపివేయాలని ఆదేశాలు జారీచేసింది. ఎలాంటి డిపాజిట్లుకానీ, క్రెడిట్ లావాదేవీలు కానీ, టాప్‌అప్‌లుకానీ పేటిఎంలోకి అనుమతించబోమని ఆర్బీఐ స్పష్టంచేసింది. అంతేకాకుండా వడ్డీ క్యాష్‌బ్యాక్‌లు, రీఫండ్లు మాత్రం అనుమతించింది. నిల్వలను విత్‌డ్రాచేసుకోవడం లేదా ఉన్న నిధులను వినియోగించుకోవడం అనేది కస్టమర్లపైనే ఆధారపడి ఉంటుందని, సేవింగ్ బ్యాంకు ఖాతాలు, కరెంటు ఖాతాలు, ప్రీపెయిడ్ వ్యవస్థలు,ఫాస్టాగ్‌లు, నేషనల్ కామన్ మొబిలిటీ కార్డులు వంటి వాటిని ఎలాంటి ఆంక్షలు లేకుండా కొనసాగించవచ్చని వారి ఖాతాల్లో ఉన్న నిల్వలకు అనుగుణంగా లావాదేవీలు చేసుకోవచ్చని ఆర్బీఐ సూచించింది. 2022 మార్చినెలలో ఆర్బీఐ పేటిఎం పేమెంట్స్ బ్యాంక్ లిమిటెడ్‌ను కొత్తకస్టమర్లను చేర్చుకోవడం వెంటనే నిలిపివేయాలనిఆదేశాలు జారీచేసిన సంగతి తెలిసిందే. ఆర్బీఐ ఆదేశాలతో ఇపుడు పేటిఎం కస్టమర్ల సంఖ్యకూడా భారీఎత్తున కుప్పకూలే అవకాశం ఉంది. వీరంతా మరో సమాంతర వ్యవస్థలను అన్వేషించుకుంటున్నారు. అంతేకాకుండా సంస్థ ఆర్థిక పరిపుష్టికి కూడా కుదుపులు తప్పవని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు.

# కేంద్రంలో అధికారంలోకి వచ్చాక దేశవ్యాప్తంగా కులగణన

**లిక్కర్ కేసులో బిజిగా లేకపోవడంతో కవిత పూలే నినాదం**

**రవాణా,బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

**హైదరాబాద్, జనవరి 31,ప్రభాతవార్త:** కేంద్రంలో అధికారంలోకి వచ్చాక దేశవ్యాప్తంగా కులగణన చేస్తామని రవాణా,బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బుధవారం గాంధీభవన్‌లో విలేకరులతో మాట్లాడుతూ రాహుల్‌గాంధీ అనేక సందర్భాల్లో బలహీనవర్గాలకు న్యాయం చేయాలని దాని కోసం కులగణన చేయాలని అంటున్నారని గుర్తుచేశారు. తెలంగాణ శాసనసభ ఎన్నికల మేనిఫెస్టోలో కులగణన చేస్తామని పేర్కొన్నామని ఇటీవల ముఖ్యమంత్రి కూడా శాఖల వారిగా చర్చలు జరిపినపుడు కులగణన విషయంలో కట్టుబడి ఉన్నామని తెలిపారని వివరించారు. కాంగ్రెస్ బలహీన వర్గాల పార్టీ వచ్చేశాసనసభ సమావేశాలలో బిసికులగణన చట్టబద్ధంగా చర్చజరిపి విద్యావంతుల సలహాలుతీసుకొని శాస్త్రీయంగా కులగణన జరపడానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో అవసరమైన నిధులు కూడా కేటాయింపులు చేయించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఎమ్మెల్సీ కవిత నాలుక దగ్గరపెట్టుకొని మాట్లాడాలి పది సంవత్సరాలు బిఆర్‌ఎస్‌కు పూలే గుర్తుకు రాలేదు అని అన్నారు. బిఆర్‌ఎస్ పార్టీ ఎస్సీ ఎస్టీ బిసిలకు పార్టీ పదవులు ఇచ్చి సామాజికన్యాయం గురించి మాట్లాడాలని పొన్నం ప్రభాకర్ అన్నారు. కవిత లిక్కర్ కేసులో బిజిగా లేనట్లుండటం తో అందుకే కొత్త నినాదం అందుకొంది.పూలే విగ్రహంతో కవిత రాజకీయాలు చేస్తోంది. పది సంవత్సరాలుగా మీరే అధికారంలో ఉన్నారు కదా ఎందుకు ఏర్పాటు చేయలేదని ఆరోపించారు. శాసనసభ ఆవరణలో రాజకీయాలు చేయడం తగదని కవితకు పొన్నం హితవు చెప్పారు. రాజకీయాలు చేయాలనుకుంటే బయట చేసుకోండి.మెస్ చార్జీలు ఆగకుండా విడుదల చేస్తున్నాం అని ఆయన తెలిపారు. గ్రీన్‌ఛానల్ ఏర్పాటు చేస్తాం గత కొద్ది సంవత్సరాలుగా మెస్‌చార్జీల బకాయిలు ఉన్నాయి. వెల్ఫర్ ఎడ్యుకేషన్‌లో టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేస్తామని ఆయన తెలిపారు. నేను గతంలో పార్లమెంట్‌లో కూడా ఒబిసి కమిటీ మెంబర్‌గా ఉన్నానని వందశాతం బిసిలకు న్యాయం చేస్తామని ఆయన తెలిపారు. టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్సీ మహేష్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ కవిత ఇన్నేళ్లు నిద్రలేచిందా. విహను మానుతారావు ఎన్నో ఏండ్లుగా పూలే విగ్రహం కోసం కష్టపడుతున్నారని గుర్తు చేశారు.

# స్ట్రీట్ హోటల్ మూసివేతపై స్పందించిన ప్రభుత్వం

**అదే స్థానంలో కొనసాగించాలని ఆదేశాలు**
**త్వరలో కుమారి ఆంటీ హోటల్‌ను ముఖ్యమంత్రి సందర్శిస్తారని ప్రకటన**



**హైదరాబాద్ (గచ్చిబౌలి), జనవరి 31 ప్రభాతవార్త:** మాదాపూర్ స్ట్రీట్‌ఫుడ్ వ్యాపారి కుమారి ఆంటీ హోటల్ వ్యవహారంపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించింది. ట్రాఫిక్ ఇబ్బందుల కారణంగా పోలీసులు కుమారి ఆంటీ హోటల్‌ను తరలించగా, అదే స్థానంలో హోటల్ కొనసాగే విధంగా చర్యలు తీసుకోవాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అధికారులను ఆదేశించారు. ఈమేరకు సోషల్ మీడియా వేదికగా ముఖ్యమంత్రి కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. మాదాపూర్‌లోని కోహినూర్ రహదారిలో ఉన్న స్ట్రీట్‌ఫుడ్ వ్యాపారి కుమారి ఆంటీ హోటల్‌పై గతకొన్ని రోజులుగా సోషల్ మీడియాలో తీవ్ర చర్చ కొనసాగుతున్న విషయం తెలిసిందే. సోషల్ మీడియాలో వచ్చిన క్రేజ్‌తో గతవారం రోజులుగా కుమారి ఆంటీ హోటల్‌కు కస్టమర్లు భారీ ఎత్తున తరలివస్తున్నారు. దీంతో ఐటి కారిడార్ పరిధిలోని కోహినూర్ రహదారి పూర్తిగా వాహనాలతో నిండిపోయి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తాయి. హోటల్‌కు వచ్చిన కస్టమర్ల హడావిడితో పాటు కస్టమర్ల ద్విచక్రవాహనాలు, కార్లు రహదారి మీదనే పార్కింగ్ చేస్తుండడంతో ఈ దారిలో ప్రయాణించే వారికి ట్రాఫిక్ ఇబ్బందులు మొదలయ్యాయి. దీంతో ట్రాఫిక్ పోలీసులు కుమారి అంటీ హోటల్‌ను మూసివేయించి, సామాగ్రిని అక్కడి నుంచి తరలించారు. ఈ విషయమై మరోసారి సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. దీనిపై ముఖ్యమంత్రి కార్యాలయం సోషల్ మీడియా వేదికగా స్పందించింది. కుమారి అంటీ హోటల్‌ను తిరిగి అదే స్థానంలో కొనసాగించే విధంగా మున్సిపల్ శాఖ అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారని, త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కుమారి అంటీ హోటల్‌ను సందర్శిస్తారని సిఎంఓ ప్రకటన విడుదల చేశారు. ప్రజాపాలన అంటే ప్రభుత్వం పేదల పక్షాన నిలువడమేనని, పేద వ్యాపారులను ప్రోత్సహిస్తామని తెలిపారు. గత నెలరోజుల క్రితం ఐటి కారిడార్ పరిధిలో రహదారుల, ఫుట్‌పాత్‌ల ఆక్రమించి ఏర్పాటు చేసిన సముదాయాలను పోలీసులు తొలగించగా, కోహినూర్ రోడ్డులో ఉన్న వ్యాపారులు కోర్టుకు వెళ్లి స్టేతెచ్చుకొని తిరిగి అదేప్రాంతంలో వ్యాపారాలు చేస్తున్నారు. కొన్నిరోజులుగా కుమారి అంటీ సోషల్ మీడియాలో ఫేమస్ కావడంతో కస్టమర్ల తాకిడి పెరిగిపోవడం, కార్లు, బైకుల రహదారి మీదనే పార్కింగ్ చేస్తుండడంతో ఈదారిలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తాయి.దీంతో పోలీసులు ట్రాఫిక్ సమస్య పేరుతో కుమారి అంటీహోటల్‌ను అక్కడి నుంచి తొలగించారు. కేవలం కుమారి అంటీ ఒక్క హోటల్‌ను మాత్రమే అధికారులు తొలగించడంపై

# విద్యుత్‌కు భారీగా పెరిగిన డిమాండ్

**13500 మెగావాట్లకు చేరిన వినియోగం**
**గత ఏడాది ఇదే సమయానికి 12936 మెగావాట్లే**
**వేసవిలో గరిష్టంగా 16000కు చేరే అవకాశం**

**హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త:** ఇంకా వేసవి కాలం రాకుండానే తెలంగాణలో విద్యుత్ వినియోగం రికార్డు స్థాయిలో పెరుగుతోంది. ఇప్పటికే రాష్ట్రంలో కరెంటు వినియోగం 13500 మెగావాట్లకు చేరింది. గత ఏడాది ఇదే సమయానికి 12936 మెగావాట్ల మేర విద్యుత్‌కు డిమాండ్ ఏర్పడింది. ఇప్పటికే ఓపెన్ యాక్సెస్ ద్వారా నెలకు సుమారు 3,805 కోట్ల రూపాయలతో విద్యుత్ కొనుగోలు చేస్తున్నాయి. గత ఏడాది అగస్టులో ఒక్క నెలలో అదనపు విద్యుత్ కొనుగోలుపై 1,000 కోట్ల రూపాయలను ఖర్చు చేశాయి. ఈ పరిస్థితుల్లో ఇక వేసవి వస్తే కరెంటు వినియోగం మరింత పెరిగి డిస్కంలపై భారీగా ఆర్థిక భారం పడుతుందని ఆందోళన చెందుతున్నాయి. దీన్ని దృష్టిలో ఉంచుకుని వేసవి కాలంలో రాష్ట్రంలో 16000 మెగావాట్ల మేర విద్యుత్‌కు డిమాండ్ ఏర్పడే అవకాశం ఉందని డిస్కంలు అంచనా వేస్తున్నాయి. సెంట్రల్ జనరేటింగ్ స్టేషన్ల (సిజిఎస్), ఓపెన్ యాక్సెస్ మార్కెట్ల ద్వారా పవర్ యుటిలిటీస్ ఏజెన్సీలు 50 శాతం వరకూ డిమాండ్‌ను తీర్చగలవని భావిస్తున్నాయి. మరోపక్క వినియోగదారుల నుండి కరెంటు బిల్లుల కింద నెలకు సగటున 2,726 కోట్ల రూపాయల మేర రెవెన్యూ వస్తోంది. వ్యవసాయనికి పూర్తిగాను, ఎస్టీ, ఎస్సీ వర్గాలకు 101 యూనిట్ల వరకూ ఉచితంగా కరెంటు సరఫరా, ఎత్తిపోతల పథకాలకు వినియోగించే కరెంటు బిల్లులకు కలిపి మొత్తంగా రాయితీ కింద ప్రతీ నెలా రాష్ట్ర ప్రభుత్వం 958 కోట్ల రూపాయలను మంజూరు చేస్తోంది. దీంతో కలిపి విద్యుత్ పంపిణీ సంస్థలకు నికరంగా నెలకు రెవెన్యూ 3,684 కోట్ల రూపాయలు వరకూ సమకూరుతోంది. అంతేకాకుండా పాత బకాయిలకు నెల వారీగా కిస్తీల కింద 558 కోట్ల రూపాయలు, వడ్డీలకు మరో 246 కోట్ల రూపాయలు, ఉద్యోగుల వేతనాలకు ఇంకో 461 కోట్ల రూపాయలు చొప్పున మొత్తం దాదాపు 5,075 కోట్ల రూపాయల వరకూ అవసరం ఉంటోంది. ఈ నేపథ్యంలో వస్తున్న ఆదాయానికి, చేస్తున్న వ్యయానికి మధ్య పొంతన లేకపోవడంతో ప్రతీ నెలా దాదాపు 1,390 కోట్ల రూపాయల మేర లోటు ఏర్పడుతోంది. ఈ విధంగా గత అక్టోబరు నాటికి 81,516 కోట్ల రూపాయల అప్పులు, నష్టాలు 62,461 కోట్ల రూపాయలుగా ఉన్నాయి. కాగా రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 1.74 కోట్ల విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. వీటిలో 1.27 కోట్లు గృహ, 17,92,92 గృహేతర, 1,04,281 పారిశ్రామిక, 18,849 కుటీలర పరిశ్రమలకు సంబధించి విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. మొత్తం విద్యుత్ డిమాండ్‌లో దాదాపు 37 శాతం వ్యయం వినియోగదారులు ఉపయోగిస్తుండగా, మిగిలిన 63 శాతం గృహ, పారిశ్రామిక రంగాలకు వినియోగిస్తున్నట్లు డిస్కంలు చెబుతున్నాయి. ఈ పరిస్థితుల్లో రాష్ట్రంలో వచ్చే వేసవిలో డిమాండ్‌కు అనుగుణంగా, కొరత లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని రేవంతరెడ్డి ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. అంతేకాకుండా పీకల్లోతు ఆర్థిక కష్టాల్లో ఉన్న డిస్కంలకు 3 వేల కోట్ల రూపాయల మేర రుణం తీసుకునేందుకు రాష్ట్ర సర్కార్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ రుణం తీసుకునేందుకు ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ ప్రతిపానదలను గత ప్రభుత్వ ఆమోదానికి మూడు నెలల క్రితమే పంపించించాయి. అయితే ఇందుకునబిఆర్ఎస్ ప్రభుత్వం అంతగా ఆసక్తి చూపకపోవడంతో ఆ ప్రతిపాదనలు పెండింగ్‌లో ఉండిపోయాయి.

తాజాగా 3 వేల కోట్ల రూపాయల రుణానికి సంబంధించి ప్రతిపాదనల గూర్చి అధికారులు రేవంత్‌రెడ్డి సర్కార్ దృష్టికి తీసుకెళ్లడంతో అందుకు సుముఖత వ్యక్తం చేసింది. దీంతో రుణాలు తీసుకురావడం వాటిని పాత బకాయిలు తదితర వాటికి చెల్లించడం, వాటిని తీర్చడానికి మళ్లీ అప్పులు తీసుకురావడం సర్వసాధారణమైంది. ఈ నేపథ్యంలో రుణానికి ప్రతిపాదనలు చేయగా, రాష్ట్ర సర్కార్ గ్యారంటీ ఉండేందుకు నిర్ణయించింది.

# పత్తి రైతుల పరేషాన్

**హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త:** పత్తికి ధరలు రాక రైతులు నష్టాలపాలవుతున్నారు. ప్రధానంగా కొందరు దళారులు, మిల్లర్లు ఏకమై రైతులను దోపిడీ చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. జిన్నింగ్ మిల్లుల యాజమాన్యాలతో కుమ్మక్కైన దళారులు రైతులను మోసం చేస్తున్నారు. తక్షణ చెల్లింపుల పేరుతో తక్కువ ధరలకు కొనుగోలు చేసి తమ జేబులు నింపుకుంటున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నేరుగా మిల్లులకు తీసుకెళితే చెల్లింపులు జాప్యం అవుతుండటంతో డబ్బులు అవసరమైన రైతులు విధిలేక దళారులకు పత్తిని అమ్ముకుంటున్నారు. జిన్నింగ్ మిల్లుల్లో పత్తిని విక్రయించిన రైతులకు రెండు వారాల వరకూ బిల్లులు చెల్లించడం లేదు. సీసీఐ ద్వారా క్వింటాలుకు 7,020 రూపాయల చొప్పున మద్దతు ధరకు కొనుగోలు చేయాల్సి ఉంది. కానీ తేమ శాతంలో తేడాలు చూపుతూ క్వింటాలుకు 7,005 రూపాయలను మాత్రమే రైతుల ఖాతాల్లో జమ చేస్తోంది. అది కూడా దాదాపు పది రోజుల వరకూ సమయం పడుతున్నట్లు పలువురు రైతులు చెబుతున్నారు. దీన్ని ఆసరాగా చేసుకుని మిల్లుల వద్ద పాగా వేసిన దళారీలు తక్షణమే నగదు చెల్లిస్తామంటూ రైతులను యదేచ్ఛగా దోపిడీ చేస్తున్నారు. వెంటనే నగదు ఇస్తున్నామని చెప్పి తక్కువ ధరకే కొనుగోలు చేస్తున్నారు. ఈ విధంగా క్వింటాలుకు 6 వేల రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నారు. అయితే రైతుల వద్ద తక్కువ ధరకు కొనుగోలుచేసిన పత్తినిమిల్లులవద్ద రూ. 7,020లు అమ్ముకుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

# ఆయిల్ పామ్ సాగుకు ప్రోత్సాహకాలు

## వ్యవసాయ మంత్రి నాగేశ్వరావు

**హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగు నిమిత్తం రైతులకు ప్రోత్సాహకాలను అందించనున్నట్లు వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు చెప్పారు. రాష్ట్రంలో ఈ సాగుకు ఉన్న అవకాశాలు, ఆవశ్యకతకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఆయిల్ పామ్ సాగుపై హైదరాబాద్‌లో బుధవారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుతం 1.97 లక్షల ఎకరాల్లో సాగవుతోంది, తద్వారా 53,700 టన్నుల ముడి పామ్ ఆయిల్ ఉత్పత్తి జరుగుతోందని తెలిపారు. రాష్ట్ర అవసరాల కోసం 3 లక్షల టన్నులకు పైగా ఆయిల్ అవసరమని వెల్లడించారు. అలాగే రాష్ట్రంలో నూనె సంగ్రహణ శాతం 19.02 శాతంగా ఉందని, ఇది దేశంలోనే అత్యధికమన్నారు. అన్ని జిల్లాల్లో ఆయిల్ పామ్ సాగు విస్తరణకు 14 కంపెనీలకు అనుమతి ఇవ్వగా, ఇప్పటి వరకూ 40 నర్సరీలను ఏర్పాటు చేశాయని వివరించారు. ఆయిల్‌ఫెడ్ స్థాపించిన రెండు ప్రాసెసింగ్ మిల్లులు రాష్ట్రంలో ఉన్నాయని, వీటి సామర్థ్యం గంటకు 90 టన్నులుగా ఉందన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకూ 52 వేల ఎకారాల్లో సాగు చేపట్టినట్లు చెప్పారు.

**సహకార సంఘాల బలోపేతానికి చర్యలు:** రాష్ట్రంలోని సహకార సంఘాల బలోపేతం చేసేందుకు చర్యలు చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు. మరోసమావేశంలో మాట్లాడుతూ వివిధ పథకాల నిమిత్తం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేసి రైతులకు లబ్ది చేకూర్చాలన్నారు.

# వృద్ధురాలిని హత్యచేసి బంగారు ఆభరణాలు చోరీ

**హైదరాబాద్ (ముషీరాబాద్), జనవరి 31, ప్రభాతవార్త:** ఒక వృద్ధురాలిని హత్య చేసి, బంగారు ఆభరణాలను దొంగిలించుకుపోయిన ఘటన దోమలగూడ పోలీస్‌స్టేషన్‌పరిధిలో బుధవారం సాయంత్రం చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం దోమలగూడలోని గగన్‌మహల్ రాధా మదన్ నివాస్‌లో మహేష్‌కుమార్(65), స్నేహలత (61) అనే దంపతులు కుమారుడు పవన్‌తో కలసి నివసిస్తున్నారు. మహేష్‌కుమార్, పవన్‌లు ప్లైవుడ్ షాపు నడుపుతూ ఉండటంతో బుధవారం ఉదయం వారు షాపుకు వెళ్లిపోయారు. స్నేహలతకు అనారోగ్యం ఉండటంతో రెండు నెలల క్రితం ఆమెకు సాయంగా బీహార్‌కు చెందిన మహేష్ అనే వ్యక్తిని సర్వెంట్‌గా పెట్టుకున్నారు. తల్లికి పవన్ సాయంత్రం ఫోన్‌చేయగా ఆమె ఎత్తకపోవటంతో అనుమానం వచ్చిన కుమారుడు పక్క ఇంటి వారిని చూడమని చెప్పగా ఆమె ఆపస్మారకస్థితిలో ఉంది. విషయం తెలుసకుని వచ్చిన కుటుంబసభ్యులు ఆమెను హైదర్‌గూడ అపోలోకు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు వెల్లడించారు. స్నేహలత వంటిపై బంగారు ఆభరణాలు లేకపోవటం, బీరువాలో ఉండవలసిన నగలు కూడా మాయం కావటంతో నగల కోసమే హత్య చేసినట్లు భావిస్తున్నారు.

# రాష్ట్ర అకౌంటెంట్ జనరల్(ఆడిట్)గా మాధవి బాధ్యతలు చేపట్టిన ఇండియన్ ఆడిట్ అకౌంట్ సర్వీస్ అధికారి

**హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త :** రాష్ట్ర అకౌంటెంట్ జనరల్ (ఆడిట్)గా పి మాధవి నియామకమయ్యారు. ఆమె బుధవారం అకౌంటెంట్ జనరల్‌గా బాధ్యతలను స్వీకరించారు. 2001 ఇండియన్ ఆడిట్, అకౌంట్ సర్వీస్ బ్యాచ్‌కు చెందిన ఆమె ప్రస్తుతం కంప్ట్రోలర్ ఆడిటర్ జనరల్ స్థాయి హోదాలో ఉన్నారు. గతంలో మహారాష్ట్ర ఏజీగా, చెన్నై ప్రాంతీయ శిక్షణ సంస్థ ప్రిన్సిపల్ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వహించారు. కొలొంబో, పోర్ట్ లూయిస్, ప్రపంచ ఆరోగ్య సంస్థ, యూనిసెఫ్, న్యూయార్క్‌లలోనూ ఆడిట్‌లను నిర్వహించారు. బుధ వారం బాధ్యతలు స్వీకరించిన ఆమెను పలువురు కలిసి అభినందనలు తెలిపారు.

# వసంత పంచమి ఉత్సవాలకు రండి

**మంత్రి కొండాకు బాసర ఆలయ అర్చకుల ఆహ్వానం**

**హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త :** నిర్మల్ జిల్లా బాసరలోని శ్రీజ్ఞాన సరస్వతి దేవాలయంలో ఈనెల 14న అమ్మవారి జన్మదినోత్సవమైన వసంత పంచమి మహోత్సవానికి దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను ఆలయ అధికారులు అర్చకులు ఆహ్వానించారు. బుధవారం తెలంగాణ సచివాలయంలో మంత్రి కార్యాలయంలో దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్ కుమార్, అదనపు కమిషనర్ జ్యోతి, వరంగల్ జోన్ ఉప కమిషనర్ శ్రీకాంత్‌రావు, ఆలయ ఈవో విజయ రామారావు, ప్రధాన అర్చకులు సంజీవ్ పూజారి, వేదపండితులు నవీన్ శర్మ తదితరులు వసంత పంచమిని పురస్కరించుకుని సంప్రదాయబద్ధంగా దేవాదాయ శాఖ మంత్రి హోదాలో అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించాలని కోరారు. ఈ సందర్భంగా వసంత పంచమి వాల్ పోస్టర్‌ను మంత్రి ఆవిష్కరించారు.

**యాదాద్రి అర్చకుల సన్మానం**

యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి దేవాలయంలో పనిచేసే పలువురు మినిస్టీరియల్, అర్చక, నాల్గవ తరతగి ఉద్యోగులు మంత్రి కొండా సురేఖ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్వామి వారి చిత్రపటం, శేష వస్త్రాలు, ప్రసాదాలను మంత్రికి అందజేశారు. దేవస్థానంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, భక్తులు సౌకర్యవంతంగా స్వామి వారిని దర్శించుకునేందుకు చేపడుతున్న చర్యలను ఈ సందర్భంగా మంత్రి అడిగి తెలుసుకున్నారు.

# ఆ నోటీసులు కోమటిరెడ్డికే పంపండి మాణికం ఠాగూర్‌కి కెటిఆర్ కౌంటర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, జనవరి31:** తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల మాజీ ఇన్‌చార్జీ మాణికం ఠాగూర్ చేసిన వ్యాఖ్యలపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు స్పందించారు. సిరిసిల్లలో చేసిన ఆరోపణలపై పరువు నష్టం దావా వేస్తానని ఆయన పేర్కొన్నదాన్ని ప్రస్తావిస్తూ ఎక్స్(ట్విట్టర్)లో కౌంటర్ ఇచ్చారు. నోటీసులు ఎందుకు తప్పుగా ఇస్తున్నారు? పీసిసి అధ్యక్ష పదవి కోసం మీకు రేవంత్‌రెడ్డి రూ.50 కోట్లు లంచం ఇచ్చారని గతంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. ఆన్ రికార్డుగానే ఆయన ఆరోపణలు చేశారు. పరువు నష్టం నోటీసులు నాకు కాదు... సచివాలయంలో కూర్చున్న కోమటిరెడ్డికి పంపండి' అని కెటిఆర్ పేర్కొన్నారు.

# లోక్‌సభ ఎన్నికల కోసం దరఖాస్తుల స్వీకరణ షురూ

**ఔత్సాహిక అభ్యర్థులు దరఖాస్తుకు రెడీ**

**తొలి రోజు 7 గురు దరఖాస్తు**

**హైదరాబాద్,జనవరి 31, ప్రభాతవార్త:** లోక్‌సభ ఎన్నికలలో పోటీ చేసే ఔత్సాహికులనుంచి బుధవారం దరఖాస్తుల స్వీకరణ గాంధీభవన్‌లో షురువైంది. టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేశ్ కుమార్ గౌడ్ ఎన్నికల్లో పోటీ చేసే ఔత్సాహికులు నిర్ణీత ప్రొఫార్మాల దరఖాస్తు చేసుకోవాలని కోరడంతో ఔత్సాహికులు ఆ ప్రొఫార్మను ఆన్‌లైన్ నుంచి డౌన్‌లోడ్ చేసుకొంటున్నారు. పార్లమెంట్ లోక్‌సభ ఎన్నికలకు పోటీ చేసే అభ్యర్థులు ఇతరకుల స్థులైతే 50వేల డిడిని జతపరిచి దరఖాస్తు చేసుకోవాలని నిబంధనలు విధించారు. వెనుకబడిన తరగతులు ఎస్సీఎస్టీ అభ్యర్థులు 25వేల రూపాయలు చెల్లిస్తూ దరఖాస్తు చేసుకోవాల్సివుంటుంది.తొలిరోజు మల్కాజ్‌గిరి నియోజకవర్గంఆశిస్తూ కపిలవాయి దిలీప్‌కుమార్ నాగర్‌కర్నూల్ స్థానానికి మల్లు రవి తనయుడు మల్లు సిద్దార్ గాంధీభవన్‌లో కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్‌కు దరఖాస్తు చేసుకున్నారు. తొలిరోజు స్పందన తక్కువగాఉంది. నాగర్‌కర్నూల్ నుంచి ఇద్దరు, వరంగల్ నుంచి ఒక్కరు, మల్కాజ్‌గిరి నుంచి 1 భువనగిరి నుంచి 2మహబూబాబాద్ నుంచి 1 దరఖాస్తులు వచ్చాయి. మొత్తంగా ఏడు దరఖాస్తులు వచ్చినాయి. ఫిబ్రవరి 3తో గడువు ముగిస్తుంది.

# డిప్లొమా, డిగ్రీ అర్హతతో రైల్వేలో ఉద్యోగాలు

## రాత పరీక్ష లేకుండానే నియామకం

**హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త :** దక్షిణ మధ్య రైల్వే జూనియర్ టెక్నికల్ అసోసియేట్ పోస్టులను భర్తీ చేయనుంది. కాంట్రాక్ట్ ప్రాతిపదికన ఈ పోస్టులను భర్తీ చేయనుండగా, ఎలాంటి రాత పరీక్షలు లేకుండానే నియామక ప్రక్రియను పూర్తి చేయనుంది. అకడమిక్ ఇయర్‌లో వచ్చిన మార్కుల ఆధారంగానే పోస్టులను భర్తీ చేస్తారు. అర్హులైన అభ్యర్థులు కేవలం ఆఫ్‌లైన్ ద్వారానే దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. సివిల్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ అండ్ సిగ్నల్ టెలికమ్యూనికేషన్ విభాగాలలో డిప్లొమా, ఇంజనీరింగ్‌లో డిగ్రీలో ఐటి, సిఎస్, కంప్యూటర్ ఇంజనీరింగ్, సివిల్, మెకానికల్, ఎలక్ట్రిక్, ఎలక్ట్రికల్‌లో ఉత్తీర్ణతతో పాటు అనుభవం ఉండాలి. వయసు 18 నుంచి 33 ఏళ్ల మధ్య ఉండాలనీ, రిజర్వేషన్ అభ్యర్థులకు సడలింపు ఉంటుందనీ, విద్యార్హతలో సాధించిన మార్కులు, పని అనుభవం, పర్సనాలిటీ టెస్ట్ ఆధారంగా ఎంపిక ఉంటుందని పేర్కొంది. మొత్తం 100 మార్కులలో అకడమిక్ విద్యార్హతతో వచ్చిన మార్కులకు 55 శాతం, వర్క్ ఎక్స్‌పీరియన్స్‌కు 30 శాతం, పర్సనాలిటీ టెస్ట్‌కు 15 శాతం మార్కులు కేటాయించినట్లు ద.మ.రైల్వే పేర్కొంది.

# పెరిక సామాజిక వర్గం చైతన్యానికి రాష్ట్రవ్యాప్త సదస్సులు: పెరిక సురేష్

**హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త :** రాష్ట్రంలో 54 శాతం ఉన్న బీసీ కులాల్లో అనాదిగా ఒకటి రెండు కులాలకే రాజకీయ అవకాశాలు దక్కుతున్నాయని బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ సోషల్ మీడియా సభ్యుడు పెరిక సురేశ్ అన్నారు. త్వరలో పెరిక సామాజిక వర్గం చైతన్యానికి రాష్ట్రవ్యాప్తంగా సదస్సులు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈమేరకు ఆయన బుధవారం ఇక్కడ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు ఎన్నికలలో పోటీ చేసే అవకాశం కల్పించాలనీ పార్టీ అధిష్టానాన్ని కోరారు. గత మూడు దశాబ్దాలుగా పార్టీ నినాదాన్ని, హిందుత్వ వాదాన్ని ఎత్తుకుని పార్టీ కోసం పని చేస్తున్నట్లు వెల్లడించారు. తనకు పార్టీ టికెట్ ఇస్తే చేవెళ్ల, భువనగిరి, మల్కాజ్‌గిరి, నల్గొండ పార్లమెంట్ స్థానాల్లో ఎక్కడి నుంచైనా ఎంపీగా గెలిచి తన సత్తా చూపిస్తానన్నారు. అంత్యోదయ సిద్ధాంతాన్ని భుజానికి ఎత్తుకుంటున్న బీజేపీ ఈ దఫా రాజకీయంగా పెరిక సమాజిక వర్గానికి అవకాశం కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఎన్నో ఏళ్లుగా పార్టీని అంటి పెట్టుకుని ఉన్న తనకు ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు పోటీ చేసే అవకాశం దక్కుతుందని ప్రశ్నించారు. ఇటీవల పార్టీకి సహకరించిన వారిని వదిలిపార్టీలు మారే వారికి ఎన్నికలలో పోటీ చేసే అవకాశం కల్పిస్తున్నారనీ విమర్శించారు. ఇప్పటికైనా పార్టీ పట్ల విధేయతతో ఉన్న వారికి రాజకీయంగా అవకాశాలు కల్పించే దిశగా అధినాయకత్వం నిర్ణయాలు తీసుకోవాలని ఈ సందర్భంగా పెరిక సురేష్ విజ్ఞప్తి చేశారు.

# చిత్తడి నేలలను పరిరక్షించకుంటే భవిష్యత్ తరాలకు ప్రమాదం: మంత్రి కొండా

**హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త :** జీవ వైవిధ్యానికి ఆలవాలంగా నిలిచే చిత్తడి నేలలను పరిరక్షించుకోకపోతే భవిష్యత్ తరాలు ప్రమాదంలో పడతాయని అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. చిత్తడి నేలల పరిరక్షణకు సమర్థవంతమైన కార్యాచరణను అమలు చేయాల్సిన పరిస్థితులు ప్రస్తుతం ఏర్పడ్డాయని పేర్కొన్నారు. బుధవారం తెలంగాణ సచివాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో మంత్రి కొండా అధ్యక్షతన సమీక్షా సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ప్రిన్సిపల్ సెక్రటరీ వాణీ ప్రసాద్, రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిత్తల్, పిసిసిఎఫ్ డోబ్రియాల్‌తో పాటు అటవీ, పర్యావరణ, నీటి పారుదల, పంచాయతీ రాజ్, రెవెన్యూ, ఫిషరీస్, టూరిజం శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ మన రాష్ట్రంలో ఎన్నో మొక్కలు, పక్షులు, జంతువులకు ఆవాసంగా నిలుస్తున్న చిత్తడి నేలలను గుర్తించి వాటి పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాల్సి ఉందని మంత్రి సూచించారు. ఒక్కొక్క శాఖ నుంచి నోడల్ అధికారి ఈ వివరాలను చిత్తడి నేతల గుర్తింపుకు సంబంధించిన మార్గదర్శకాలతో పాటు క్షేత్ర స్థాయిలో పర్యటించి చిత్తడి నేలలను గుర్తిస్తుందని స్పష్టం చేశారు. తద్వారా చిత్తడి నేలలుగా గుర్తించిన వాటిని సంరక్షించేందుకు ప్రభుత్వం పకడ్బందీ చర్యలు చేపట్టేందుకు అవకాశం కలుగుతుందన్నారు. రాష్ట్రంలో జీవ వైవిధ్యాన్ని పరిరక్షించేందుకు చిత్తడి నేలల గుర్తింపు వీలు కల్పిస్తుందని తెలిపారు. రామ్‌సర్ ఒప్పందంలోని ప్రమాణాలకు అనుగుణంగా దేశంలో 75 సైట్లు ఉండగా, తెలగాణలో ఒక్క సైట్‌నూ గుర్తించకపోవడం విచారించాల్సిన విషయమనీ, గత ప్రభుత్వం ఈ దిశగా చర్యలు చేపట్టకపోవడం శోచనీయమని ఈ సందర్భంగా మంత్రి సురేఖ పేర్కొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో అందరికి సంక్షేమం, సామాజిక న్యాయం

## మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతరావు

**హైదరాబాద్, జనవరి 31,ప్రభాతవార్త:** కాంగ్రెస్‌పాలనలోనే అణగారిని వర్గాలకు సంక్షేమపథకాలు సామాజిక న్యాయం లభిస్తుందని పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు తెలంగాణలో గెలిపించాలని మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతారావు అన్నారు. ఇందిరాభవన్‌లో బుధవారం హైదరాబాద్ లోక్‌సభ సెగ్మెంట్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు.హైదరాబాద్ జిల్లా అధ్యక్షురాలు తైసిన్ సుల్తానా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మొగిలి సునితరావు మాట్లాడుతూ కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను మహిళలకు తెలియజేయాలని ఆమె కోరారు. ఉమెన్ మెనిఫెస్టో ప్రత్యేకంగా కాంగ్రెస్ పెడుతున్నదని ఆమె అన్నారు. పార్లమెంట్ పరిధిలోని వార్డుకమిటిలుల అన్ని మహిళా కమిటీ పూర్తి చేయాలని అన్నారు.ఈ సమావేశంలో ఎమ్మెల్యేలుగా పోటీచేసిన ఉస్మాన్, హర్షద్, నీలంపద్మ పాల్గొన్నారు.

# బీసీ గురుకుల ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

## బిసిసంక్షేమ శాఖ మంత్రికి పీఆర్‌టీయూ టీఎస్ విజ్ఞప్తి

**హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని బీసీ గురుకులాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని పీఆర్‌టీయూ టీఎస్ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కి విన్నవించారు. బీసీ గురుకులాలకు సంబంధించి పనివేళలను మార్చాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్ రెడ్డి, పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్ రావు, పీఆర్‌జీటీఏ నాయకులు దిలీప్‌రెడ్డి, ఉప్పు అశోక్ తదితరులు బుధవారం మంత్రిని కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పీఆర్‌టీటీఏ రూపొందించిన 2024క్యాలెండర్‌ను మంత్రి ఆవిష్కరించారు. బీసీ గురుకుల ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేలా చూడాలన్నారు. బీసీ గురుకులాల పనివేళలను మార్చాలని కోరారు. జీవో 317 ద్వారా తలెత్తిన సమస్యలను పరిష్కరిస్తూ వచ్చే వేసవి సెలవుల్లో పదోన్నతులు కల్పించాలని కోరారు. బీసీ గురుకుల ఉపాధ్యాయులకు టీఎస్‌జీఎల్ఐ అమలు పరచాలని, రెండవ శనివారం సెలవు ప్రకటించాలని మరియు 010ద్వారా వేతనాలను అందించాలని కోరారు. పీఆర్‌టీయూ టీఎస్ నాయకులు తమ దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని మంత్రి స్పష్టమైన హామీ ఇచ్చినట్టు శ్రీపాల్ తెలిపారు.

# కోదండరామ్, అమీర్ అలీఖాన్‌ల ఎమ్మెల్సీల నియామకానికి ఆటంకం కలిగించడం సరైంది కాదు: సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని

**హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త:** గవర్నర్ కోటాలో నామినేటెడ్ ఎమ్మెల్సీలుగా ప్రొఫెసర్ కోదండరామ్, జర్నలిస్టు మీర్ అమీర్ అలీ ఖాన్‌ల నియామకంపై బీఆర్ఎస్ ఆటంకాలు సృష్టించడాన్ని తెలంగాణ సమాజం హర్షించబోదని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. తెలంగాణ ఉద్యమంలో జేఏసీ సారథిగా ఉంటూ, సకల జనులను ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో మమేకం చేసిన కోదండరామ్‌ను ఎంఎల్‌సీ కాకుండా అడ్డుకోవడం సరైంది కాదన్నారు. సీనియర్ జర్నలిస్టు అమీర్ అలీఖాన్ నియామకం విషయంలో కూడా అలా వ్యవహరించడం సమర్థనీయం కాదన్నారు. తక్షణమే హైకోర్టులో బీఆర్ఎస్ నేతలు తమ కేసును ఉపసంహరించుకొని, నామినేటెడ్ ఎమ్మెల్సీ నియామకానికి సహకరించడం ద్వారా నిర్మాణాత్మక ప్రతిపక్షంగా తన పాత్ర పోషించాలని కూనంనేని బీఆర్ఎస్ నేతలకు సూచించారు.

# ఫిబ్రవరి 16న దేశ వ్యాప్త సమ్మెలో అంగన్వాడీలు

**హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త:** కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా, అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ దేశ వ్యాప్తంగా ఫిబ్రవరి 16వ తేదీన కార్మిక సంఘాలు సమ్మెకు పిలుపునిచ్చాయి. దీంతో ఈ సమ్మెలో తెలంగాణలోని అంగన్వాడీ ఉద్యోగులు పాల్గొనాలని నిర్ణయించారు. ఈ మేరకు దీనికి సంబంధించి జిల్లాల వారీగా అంగన్వాడీ ఉద్యోగులు సంబంధిత అధికారులకు సమ్మె నోటీసులు ఇస్తున్నారు. ఫిబవరి 16వ తేదీన జరుగుతున్న ఒక్క రోజు సమ్మెలో తాము కూడా పాల్గొంటున్నామని మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ నేతృత్వంలోని సమీకృత శిశు అభివృద్ధి పథకం (ఐసీడీఎస్) అధికారులకు అంగన్వాడీ ఉద్యోగులు నోటీసులు ఇస్తున్నారు. అంగన్వాడీ ఉద్యోగుల సర్వీసు క్రమబద్ధీకరణ, వేతనాలు పెంపుదల, ప్రావిడెంట్ ఫండ్, ఉద్యోగ భద్రత తదతర సమస్యలను పరిష్కరించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నారు.

# ఏడులక్షల హోటల్ బిల్లు ఎగ్గొట్టిన ఎపి మహిళ

**హోటల్ సిబ్బంది ఫిర్యాదుతో కేసు నమోదు**



**న్యూఢిల్లీ, జనవరి 31:** ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఒక మహిళను ఆరులక్షల హోటల్ బిల్లు ఎగవేసినందుకుగాను పోలీసులు అరెస్టుచేసారు. ఏరోసిటీలోని ఒక లగ్జరీ హోటల్‌లో 15రోజుల బసచేసిన ఆమె హోటల్ బిల్లు ఆరులక్షలు చేరింది. అయితే ఆమె బానయంకు ఖాతాలో కేవలం 41 రూపాయలు మాత్రమే ఉంది. హోటల్ సిబ్బంది కేసు దాఖలుచేయడంతో ఈ వ్యవహారం బయటకు వచ్చినది. ఎయిర్‌పోర్టుకు సమీపంలోని పుల్‌మ్యాన్ హోటల్‌లో రూస్సీ రాణి సామ్యూల్ అనే మహిళ బసచేసింది. ఆమె తప్పుడు గుర్తింపు కార్డును చూపించిందని, అంతేకాకుండా ఆమె వ్యవహారశైలి అనుమానాస్పదంగా తోచిందని అన్నారు. అంతేకాకుండా సుదీర్ఘకాలం హోటల్‌లో బసచేయడం పట్ల ఆమె ఎందుకు ఉన్నట్లు అన్నది స్పష్టం కాలేదు. ఆమె ఆర్థిక స్థితిగతులను వెల్లడించకపోగా ఆమె బ్యాంకుఖాతాల వివరాలను కూడా ఇవ్వకుండా పోలీసులను తికమకపెట్టింది. తనంతతాను ఒక డాక్టర్‌ను అని ఆమెభర్త కూడా వైద్యవృత్తిలోనే ఉన్నారని, ప్రస్తుతం న్యూయార్క్‌లో ఉన్నారని వెల్లడించింది. ఈ వివరాలను కూడా పోలీసులు పరిశీలనచేస్తున్నారు. అయితే ఈ మహిళ హోటల్‌లో 2,11,708 రూపాయల విలువైన సేవలను అందుకున్నారని, ఐసిఐసిఐబ్యాంకు యుపిఐ యాప్‌ద్వారా లావాదేవీలుచేసిందని, చెల్లింపులు మాత్రం తమ బ్యాంకు ఖాతాకు క్రెకెట్‌కాలేదని వారు తెలిపారు. ఢిల్లీపోలీసులు ఆమెను అరెస్టుచేసారు. ఐపిసి సెక్షన్ 419, 468, 471 కింద కేసునమోదుచేసి ఆమెను అరెస్టుచేసినట్లు ఢిల్లీపోలీసులు తెలిపారు.

# రాజన్న ఆలయ అభివృద్ధికి 20 కోట్లు

## ఆలయ అభివృద్ధిపై ముఖ్యమంత్రి సమీక్ష



**వేములవాడ, ప్రభాతవార్త:** దక్షిణ కాశీగా పేరుగాంచిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి 20 కోట్ల నిధులు విడుదల చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను బుధవారం ఆదేశించారు. వేములవాడ ఎమ్మెల్యేగా గెలిచిన ఆది శ్రీను రెండు నెలలు గడవక ముందే రాజన్న ఆలయ అభివృద్ధిపై ముఖ్యమంత్రి స్థాయిలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి సంబంధించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌పై విటిడిఎ వైస్ చైర్మన్ అనురాగ్ జయంతి ముఖ్యమంత్రికి వివరించారు. ముఖ్యమంత్రి, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిఎస్ శాంతికుమారి, విటిడిఎ, హెచ్‌ఎండిఎ అధికారులు, ఆలయ ఈవో, ఇతర అధికారులతో బుధవారం రాజన్న ఆలయ అభివృద్ధిపై దాదాపు రెండు గంటలకు పైగా ముఖ్యమంత్రి సమీక్షించారు. ముఖ్యమంత్రిని ఒప్పించి, రాజన్న ఆలయ అభివృద్ధికి 20 కోట్ల నిధులు విడుదలకు కృషి చేసిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు వేములవాడ నియోజక వర్గ ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతూ, హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అధికారులను ఆలయ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని ఆదేశించారు. హెచ్‌ఎండిఎ సాఫ్ట్ లోన్ నిధుల ద్వారా జరుగుతున్న బద్ది పోచమ్మ ఆలయ అభివృద్ధి, శివార్చన మండప నిర్మాణం, గుడి చెరువు సుందరీకరణ, నటరాజ విగ్రహ ఏర్పాటు, పార్కు నిర్మాణ పనులు వేగం పెంచాలని అన్నారు. బద్ది పోచమ్మ ఆలయ అభివృద్ధితోపాటు పార్కింగ్ స్థలాల్లో టూరిజం శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న పనుల్లో వేగం పెంచి సకాలంలో పూర్తి చేయాలని సూచించారు.

# ఎసిబి కస్టడీకి శివబాలకృష్ణ

## న్యాయవాది సమక్షంలో ముగిసిన మొదటి రోజు విచారణ

**హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త:** అక్రమాస్తుల కేసులో అరెస్టయిన హెచ్ ఎండిఎ మాజీ అధికారి శివబాలకృష్ణను ఎనిమిది రోజుల కస్టడీలో భాగంగా ఎసిబి అధికారులు బుధవారం నాడు చంచల్‌గూడ జైలు నుంచి అదుపులోకి తీసుకుని న్యాయవాది సమక్షంలో ఆరు గంటలకు పైగా విచారించారు. బంజారాహిల్స్‌లోని ఎసిబి ప్రధాన కార్యాలయంలో జరిగిన ఈ విచారణ ఎసిబి జా యింట్ డైరెక్టర్ సుధీంద్ర నేతృత్వంలో జరిగింది. శివబాలకృష్ణపై థర్డ్ డిగ్రీ ప్రయోగించరాదని ఎసిబి కోర్టు ఆదేశించడంతో నిందితుడికి ముందుగానే ఉస్మానియా ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించారు. మొదటి రోజు విచారణలో శివ బాలకృష్ణ వద్ద పట్టుబడ్డ భూ దస్త్రాలు, లెక్కకు మించి వున్న నగదు, నగల గురించి ఎసిబి అధికారులు ప్రశ్నల వర్షం కురిపించారని తెలిసింది. దీంతో పాటు హెచ్ఎండిఎ. రెరా విభాగాలలో అతను మంజూరు చేసిన ఫైళ్లలో అనుమానాస్పదంగా వున్న ఫైళ్ల గురించి ఎసిబి అధికారులు ఆరా తీశారని తెలిసింది. శివబాలకృష్ణపై కొందరు చేసిన ఫిర్యాదుల గురించి కూడా ఎసి బి అధికారులు అతన్ని ప్రశ్నించినట్లు సమాచారం. అయితే ఎసిబి అధికారుల ప్రశ్నలలో చాలా వాటికి శివబాలకృష్ణ సరైన సమాధానాలు ఇవ్వలేదని సమాచారం. మొదటి రోజు విచారణకు సంబంధించిన వివరాలపై ఎసిబి అధికారులు నివేదిక తయారు చేశారు. మొదటి రోజు విచారణ ముగియడంతో రెండవ రోజు విచారణకు ఎసిబి అధికారులు ఏర్పాట్లు చేపట్టారు.

# విద్యుత్ సంస్థల్లో సమ్మె నిషేధం

**హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని విద్యుత్ సంస్థల్లో సమ్మె చేయడాన్ని తెలంగాణ ప్రభుత్వం నిషేధం విధించింది. ఈ నిషేధం 6 నెలల పాటు అమల్లో ఉంటుంది. ఈ మేరకు దీనికి సంబంధించి ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసింది. అత్యవసర సర్వీసుల కింద విద్యుత్ ఉత్పత్తి సంస్థ (జెన్కో), పంపిణీ సంస్థలలో (డిస్కంలు) సమ్మె చేయడంపై కఠిన వైఖరి అవలంబించనుంది. సమ్మెలు చేసినట్లయితే ఎస్మా చట్టం కింద తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించింది.

# ఆర్టీఐ కమిషనర్లపై సందిగ్ధంలో సర్కార్

## 30తో ముగిసిన హైకోర్టు గడువు

**హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త:** సమాచార హక్కుచట్టం (ఆర్టీఐ) చీఫ్ కమిషనర్, కమిషనర్ల నియామకంపై తెలంగాణ సర్కార్ సందిగ్ధాన్ని ఎదుర్కొంటోంది. ఆర్టీఐ కమిషనర్ల ఖాళీలను భర్తీ చేసే విషయమై హైకోర్టు ఇచ్చిన గడువు ఈ నెల 30తో ముగిసింది. అయినా ఇప్పటి వరకూ కమిషనర్ల నియామకంపై ప్రభుత్వం ఎటూ తేల్చుకోలేకపోతోంది. హైకోర్టు ఆదేశాల మేరకు శాసనసభ ఎన్నికలకు ముందు అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రధాన సమాచార కమిషనర్, కమిషనర్ల నియామకాలను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ జారీ చేసింది. ఈపదవుల కోసం దాదాపు 300కు పైగా దరఖాస్తులు వచ్చినట్లు సమాచారం. ఈ ప్రక్రియ పూర్తి కాకుండానే శాసనసభ ఎన్నికలు నోటిఫికేషన్ రావడంతో కమిషనర్ల నియమకం నిలిచిపోయింది. అయితే పాతనోటిఫికేషన్ ప్రకారం భర్తీచేయాలా లేక, తాజాగా మరో నోటిఫికేషన్ ఇచ్చి నియామకాలు జరపాలా అనేది ప్రభుత్వంముందు ఉన్నప్రశ్నగా తయా రైంది. ఈనేపథ్యంలో న్యాయనిపుణుల సలహా ప్రకారం ముందుకు వెళ్లాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది.



తెలంగాణ చరిత్ర బృందంతో కలిసి చిత్రాలను ప్రదర్శిస్తున్న రవీందర్‌రెడ్డి

# తెలంగాణలో అద్భుతమైన రాతిచిత్రాల సంపద

## గట్టు సింగారం అడవిలో సీతమ్మలొద్ది వెలుగులోకి తెచ్చిన ఫోటో జర్నలిస్టు

**హైదరాబాద్, జనవరి 31,ప్రభాతవార్త:** తెలంగాణలో అద్భుతమైన రాతిచిత్రాల సంపద వెలుగులోకి వచ్చింది. పెద్దపల్లి జిల్లాలోని గట్టుసింగారం గ్రామానికి అనుకుని ఉన్న సీతమ్మలొద్ది ఇందుకు నెలవుతుగా మారింది. దట్టమైన అడవిలో పశ్చిమ దిక్కు ముఖంగా 50అడుగుల ఎత్తు, ఎయ్యి అడుగుల వెడల్పు ఉన్న పడిగె రాయి ఇసుకరాతి గుహను తాను గుర్తించినట్లు ప్రముఖ ఫోటో జర్నలిస్టు దుగ్గెంపూడి రవీందర్‌రెడ్డి తెలిపారు. ఈమేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాను గుర్తించిన గుహలో ఎరుపు, తెలుపు, పసుపు రంగులతో వేసిన పురాతన స్త్రీ పురుషుల సామూహిక, నృత్యప్రదర్శనులలు చిత్రాలు, జంతుబొమ్మలు, మానవ పాదాల చిత్రాలు ఉన్నాయని తెలిపారు. ఈనేపథ్యంలో కొత్త తెలంగాణ చరిత్ర బృందం కన్వీనర్ రామోజు హరగోపాల్, రాతి చిత్రాల నిపుణులు న్యూమిస్మాటిక్ట్ డా.బండి మురళీధర్‌రెడ్డిని అక్కడికి తీసుకెళ్లి పరిశీలించగా ..మధ్యరాతి యుగం (12వేల సంవత్సరాల నుంచి ),తొలి చారిత్రక యుగం (ఒకటి నుంచి 6వ శతాబ్దం వరకు )తీర్చిదిద్దిన రాతి చిత్రాలను వారు నిర్ధారించినట్లు తెలిపారు. శాతవాహన కాలపు శాసనాలు, విష్ణుకుండినుల కాలం శాసనాలు దొరకడం ద్వారా తొలిచారిత్రక యుగానికి సంబంధించినవిగా తేలిందన్నారు. శాతవాహన హకుసిరి శాసనాలు తెలంగాణ చరిత్రను తిరగరాసే ఆధారలుగా ఆయన అభివర్ణించారు.

# 84శాతం ఉన్న నిరుపేదలే లక్ష్యంగా పాలసీలు

## ప్రైవేటు విద్యాసంస్థల ఫీజుల నియంత్రణకు చట్టం

## మండలానికో ఇంటర్నేషనల్ స్కూల్

## విద్యాశాఖ బడ్జెట్ ప్రతిపాదనలపై సమీక్షలో డిప్యూటీ సీఎం భట్టి

**హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త :** ఇందిరమ్మ రాజ్య స్థాపనలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. రాష్ట్రంలో 84శాతం ఉన్న నిరుపేదలను దృష్టిలో పెట్టుకొని పాలసీలు రూపొందించాలని ఆయన ఆదేశించారు. కనీస వసతులు లేని విద్యా సంస్థలు ఫీజులు ఎక్కువగా వసూలు చేస్తున్నాయని వాటిని నియంత్రించాలని ఆదేశించారు. పాఠశాలనుంచి యూనివర్సిటీల వరకు ఫీజుల నియంత్రణకు ముసాయిదా సిద్ధం చేయాలని, బలమైన చట్టం తెచ్చేందుకు ప్రభుత్వం పరిశీలన చేస్తోందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ క్లాస్ రూముల ఏర్పాటుకు టెండర్లు వచ్చి ఆరు నెలలైనా ఎందుకు ఏర్పాటు చేయలేదని మండిపడ్డారు. బుధవారం బడ్జెట్ సమీక్షలో భాగంగా విద్యా శాఖ రూపొందించిన ప్రతిపాదనలపై చర్చించారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి బడ్జెట్ ప్రతిపాదనలను చర్చించిన ఆయన విద్యాశాఖలో అమలవుతున్న పథకాలు, విద్యావ్యవస్థ నిర్వహణ గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ద్వారా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజలకిచ్చిన ఆరు గ్యారెంటీలను అమలులో భాగంగా ప్రతీ మండల కేంద్రంలో ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటుకు కృషి చేస్తున్నామన్నారు. ఇందుకు భూములు గుర్తించాలని ఆదేశించినట్లు తెలిపారు. విద్యాబోధన, వసతులు కల్పనపై అధికారులను అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ యూనివర్సిటీలలో ఉపాధి కోర్సులను తీసుకురావాలన్నారు. ప్రంచీకరణ నేపథ్యంలో యూనివర్సిటీల కోర్సులపై అధ్యయనం చేసి మార్పులు చేయాలన్నారు. ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాల్లో యూనివర్సిటీల ఏర్పాటుకు ప్రతిపాదనలు రూపొందించాలన్నారు. అనుమతులు లేకుండా ప్రయివేటు యూనివర్సిటీలు కొన్ని విద్యార్థులకు అడ్మిషన్లు ఇచ్చిన తీరుపై ఆగ్రహం వ్యకనతం చేసిన ఆయన వాటిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఇంటర్‌మీడియేట్ బోర్డు మార్గదర్శకాల మేరకు విద్యా సంస్థల నిర్వహణ ఉండేలా అధికారులు పర్యవేక్షించాలన్నారు. తనిఖీలు చేసి నివేదిక ఇవ్వాలని సూచించారు. అధికారుల ఉదాసీనతను ఉపేక్షించేదిలేదని హెచ్చరించారు.

విద్యా సంస్థల్లో సోలార్ విద్యుత్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. బాసర ట్రిపుల్ ఐటీ నిర్వహణపై ఆరా తీశారు. విద్యార్థుల తల్లిదండ్రుల అసంతృప్తికి కారణాలు ఏమిటని అడిగి తెలుసుకున్నారు. ఈ సమీక్షా సమావేశంలో ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం, కమిషనర్ దేవసేన, ఆర్థిక శాఖ కార్యదర్శి హరిత, డిప్యూటీ సెక్రటరీ కృష్ణభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు వందల రెట్లు పెరిగిన కాళేశ్వరం ఖర్చు

## వడ్డీభారం రూ.8,191నుంచి 15వేల కోట్లకు పెరిగింది

## విద్యుత్ వ్యయం 4148 కోట్లనుంచి 9400కోట్లకు పెరిగింది

## ఆర్థికంగా లాభదాయకం కాని కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రభుత్వానికి కాగ్ నివేదిక

**హైదరాబాద్,జనవరి 31,ప్రభాతవార్త:** కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ఆర్థికంగా లాభదాయకం కాదని ఒక వేళ 2024-25 ఆర్థిక సంవత్సరం మేడిగడ్డ మరమ్మతులు పూర్తిచేసినా దాని అప్పుకిస్తీ,వడ్డీ, నిర్వహణ ఖర్చుల కింద 25,109,41కోట్లు వ్యయం చేయాల్సి వుంటుందని కాగ్ నివేదిక పేర్కొంది. కాగ్ నివేదిక ప్రకారం కాళేశ్వరం రిడిజైన్ ఖర్చులు నాలుగు వందల శాతం పెరిగింది ప్రారంభంలో ప్రాజెక్టు వడ్డీ భారం ప్రాజెక్టు వ్యయంలో పదిశాతం రూ.8191 కోట్లుగా అంచనా వేశారని అయితే ఖర్చులు విపరీతంగా పెరగడంతో ప్రస్తుతం రూ.15000 కోట్లకు పెరిగిందని నివేదిక వెల్లడించింది. కాళేశ్వరం ఇరిగేషన్ కార్పొరేషన్ లిమిటెడ్ అత్యధిక వడ్డీకి తక్షణ అవసరాల కోసం 539.56 కోట్లరూపాయలు రుణంగా తీసుకొందని దీనివల్ల అత్యధికంగా రూ.8.51 కోట్ల రూపాయలు తప్పించుకోలేని భారం రాష్ట్రప్రజల మెడకు పడింది. ప్రపంచంలోనే భారీ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ను గోదావరి నదిపై కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు భూపాలపల్లి జిల్లాలో నిర్మించారు. కాళేశ్వరం విద్యుత్ వ్యయం 4,148 కోట్లు అని అంచనా వేయగా, వాస్తవానికి విద్యుత్ వ్యయం 9,400 కోట్లకు పెరిగింది. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రత్యామ్నయ మార్గాలను గుర్తించకుండా రీ ఇంజనీరింగ్ చేయడంతో ప్రాజెక్టు వ్యయం81000కోట్లకు పెరిగిందని కాగ్ పేర్కొంది. ప్రాణహిత చేవెళ్ళ సుజల స్రవంతి డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రతిపాదించిన ప్రాజెక్టు 16.4లక్షల ఎకరాలకు సాగునీరు ఇచ్చేదని అయితేదానితో పోల్చితే కొత్త ప్రాజెక్టు 24.96లక్షలకు నీరు అందించే అవకాశం ఉండేదని ఐతే దాని ఖర్చు 1.2 లక్షల కోట్లు మించిఉందని అని ఆయన అన్నారు. కాళేశ్వరంపై కంట్రోల్ అండ్ ఆడిట్ జనరల్ రాష్ట్రానికి నివేదిక అందించింది.

శాసనసభలో, మండలిలో ప్రవేశపెట్టేందుకు వీలుగా నివేదిక ఇచ్చినట్లు కాగ్ పేర్కొంది.కాళేశ్వరం ప్రాజెక్టు ప్రణాళిక,పనులు, అంచనావ్యయం, అనుమ తులు, ఆర్థికవనరులు, సమీకరణ, కాగ్ ఆడిట్ నివేదిక అభ్యంతరాలు లేవనెత్తింది.కాళేశ్వరం పనులు పురోగతి, అంచనా వ్యయాలు, డిజైన్ భూసేకరణ, టెండరింగ్ విధానం పై పూర్తిగా ఆడిట్ చేశారు. ప్రాజెక్టుపై కాగ్ చ్చిన నివేదిక శాసనసభ,మండలిలో ప్రభుత్వం నివేదించనుంది. కాగ్ బుధవారం తన నివేదికను తెలంగాణ ప్రభుత్వంకు అందజేసింది.

# వారంలో గ్రూప్-1కి అనుబంధ నోటిఫికేషన్ జారీ!

## అదనంగా 100 పోస్టులు చేరిక, మొత్తం 600 పోస్టులు

## ఈసారైనా పకడ్బందీగా నిర్వహించాలంటున్న నిరుద్యోగులు

**హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో గ్రూప్-1 ఉద్యోగాలు మరో 100 పెరగనున్నాయి. ఇందుకు సంబంధించి ఇప్పటికే జారీ చేసిన గ్రూప్-1 నోటిఫికేషన్‌కి అనుబంధ నోటిఫికేషన్‌ను మరో వారం రోజుల్లో జారీ చేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో మార్చి 23, 2022 నాటికి ఖాళీగా ఉన్న గ్రూప్-1 పోస్టుల వివరాలను ఇవ్వాలని కోరుతూ ఆర్థిక ప్రత్యేక ప్రధాన కార్యదర్శి.. అన్ని శాఖల హెచ్‌వోడీలను కోరారు. ఖాళీల వివరాలు బుధవారం సాయంత్రం లోగా ఇవ్వాలని లేఖలో పేర్కొన్నారు. వివిధ శాఖల నుంచి వచ్చిన సమాచారం మేరకు సుమారు 90 నుంచి 100 వరకు పోస్టులు ఉన్నట్టు తెలుస్తోంది. అయితే రాష్ట్రంలో 503 గ్రూప్-1 పోస్టుల భర్తీ కోసం గతంలోనే టీఎస్‌పీఎస్సీ నోటిఫికేషన్‌ను జారీ చేసింది. అనంతరం గత ఏడాది జనవరిలో ఒకసారి.. తరువాత జూన్‌లో మరోసారి గ్రూప్-1కి సంబంధించిన ప్రిలిమ్స్ పరీక్షలను నిర్వహించారు. పరీక్షలకు సంబంధించి మెయిన్స్ పరీక్షలు జరగాల్సి ఉంది. అయతే గత ఏడాది జనవరిలో జరిగిన గ్రూప్-1 ప్రిలిమ్స్ ప్రశ్నాపత్రం లీకైనట్టు తెలియడంతో రద్దు చేసి.. జూన్‌లో మరోసారి నిర్వహించారు. రెండోసారి నిర్వహించిన సమయంలో అభ్యర్థుల నుంచి బయోమెట్రిక్ అటెండెన్స్ తీసుకోకుండానే పరీక్షలకు అనుమతించారని కొందరు అభ్యర్థులు కోర్టును ఆశ్రయించడంతో.. రెండోసారి నిర్వహించిన ప్రిలిమ్స్ పరీక్షను కూడా రద్దు చేయాలని కోర్టు ఆదేశించింది. దీంతో రెండు సార్లు గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షలను రాయాల్సి వచ్చింది. ఇప్పుడు అదనంగా మరో సుమారు 100 పోస్టులను జత చేసి గత గ్రూప్-1 నోటిఫికేషన్‌కి అనుబంధ నోటిఫికేషన్‌ను జారీ చేయించడానికి ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. పూర్తి వివరాలు వచ్చిన తరువాత ఆ వివరాలను టీఎస్‌పీఎస్సీకి పంపించనున్నారు. అదనంగా జతచేయనున్న పోస్టులతో కలిపి టీఎస్‌పీఎస్సీ అనుబంధ నోటిఫికేషన్‌ను జారీ చేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. గతంలో జారీ చేసిన 503 పోస్టులతోపాటు మరో 100తో కలిపి సుమారు 600 పోస్టులకు గ్రూప్-1 అనుబంధ నోటిఫికేషన్‌ను జారీ చేయనున్నట్టు తెలుస్తోంది. అనుబంధ నోటిఫికేషన్ జారీ చేస్తే గతంలో దరఖాస్తు చేయని వారు ఈ సారి దరఖాస్తు చేసుకోవడానికి కూడా అవకాశం కల్పించనున్నట్టు తెలుస్తోంది.

**ఈసారైనా పకడ్బందీగా నిర్వహించాలంటున్న నిరుద్యోగులు:** ఇప్పటికే రెండు సార్లు గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను రాసిన నిరుద్యోగులు టీఎస్‌పీఎస్సీ తీరుతో తీవ్ర నిరాశతో ఉన్నారు. ఈసారైనా పరీక్షలను పకడ్బందీగా ప్రశ్నాపత్రాలు లేకు కాకుండా నిర్వహించాలని నిరుద్యోగులు కోరుతున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 సంవత్సరాలు పూర్తవుతున్న ఒక్క గ్రూప్-1 పరీక్ష కూడా జరగలేదు.

గ్రూప్-1 పరీక్షకు లక్షలాది మంది నిరుద్యోగులు దరఖాస్తు చేసుకున్నారు. లక్షలాది మంది నిరుద్యోగులు గ్రూప్-1 లాంటి ప్రాధాన్యత ఉన్న పరీక్షల కోసం అన్నింటిని పక్కనబెట్టి.. కొందరైతే ప్రభుత్వ ఉద్యోగాలకు లాంగ్ లీవ్‌పెట్టి మరీ ప్రిపేర్ అవుతుంటారు. కాబట్టి ఈసారి నిర్వహించే పరీక్షను పకడ్బందీగా ఎటువంటి ఇబ్బందులు జరగకుండా నిర్వహించాలని నిరుద్యోగులు కోరుతున్నారు.

# ‘భారత్‌కు మొయిజ్జు’ క్షమాపణలు చెప్పాలి’:

## మాల్దీవుల విపక్షం డిమాండ్

**న్యూఢిల్లీ, జనవరి 31:** భారత్-మాల్దీవుల మధ్య దౌత్యపరమైన విభేదాల వేళ, అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జుపై విపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. భారత ప్రధాని నరేంద్రమోదీ, ఆ దేశ ప్రజలకు ఆయన క్షమాపణలు చెప్పాలని విపక్ష నేత ఖాసీం ఇబ్రహీం డిమాండ్ చేశారు. చైనాకు అనుకూలంగా వ్యవహరిస్తున్న తమ అధ్యక్షుడిపై అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టేందుకు విపక్షాలు సిద్ధమవుతున్నాయి. ఈ తరుణంలో తాజా డిమాండ్ వచ్చింది. పొరుగు దేశంతో సంబంధాలు ప్రభావితం అయ్యే విధంగా మాట్లాడకూడదని ఖాసీం అన్నారు. చైనా పర్యటన అనంతరం చేసిన వ్యాఖ్యలపైనా ముయిజ్జు భారత ప్రభుత్వానికి, ఆ దేశ ప్రధానికి అధికారికంగా క్షమాపణలు చెప్పాలని కోరారు. ఇప్పటికే అధ్యక్షుడి విధానాలను విపక్షాలు వ్యతిరేకిస్తున్న విషయం విదితమే. ఆయన ఎంపిక చేసిన మంత్రి మండలిని ఆమోదించేందుకు ఆదివారం సమావేశమైన పార్లమెంటు, అధికార, విపక్ష ఎంపీల తోపులాటలు, ముష్టిఘాతాలతో అట్టుడికిన సంగతి విదితమే. దీంతో ఓటింగ్ జరగకుండానే సభ ముగిసింది. సోమవారం సమావేశమైన పార్లమెంటు, ముగ్గురు మంత్రులకు వ్యతిరేకంగా ఓటు వేసింది. మాల్దీవుల రాజ్యాంగం ప్రకారం ఇక ఆ మంత్రిత్వ పదవులు పోయినట్లే. అదే సమయంలో ముయిజుపైనా అభిశంసన పెట్టేందుకు అవసరమైన సంతకాలను విపక్షాలు సేకరించాయి. లక్షద్వీప్‌లో భారత ప్రధాని నరేంద్ర మోడీ పర్యటనలపై మాల్దీవుల మంత్రులు ముగ్గురు ఇటీవల విమర్శలు చేయడంతో వివాదం ముదిరింది.

# మున్సిపల్ చైర్మన్ల అవిశ్వాస తీర్మానాలపై జోక్యం చేసుకోం: హైకోర్టు

**హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని మున్సిపల్ చైర్మన్‌లపై పెడుతున్న అవిశ్వాస తీర్మానాలకు సంబంధించి కలెక్టర్లు జారీ చేస్తున్న నోటీసులపై జోక్యం చేసుకునేందుకు ఉన్నత న్యాయస్థానం నిరాకరించింది. అవిశ్వాసాలపై దాఖలైన పిటిషన్లను కొట్టివేసింది. ఈ మేరకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ అనిల్‌కుమార్‌తో కూడిన ధర్మాసనం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పలు మున్సిపాలిటీల చైర్మన్లపై అవిశ్వాస తీర్మానాలు పెట్టేందుకు సంబంధించి జిల్లా కలెక్టర్లు నోటీసులు జారీ చేయడాన్ని సవాల్ చేస్తూ పలువురు మున్సిపల్ చైర్మన్లు దాఖలు చేసిన అప్పీల్ పిటిషన్లను సిజే అలోక్ అరాధే ధర్మాసనం విచారించింది. ఈ సందర్భంగా పిటిషనర్ల తరపు న్యాయవాదులు వాదిస్తూ, మున్సిపల్ చట్టం - 2019 ప్రకారం అవిశ్వాస తీర్మానం ఆమోదించడానికి సరైన విధానం లేదని నివేదించారు.అవిశ్వాస తీర్మానాల తర్వాత చేపట్టాల్సి న చర్యలపై స్పష్టత లేదని అందువల్ల నిబంధనలను రూపొందించేంతవరకు అవిశ్వాసం పెట్టకుండాతగు ఆదేశాలు జారీ చేయాలని అభ్యర్థించారు. వాదనలు విన్న ధర్మాసనం అవిశ్వాస తీర్మానాలపై జోక్యం చేసుకునేందుకు నిరాకరిస్తూ పిటిషన్లను కొట్టివేసింది. ఇదిలా ఉండగా, గతంలో కలెక్టర్ల నోటీసులపై జోక్యం చేసుకునేందుకు సింగిల్ బెంచ్‌లో దాఖలు చేసిన పిటిషన్లను కొట్టివేయడంతో డివిజన్ బెంచ్‌లో చైర్మన్లు అప్పీల్ చేశారు.

# ఇంజినీరింగ్, బిజినెస్ రంగాల్లో సాంకేతిక నిపుణుల తయారీకి కన్సార్టియం కీలకం

## సిఎం రేవంత్‌తో సమావేశమైన బిఎఫ్ఎస్ఐ ప్రతినిధులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి31:** బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇన్సూరెన్స్ కన్సార్టియం ప్రతినిధులు బుధవారం సచివాలయంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డితో సమావేశమయ్యారు. శిక్షణ,నైపుణ్యాల అభివృద్ధి అత్యంత కీలకమని, తమ ప్రభుత్వం వీటికి అత్యంత ప్రాధాన్యమిస్తుందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఇంజనీరింగ్,బిజినెస్ రంగాల్లో సాంకేతిక నిపుణుల తయారీకి కన్సార్టియం కీలక పాత్ర పోషించాలని అన్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరానికి ఐదు వేల మంది ంజినిరింగ్,ఐదు వేల మంది బిజినెస్ గ్రాడ్యుయేట్‌లను తగిన సాంకేతిక శిక్షణను ఇచ్చేందుకు బిఎఫ్సీఐ సహాయ సహకారాలు అందించాలని సిఎం కోరారు. పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా తగిన ప్రోగ్రాంలు,శిక్షణ,సాంకేతిక నైపుణ్యాలు అందించేందుకు బిఎఫ్ఎస్ఐ ప్రత్యేకంగా చొరవ చూపుతోంది. మారుతున్న అవసరాలకు అనుగుణంగా సాంకేతిక,వ్యాపార వాణిజ్య విద్యలో ఉన్న అంతరాలను పరిష్కరిస్తుంది. అందుకు అవసరమైన శిక్షణ కార్యక్రమాలు చేపడుతోంది. బిఎఫ్ఎస్ఐ కన్సార్టియం ప్రతినిధి రమేష్ కాజా ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి అభినందనలు తెలిపారు. ఎంపికైన విద్యార్థులందరినీ నిపుణులుగా తీర్చిదిద్దేందుకు అవసరమైన శిక్షణను అందిస్తామని అన్నారు. త్వరలోనే కన్సార్టియం తరపున అవసరమైన అవగాహన ఒప్పందాలు చేసుకుంటామని చెప్పారు. మంత్రులు శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి,కొండా సురేఖ,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి,సిఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శేషాద్రి,ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం, ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి,బిఎఫ్ఎస్ఐ ప్రతినిధులు రమేష్‌కాజా, మమత మాదిరెడ్డి, రాజేష్‌బాలరాజు, సుబ్బా పెరెపా, రవి తంగిరాల తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కోడ్ కూస్తే ఆర్ఆర్ఆర్‌కు గ్రహణం !?

## కేటాయింపులకే పరిమితమైన నిధులు

## -భూసేకరణ కోసం నిధులు విడుదల చేయని ప్రభుత్వం

## ఎన్‌హెచ్ నెంబర్ ప్రకటించని కేంద్రం

**హైదరాబాద్,జనవరి 31,ప్రభాతవార్త:** లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ ప్రకటిస్తే రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణ ప్రాజెక్టుకు మారో ఆరునెలలు జాప్యం జరిగే అవకాశాలు ఉన్నాయి.తెలంగాణ అభివృద్ధికి ఎంతో కీలకమైన రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణం పనులు నత్తలతో పోటీ పడుతున్నట్లుగా మారింది.ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రీజినల్ రింగ్‌రోడ్‌కు నిధులు కేటాయింపు జరిగినా 61రోజుల్లో ఈ ఆర్థిక సంవత్సరం ముగిసిపోతుండటంతో వాటిని ఖర్చుచేసే విషయంలో అనిశ్చితి నెలకొంది.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం, వివాదాలు కారణంగా రీజినల్ రింగ్ రోడ్‌కు శాపంగా మారింది. జాతీయ రహదారుల సంస్థ రీజినల్ రింగ్ రోడ్ అలైన్‌మెంట్ రైతులు నిరసన వ్యక్తం చేసినా వేగంగా రూపొందించినారు. భూసేకరణ ప్రక్రియ విషయంపై హస్వదృష్టి పెట్టారు. దీనితో ప్రాజెక్టుకు సంబంధించిన గతంలో విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్‌లు చెల్లకుండా పోయే పరిస్థితి దాపురించింది.లోక్‌సభ ఎన్నికలు జరుగుతుండటంతో ఈ ఏడాది ఓటానకౌంట్ బడ్జెట్ కేంద్రంలో ఉంది.కొత్త ప్రభుత్వం ఏర్పాటై బడ్జెట్ సమావేశాలు జరిపే వరకు రీజినల్ రింగ్ రోడ్డు కాగితాలకు మాత్రమే పరిమితం అయ్యే అవకాశాలు ఉన్నాయి.

**భూసేకరణరకు వెయ్యికోట్లైన ఇవ్వండి ఎన్‌హెచ్ అధికారుల వేడుకోలు**

ఆర్‌ఆర్‌ఆర్ భూసేకరణకు కనీసం వెయ్యి కోట్ల రూపాయలు ఇవ్వండని జాతీయ రహదారుల సంస్థ వేడుకున్నా నాటి బిఆర్ఎస్ నేటి కాంగ్రెస్ ప్రభుత్వాలు నిధుల విడులచేయడంలో ఉదాసీనత ప్రదర్శిస్తూనే ఉన్నాయి. కేంద్రప్రభుత్వం దీనితో జాతీయ రహదారి నెంబర్ కేటాయించకుండా కీలకమైన ఈ పనిని పక్కన బెట్టింది. ఆర్‌ఆర్‌ఆర్ ప్రాజెక్టుకు భూసేకరణకోసం రాష్ట్రం తనవంతు సగం వాటాను 2600 కోట్ల రూపాయలు ఇవ్వాలని తాత్కాలిక అంచనాల కు అనుగుణంగా జాతీయ రహదారుల సంస్థ రాష్ట్ర ప్రభుత్వంకు లేఖలు అనేక మార్లు రాసింది.


తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం
పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం
టెండర్ ప్రకటన
పిటి నెం.01/DPRE/NPMAL/2023-24
తేది: 29.01.2024
www.eprocurement.gov.in
DIPR.No. 2580-DPICL/Advt/1/2023-24
తేది: 31.01.2024

The Singareni Collieries Company Limited
(A Government Company)
Regd. Office: KOTHAGUDEM-507101, Telangana.
E-PROCUREMENT TENDER NOTICE
Tenders have been published for the following Services/Material Procurement through e-procurement platform. For details, please visit https://tender.telangana.gov.in or https://www.scclmines.com
NIT/Enquiry No - Description/Subject /Estimated Contract Value- Last date and time.
DIPR.No. 9935-PP/CL/Advt/1/2023-24, Dt: 31.01.2024

## ప్రేమికుడితోనే ఎమీజాక్సన్ వివాహం!

సౌత్‌లో స్టార్‌హీరోయిన్‌గా ఓ వెలుగువెలిగిన బ్రిటన్‌కు చెందిన ఎమీజాక్సన్ తాజాగా ఇంగ్లండ్‌కు చెందిన అపరకుబేరుడు, బిలియనీర్ బిజినెస్ మ్యాగ్నెట్ జార్జ్ పనాయటౌతో ప్రేమలో ఉన్న సంగతి తెలిసిందే. అంతేకాదు అతనితో కలిసి ఓ బిడ్డకు కూడ జన్మనిచ్చింది.. అయితే పెళ్లిచేసుకోవటానికి ఎంత ప్రయత్నించినా వీలుపడలేదు.. ఆ తర్వాత బ్రేకప్, వంటి కథనాలు వైరల్ అయ్యాయి. ఇదిలా ఉండగా తాజాగా తన ప్రియుడుని పెళ్లిచేసుకోవటానికి ఈ భామ సిద్ధమైందని తెలిసింది. సోమవారం ఎడ్ వెస్ట్‌విక్‌తో తన నిశ్చితార్థం జరిగిందని ప్రకటించి అందరినీ ఆశ్చర్యంలో పడేసింది.. సోషల్‌మీడియాతో ఆమెనిశ్చితార్ధానికి సంబంధించిన ఫొటోలువైరల్ అయ్యాయి. ఇంకే ముంది..ఆమె స్నేహితురాళ్లు శ్రుతిహాసన్, కృతిసనోన్, కియారా అద్వానీ, అథియాశెట్టి, ఓర్రి మొదలగు వారు ఈ నూతన జంటకు విషెస్ తెలిపారు. అంతేకాదు హెమీజాక్సన్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో 'హెల్ అవును' అని క్యాప్షన్ పెట్టింది.. ఎడ్ ఒక మోకాలిపై కూర్చొని ఎమీకి ప్రపోజ్ చేయటంతో తను షాక్‌లో ఉన్నట్టు కన్పించింది..ప్రపోజల్ తర్వాత



ఈ జంట ఆనందంగా ఉననన ఫొటోలను కూడ అమ్మడు షేర్ చేసింది.. స్విట్జర్లాండ్‌లో మంచు పర్వతాల మధ్య ఎమీకి ఆమె ప్రియుడు ఎడ్ ప్రపోజ్ చేశాడు.. కాగా కామెంట్ సెక్షన్‌లోకియారా పలు హార్ట్ ఎమోజీలను పోస్ట్‌చేసింది.. కృతిసనోన్ అయితే । ఓమ్... అభినందనల ప్రేమ' అంటూ పోస్ట్‌పెట్టింది..



## ప్రభాస్ మూవీకి థమన్ సంగీతం

'సలార్' మూవీతో బ్లాక్‌బస్టర్ అందుకున్న పాన్ స్టార్ ప్రభాస్ ఇపుడు వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. ప్రస్తుతం నాగ్ అశ్విన్ దర్శకత్వంలోసైన్స్ ఫిక్షన్ డిస్టపియన్ మూవీ 'కల్కి 2898 ఏడీ' చేస్తున్నారు. హాలీవుడ్ రేంజ్‌లో భారీ బడ్జెట్‌తో ఈచిత్రం రూపొందుతోంది.. ఈ ఏడాది మే 9న ప్రేక్షకుల ముందుకు రానుంది.. అంతేకాదు ప్రముఖ దర్శకుడు మారుతి దర్శకత్వంలో 'రాజా సాబ్' అనే మూవీని కూడ ప్రభాస్ చేస్తున్నారు. ఈచిత్రాన్ని పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌లో టీజీ విశ్వప్రసాద్, వివేక్ కూచిబొట్ల నిర్మిస్తు న్నారు. సంక్రాంతి పురస్కరించుకుని ఈ సినిమా టైటిల్‌ను రివీల్ చేసిన సంగతి తెలిసిందే.. అందేకాద విడుదలైన ప్రభాస్ లుక్ పోస్టర్ ఆకట్టుకుంది..మారుతి మాట్లాడుతూ, ముందుగా కల్కి రానుందని, ఆతర్వాత ఈచిత్రం గురించి మాట్లాడుకో వాలన్నా రు. ఈమూవీ తర్వాత రాజా సాబ్ గురించి అప్‌డేట్ వస్తాయని తెలిపారు. ఈ ఏడాది చివర్లోనే రాజాసాబ్ విడుదల అవుతుందనే టాక్ విన్పిస్తోంది. . ఈచిత్రానికి స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ థమన్ సంగీతం అందిస్తున్నారు.



## సామ్.. బ్యాక్ టు వర్క్..

సమంత రూత్ ప్రభు.. 'ఏ మాయ చేశావే' మూవీతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చి..టాప్ హీరోయిన్‌గా కెరీర్‌లో దూసుకుపోతోంది.. తెలుగుతోపాటు దేశ వ్యాప్తంగా పలు భాషల్లో ఈ భామకు అభిమానులున్నారు. ఫ్యామిలీ మాన్ వెబ్ సిరీస్‌తో హిందీలో కూడ అభిమానులను సొంతంచేసుకుంది.. అంతేకాదు నిత్యం వరుస ప్రాజక్టులతో బిజీగా ఉండే ఈ భామ ఇటీవల తన ఆరోగ్య సమస్యల కారణంగా చాలా గ్యాప్ తీసుకుంది. తాజాగా తన అభిమానులకు గుడ్ న్యూస్‌చెప్పింది.. త్వరలో బాలీవుడ్ వెబ్‌సిరీస్‌తో ప్రేక్షకులను పలకరించేందుకు రెడీ అవుతోందఇ.. సిటాడెట్ వెబ్‌సిరీస్ డబ్బింగ్ పనులను స్టార్ చేసింది.. స్టూడియోలో తన పాత్రకు సంబంధించిన డబ్బింగ్ చెబుతున్న ఫొటోలను ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసింది.. అంతేకాదు హిందీ సిరీస్ రషెస్ చూశానని చాలా బాగా వచ్చింది..అంటూ ఓ పోస్ట్ పెట్టింది.. వరుణ్ ధావన్, దర్శకులు రాజ్ డీకేలతో కలిసి దిగదిన ఫొటోలను కూడ షేర్ చేసింది..ఈ ఫొటోలు ఇపుడు వైరల్‌అవుతున్నాయి.. సమంత రీ ఎంట్రీతో ఫ్యాన్స్ ఖుషీ అవుతునాననరు. సిరీస్ కోసంఈగర్లీ వెయిటింగ్ ..అంటూ ఫ్యాన్స్ పోస్టులు పెడుతున్నారు. ఇదిలా ఉండగా ఈ సిరీస్‌కోసం సమంత ప్రత్యేకంగా సిద్ధమైంది.. మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ కూడ తీసుకుంది.. వరుణ్, సామ్ కలిసిచేసే యాక్షన్ సన్నివేశాలు అలరిస్తాయని అంటున్నారు. 1990 నేపథ్యలో ఈసిరీస్ ఉంటుందని, ఎలాంటి డూప్ లేకుండా సమంత తనే యాక్షన్ సీక్వెన్స్‌న పూర్తిచేసినట్టు తెలిసింది. విశేషం ఏంటంటే..హాలీవుడ్‌లో ప్రియాంక చోప్రా లీడ్‌రోల్‌లో చేసిన సిటాడెల్ వెబ్ సిరీస్ ఆధారంగా ఈ ఇండియన్ సిరీస్‌ను తెరకెక్కిస్తున్నారు. పోస్ట్‌ప్రొడక్షన్ పనులుకూడ పూర్తయ్యాయి. ఈ వెబ్‌సిరీస్ అమెజాన్ ప్రైమ్ వీడియో ద్వారా ఓటిటి ప్రేక్షకులకు చేరువకానుంది.



## ఆ ధీమా తోనే..ముందుకు..

అందాల భామ శ్రీలీల.. వరుససినిమాలను చేసుకుంటూ కెరీర్‌ను కొసాగిస్తోంది.. హిట్, ప్లాపులతో సంబంధం లేకుండా వాటిపై అంతగా బెంగ పెట్టుకున్నట్టు అస్సలు కన్పించటం లేదు.. తన పని తనుచేసుకూంటూ వెళ్తోంది.. ప్రతిభకు ప్రతి సినిమాతో మార్కులు పడుతూనే ఉన్నాయి. డ్యాన్సులు, నటన పరంగా మంచి నటిగా పేరుతెచ్చుకుందనే చెప్పాలి.. అదే ధీమాతో తాను ముందుకు వెళ్తున్నట్టు కూడ చెప్పింది. ఇదిలా ఉంటే సోషల్‌మీడియాలో ఎక్కడా తగ్గేదేలే. అన్నట్టు వరుస ఫొటోషూట్లలో అభిమానులను అలరిస్తోందీభామ... తాజాగా బ్లాక్ లెదర్ కోట్‌లో శ్రీలీల ఇచ్చిన ఫొజులు అంతర్జాలంలో సెగలు పుట్టిస్తున్నాయి.



## జక్కన్న ప్రాజెక్టు కోసం...

'గుంటూరు కారం' సక్సెస్ సెలబ్రేషన్స్ జరుపుకుని ఫ్యామిలీతో కలిసి సూపర్‌స్టార్ మహేష్‌బాబు విదేశాలకు వెళ్లినసంగతి తెలిసిందే.. అయితే తదుపరి చిత్రం రాజమౌళితోచేయబోయే సినిమాలో తన క్యారెక్టర్ కోసం ప్రత్యేకంగా కసరత్తు చేస్తున్నారాయన..ఈచిత్రం ఆయన వరల్డ్ అడ్వాంచర్ ట్రావెలర్‌గా ఉండబోతున్నారు.. దీనికోసం ఫారిన్‌ట్రిప్ పెట్టుకున్నారని తెలిసింది.. త్వరలో ఫారిన్ నుంచి మహేష్ ఇండియాకు తిరిగి రాగానే ఒప్పుకున్న మూడుయాడ్స్‌కి సంబంధించిన కమర్షియల్ యాడ్ షూట్‌ను పూర్తిచేయనున్నారని సమాచారం.. ఈ యాడ్ షూటింగ్‌కంప్లీట్ అయిన వెంటనే పూర్తిగా జక్కన్న సినిమాపె ఫోకస్ పెట్టనున్నారు సూపర్‌స్టార్ కాగావ ఐందుగానే తన క్యారెక్టర్‌కు సంబంధించి అవగాహన పెంచుకోవటం, రిహార్సల్స్ కూడ స్టార్ట్‌చేయనున్నారట. ఈసినిమాలో హాలీవుడ్ యాక్టర్‌ను మహేష్‌కు జోడీగా తీసుకోనున్నారని తెలిసింది.. అలాగే దీపికా పదుకొనేని ఒకీలకపాత్ర కోసం సంప్రదింపులు జరుగుతున్నాయని సమాచారం.. అమెజాన్ ఫారెస్ట్ బ్యాక్‌డ్రాప్‌లో ఈ మూవీ కథ నడస్తున్న నేపథ్యంలో హాలీవుడ్‌కు చెందిన చాలా మంది యాక్టర్స్ ఈ చిత్రంలో నటించనున్నారు. త్వరలోరాజమౌళి ఈచిత్రానికి సంబంధించిన అప్‌డేట్స్ ఇవ్వనున్నారని తెలిసింది.



vaartha.com



## బాలయ్య భామ కన్ఫర్మ్

నందమూరి నటసింహం నందమూరి బాలకృష్ణ హీరోగా దర్శకుడు కొల్లి బాబీ తెరకెక్కిస్తున్న సాలిడ్ ప్రాజెక్టు అందరికీ తెలిసిందే.. బాలయ్యకెరీర్‌లో 109వ చిత్రంగా ఈ భారీ యాక్షన్ ప్రాజెక్టును ప్లాన్‌చేస్తున్నారు. ఈసినిమా కోసం ఫ్యాన్స్ చాలా ఆసక్తిగా వెయిట్ చేస్తున్నారు.. ఈచిత్రంలో బాలీవుడ్ భామ, 'వాల్తేరు వీరయ్య'తో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చి మంచి ఫేమ్ అందుకున్న బ్యూటీ ఊర్వశి రౌటేలా కూడ కకన్పించనున్నట్టు టాక్ వచ్చింది. ఇపుడు అది కన్ఫర్మ్ అయ్యింది.. ఊర్వశి ఈ విషయాన్ని తాజాగా కన్ఫర్మ్‌చేసింది.. ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేస్తూ ..ఈచిత్రంలో ఆమె పోలీసు ఆఫీసర్‌గా కన్పించనున్నట్టు చెప్పుకొచ్చింది. తన రోల్ కూడ రివీల్ చేసింది. సో ఈ క్రేజీ ప్రాజెక్టులో ఆమెకు మంచి పాత్రే దక్కిందని అంటున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తున్న ఈచిత్రానికి తమన్ సంగీతం అందిస్తున్నారు.

## పిసి ఎమోషన్స్...

గ్లోబల్ స్టార్ భామ ప్రియాంక చోప్రా, ఆమె భర్త నిక్ జోనాస్ అతని సోదరులు ఇటీవల ఇండియాలో తమ తొలి సంగీత కచేరి ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే.. ముంబై సంగీత కచేరీకి సంబంధించిన వీడియోలు, ఫొటోలు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి.. నిక్ ప్రత్యక్ష ప్రదర్శనలో ఆడియెన్స్ 'జిజు' అని పెద్దపెట్టున నినాదాలు చేస్న్ను వీడియోపై గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా ఇపుడు స్పందించారు.'ముంబయి'కి కృతజ్ఞతలు అంటూ చెప్పుకొచ్చారు. ఎమోషనల్ వీడియో అభిమానుల్లో వైరల్‌గా మారింది.. 'నా హృదయం .ధన్యవాదములు ముంబై.' అంటూ ఆమె హార్ట్ కన్నీటి ఎమోజీలతో షేర్ చేసింది. నిక్ జోనాస్, ఆయన సోదరులు జో , కెవిన్‌లతోకలిసి జనవరి 27న ముంబై లో జరిగిన లోల్లపలూజా కచేరీలో వారి హిట్ పాటల మెడ్లీని ప్రదర్శించారు. ఈ సమయంలో పేక్షకులు వారిని ఉత్సాహపరిచారు. నిక్‌ని జిజు. .అంటూ ఆప్యాయగా పిలవటం అందరి కంటా పడింది.. నిజానికి ఈ స్పందన చూసిన పీసి ఉద్వేగం ఏమాత్ర దాగలేదు. నిక్ దానిపై సరదాగా స్పందించిన తర్వాత పీసీ తన ఇన్‌స్టాగ్రామ్‌లో వీడియోను రీపోస్ట్ చేసి థాంక్స్ చెప్పింది. పీసీ కెరీర్ విషయానికొస్తే తన హాలీవుడ్ ప్రాజెక్టులతోబిజీగా ఉంది.. అమెరికన్ వెబ్ సిరీస్ సిటాడెల్‌లో తన యాక్షన్ ప్యాక్డ్ పెర్ఫామెన్స్‌తో అభిమానుల్లో చర్చనీయాంశంగా మారింది. తదుపరి అమెరికన్ చిత్రం లవ్ ఎగైన్..లో కన్పించింది. ఇపుడామె 'హెడ్స్ ఆఫ్ స్టేట్' షూటింగ్‌లో బిజీగా ఉంది.







## 'ధీర' ప్రీరిలీజ్ ఈవెంట్

లక్ష్ చదలవాడ తాజాగా ధీర అనే సినిమాతో రాబోతున్నారు. ఈమూవీని చదలవాడ బ్రదర్స్ సమర్పణలో శ్రీ తిరుమల తిరుపతి వెంకటేశ్వర బ్యానర్‌పై పద్మాతి చదలవాడ నిర్మించారు.. విక్రాంత్‌శ్రీనివాస్ దర్శకత్వం వహించారు.. ఫిబ్రవరి 2న ఈచిత్రం విడుదలకానుంది.. ఈనేపథ్యంలో ప్రీరిలీజ్ ఈవెంట్‌ను గ్రాండ్‌గా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ప్రముఖ నిర్మాతదిల్‌రాజు, నిర్మాతల చదలవాడ శ్రీనివాసరావు, లక్ష్ చదలవాడ, గోపీచంద్‌మలినేని, త్రినాధ రావు నక్కిన, వైవిఎస్ చౌదరి,తుమ్మల ప్రసన్నకుమార్, బెక్కం వేణుగోపాల్, ప్రసన్నకుమార్, దామోదర్ ప్రసాద్, విజయరామరాజు, అజయ్‌కుమార్, అనిల్, విక్రాంత్ శ్రీనివాస్, నాగు గౌర మాట్లాడారు.



## నాచురల్ స్టార్ దర్శకుల జాబితా పెద్దదే!

నాచురల్ స్టార్ నాని ఇపుడు గ్రేట్ స్టార్ ఎస్టాబ్లిష్ అయ్యే పనిలో ఉన్నారు. వరుసగా సక్సెస్‌లు అందుకుంటూ కెరీర్‌లోదూసుకుపోతున్నారు.. ఏటా రెండేసిసినిమాలు చేస్తూ బిజీగా మారారు.గత ఏడాది ఆయనచేసిన దసరా, హాయ్‌నాన్న సినిమాలు సూపర్‌డూపర్ హిట్ అయ్యాఇ.. ఈ ఏడాది వివేక్ ఆత్రేయ డైరెక్షన్‌లో చేస్తున్న 'సరిపోదా శనివారం' ఆగస్టులో రిలీజ్ కావటానికి రెడీ అవుతోంది. ఇక తదుపరి ప్రాజెక్టులపై నాని ఇంకా పూర్తిక్లారిటీ ఇవ్వలేదు.. అయితే చాలా మంది దర్శకుల పేర్లు లైన్‌లోఉన్నాయని తెలిసింది.. వారిలో ముఖ్యంగా సుజీత్ నానితో తదుపరి చిత్రం చేయటానికి టాప్‌రేసులో ముందున్నారని తెలిసింది.. కాగా ఓజీ మూవీ విడుదల కాగానే నానితో మాఫియా బ్యాక్‌డ్రాప్ స్టోరీ నేపథ్యంలో ఈసినిమా చేయటానికి సుజీత్ రెడీగాఉన్నారని, నిర్మాత కూడ ఫైనల్ అయ్యారని తెలిసింది.. అంతేకాకుండా త్రివిక్రమ్ శ్రీనివాస్ కూడ తన తదుపరి చిత్రం నానితో చేయాలని అనుకుంటున్నారనే టాక్ విన్పి స్తోంది. మంచి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఉండాలని ప్లాన్ చేస్తున్నారని తెలిసింది. కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ కార్తీక్ సుబ్బరాజ్ కూడ నాని కోసం ఒక స్టోరీని సిద్ధం చేశారని తెలిసింది.. నాని డేట్స్ కనుక ఇస్తే సెట్స్‌లోకి వెళ్తానికి వెయిటింగ్‌లో ఉన్నట్టు సమాచారం.. అంతేకాకుండా తమిళ డైరెక్షన్ సిబి చక్రవర్తి కూడ ఇప్పటికే నాచురల్‌స్టార్‌కి ఒక కథను చెప్పి లాక్ చేయించుకున్నారని తెలిసింది. ఆపై 'దసరా' లాంటి బిగ్గెస్ట్ హిట్‌ను నానికి అందించిన శ్రీకాంద్ ఓదెల ఆసక్తికర స్టోరీలైన్‌ను మళ్లీ నానికి చెప్పి ఒకే చేయించుకున్నారని సమాచారం.. 'బలగం' దర్శకుడు, కమెడిన్ వేణు నానితో సినిమా కోసంవెయిట్ చేస్తున్నారని తెలిసింది.. దీనికి ప్రొడ్యూసర్‌గా దిల్ రాజు ఉన్నారని డేట్స్ అందుబాటులోకిరాగానే సెట్స్‌పైకి వెళ్తారని తెలిసింది. కాగా శైలేస్ కొలను దర్శకత్వంలో హిట్3 కూడ నాని చేయాల్సి ఉంది.. ఇదిరావటానికి కనీసం రెండేళ్ల పట్టొచ్చని అంటున్నారు.




## 'ధమ్ బిర్యానీ లాంటి సినిమా'

యష్ పూరి హీరోగా నటించిన తాజా చిత్రం హ్యాపీ ఎండింగ్.. అపూర్వరావ్ హీరోయిన్.. హమ్స్ టెక్ ఫిలింస్, సిల్లీ మాంక్స్ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మించాయి.. యోగేష్ కుమార్,సంజయ్‌రెడ్డి, అనిల్ పల్లాల నిర్మాతలు. కౌశిక్ భీమిడి దర్శకత్వం వహించారు. ఈసినిమా ఫిబ్రవరి 2న విడుదల కానుందఇ.. తాజాగా మీడియా సమావేశాన్ని యష్‌పూరి నిర్వహించారు. ఈచిత్రం అంతా ఫన్,ఎంటర్‌టైనింగ్‌గా సాగుతుందన్నారు. ఇది థమ్ బిర్యానీ లాంటి మూవీ అన్నారు. ఈ చిత్రం తప్పకుండా హిట్ అవుతుందని ట్రైలర్ రిలీజ్ రోజునే చెప్పానని అదే నమ్మకంతో టీం అంతా ఉందన్నారు.




## 'ది గోట్ లైఫ్' బిగినింగ్ లుక్ పోస్టర్

మలయాళ స్టార్ హీరో పృధ్వీరాజ్ సుకుమారన్ నటిస్తున్న చిత్రం ది గోడ్ లైఫ్ (ఆడు జీవితం) . హాలీవుడ్ యాక్టర్ జిమ్మీ జీన్ లూయిస్, అమలా పాల్ , కేఆర్ గోకుల్, అరబ్ ఫేమస్ యాక్టర్స్ కీలకపాత్రల్లో నటిస్తునాననరు. బెన్యామిన్ రాసిన గోట్ డేస్ నవల ఆధారంగా ఈసినిమా ను దర్శకుడు బ్లెస్సీ రూపొం దించారు. విజువల్ రొమాన్స్ బ్యానర్ ది గోట్ లైఫ సినిమాను మాలయాళ చిత్ర పరిశ్రమలో భారీ బడ్జెట్‌తో నిర్మించింది. ఏప్రిల్ 10న పాన్‌ఇండియా స్థాయిలో మలయాళంతోపాటు హిందీ, తెలుగు, తమిళ, కన్నడ భాషల్లోవిడుదల కానుంది. తాజాగా ఈచిత్రం నుంచి ది బిగినింగ్ పోస్టర్‌ను స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ సోషల్‌మీడియాలోవిడుదల చేసి టీంకు ఆల్‌దిబెస్ట్ విషెస్ తెలిపారు.



# ముక్కుతో ఈల వేసి ప్రపంచ రికార్డ్..




ఈల ఒకప్పుడు అబ్బాయిలకు మాత్రమే సొంతమైన నైపుణ్యం కానీ ఈ తరం అమ్మాయిలు అబ్బాయిలతో పోటీపడి మరి ఈల వేస్తున్నారు. సాధారణంగా ఈల అంటే నోటితో వేయడం మనకు తెలుసు. కానీ, కెనడాకు చెందిన లులు లోటస్ అనే మహిళ మాత్రం అందరిలా నోటితో కాకుండా ముక్కుతో ఈల వేస్తూ ఆశ్చర్యపరుస్తోంది. తన ప్రత్యేకతతో తాజాగా 'గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్'లోనూ స్థానం సంపాదించుకుంఉది. మరి, లులుకు ఇదెలా సాధ్యమైందో తెలుసుకుందామా..

**ఏడేళ్ల వయసులో...** లులుది కెనడాలోని మిస్సిసాగా అనే ప్రాంతం. అందరిలాగే సాధారణ అమ్మాయిలా పెరిగిన లులుకి. తనలో ముక్కుతో ఈల వేసే నైపుణ్యం ఉందన్న విషయం ఏడేళ్ల వయసులో తెలుసుకుందట! ఈ క్రమంలోనే తన నైపుణ్యాన్ని అందరి ముందూ ప్రదర్శించడానికి విపరీతమైన ఆసక్తి కనబరిచేదట. ఈ క్రమంలో అప్పుడప్పుడూ తరగతి గదిలోని టీచర్లు, స్నేహితులతో ప్రాంక్ చేసేదట. తను ముక్కుతో ఈల వేసినప్పుడు ఆ శబ్దం ఎక్కడ నుంచి వస్తుందోనని తన చుట్టూ ఉన్న వారంతా తెగ వెతికేవారట. ఇలా ఎవరూ కనిపెట్టకుండా ముక్కుతో ఈల వేస్తూ అందరినీ ఆటపట్టించడం చాలా సందర్భాల్లో ఆస్వాదించినట్టు లులు ఎప్పుకొచ్చింది.

**ఆ డాక్యుమెంటరీతో....** లులు తన గొంతు కండరాలను సవరించుకొని ముక్కులోంచి గాలి వచ్చేలా చేస్తుంది. తద్వారా ముక్కుతో ఈల వేస్తుంటానని లులు అంటోంది. ఓ సందర్భంలో సంగీత కళాకారుడు స్టీవ్ అయోకి సంబంధించిన డాక్యుమెంటరీని చూసిందామె. ఈ క్రమంలో అతడు తన సంగీత ప్రతిభతో గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించుకున్నాడని తెలుసుకుంది. దాంతో లులు కూడా తన ప్రత్యేకతతో ప్రపంచ రికార్డ్ సొంతం చేసుకోవాలని నిర్ణయించుకుంది. అప్పట్నుంచి గిన్నిస్ రికార్డే లక్ష్యంగా ప్రయత్నించనంటోందామె.

**ఆ క్షణం ఎప్పటికీ గుర్తుండిపోతుంది. ...** గిన్నిస్ రికార్డు కోసం ఎలా దరఖాస్తు చేసుకోవాలి? రికార్డు సాధించాలంటే ఎలా ముందుకెళ్లాలి? వంటి వివరాలన్నీ తెలుసుకున్న లులు.. ఈ క్రమంలో 'ఈల'ను రికార్డ్ చేయడానికి వివిధ రకాల పరికరాలను ఉపయోగించాలని తెలుసుకుంది. అలా ముక్కుతో ఈల వేసి ఓ పరికరం సహాయంతో రికార్డు చేసిన ఈల శబ్దం 44.1 డెసిబుల్స్‌గా నమోదైంది. దాంతో గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ వారు లులు ఘనతను అత్యంత బిగ్గరగా వేసి ఈల'గా గుర్తించారు. తాజాగా సంబంధిత రికార్డు పత్రాన్ని ఆమెకు అందించారు. దాంతో తన చిరకాల స్వప్నం నెరవేరిందని సంబరపడిపోతోందామె. గది లోపల ఈల శబ్దాన్ని రికార్డ్ చేయడానికి వాతావరణం అనువుగా ఉంది. అక్కడున్న అధునాతన సాంకేతికత, నిపుణుల సహాయంతో అనుకున్న దానికంటే వేగంగానే ఈలను రికార్డ్ చేయగలిగాను. అంటున్న లులు. తన ఈల రికార్డ్‌కు సంంధంచిన వీడియోని ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేయగా రెండు రోజుల్లోనే 7 లక్షలకు పైగా వీక్షణలు వచ్చాయి. దాంతో లులు ప్రత్యేక నైపుణ్యాలు ప్రపంచమంతా పాకాయి.

**వేధింపుల్ని ఎదుర్కొని....** లులు ప్రత్యేకత గురించి తెలుసుకుంటే ఎంత ఆశ్చర్యం కలుగుతుందో ఆమె వ్యక్తిగత జీవితం గురించి తెలిస్తే అంతే బాధ కూడా కలుగుతుంది. ఒకానొక సమయంలో లులు తన భర్త చేతిలో గృహహింసను ఎదుర్కొంది. ఆ బాధను తట్టుకోలేక వివాహబంధం నుంచి బయటికొచ్చి. తన ఇద్దరు పిల్లలతో ఒంటరి జీవితాన్ని గడుపుతోంది. లులు వీగన్ డైట్‌ను అనుసరిస్తుంది. అయితే ఈ డైట్ వల లెన్నో ప్రయోజనాలున్నాయని చెబుతోన్న ఆమె. పిల్లలకూ వీగన్ డైట్‌పై అవగాహన పెంచాలనుకుంది. ఈ క్రమంలోనే ఈ ఆహార శైలిపై పలు స్టోరీ బుక్స్ రాసి మార్కెట్లోకి విడుదల చేస్తోంది. అలాగే తన యూట్యూబ్ ఛానెల్ ద్వారా వివిధ అంశాలపై వీడియోలు రూపొందిస్తూ పోస్ట్ చేస్తుంటుంది ఆమె. లులు ఐదేళ్ల కొడుక్కి కూడా ఈ ప్రత్యేకమైన నైపుణ్యం ఉందట. తన బాబు కూడా ముక్కుతో ఈల వేస్తాడని అంటోన్న ఈ విజల్ మామ్. పెద్దయ్యాక తన కొడుకే తన రికార్డును చెరిపేసినా ఆశ్చర్యం లేదంటోంది.



# సహజంగా పరిమళిద్దాం..



పార్టీ, ఫంక్షన్ ఉంటే చాలు, అందంగా ముస్తాబు అయిపోతాం. తాజాదనం కోసం పెర్‌ఫ్యూమ్స్ వాడేస్తాం. అయితే వాటిల్లోని రసాయనాల కారణంగా కొన్నిసార్లు దుస్తులు పాడయ్యే అవకాశం ఉంది. అలా జరగకూడదంటే ఈ సహజ నూనెలు వాడాల్సిందే..

**లావెండర్..** ఇందులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు ఉంటాయి. ఇది చర్మాన్ని ఇన్ఫెక్షన్ల నుంచి కాపాడుతుంది. లావెండర్ ఆయిల్ నరాలను శాంతపరచి, మానసిక స్థితిని మెరుగుపరచడానికి సాయపడుతుంది.

**పెప్పర్‌మింట్..** ఈ నూనెలో యాంటీ ఫంగల్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాల కారణంగా దీన్ని పెర్‌ఫ్యూమ్‌గా వాడుకుంటే రోజంతా ఆహ్లాదంగా దీన్ని పెర్‌ఫ్యూమ్‌గా వాడుకుంటే, రోజంతా ఆహ్లాదంగా ఉంటుంది.

**గంధం నూనె..** చందనం శీతలీకరణ గుణాలకు అనుగుణంగా ఉంటుంది. చర్మ సౌందర్యానికి ప్రసిద్ధి చెందిన గంధపు ఎసెన్షియల్ ఆయిల్‌ను పెర్‌ఫ్యూమ్‌గానూ ఉపయోగించవచ్చు. ఇది మానసిక స్థితిని మెరుగుపరిచి తాజాదనాన్ని అందిస్తుంది.

**రోజ్ ఎసెన్షియల్ ఆయిల్..** ఉత్తేజపరిచే సువాసనను కలిగి ఉంటుంది. ఇది యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఆందోళన, ఒత్తిడులను తగ్గిస్తుంది. ఇది చర్మ సంరక్షణకు కూడా మంచిది.

# మిర్చి పచ్చడి..



రోటి పచ్చడి పేరుచెబితే చాలు మనందరికీ నోరూరుతుంది కదూ! వంకాయ, దోసకాయ లాంటి పచ్చళ్లు ఇష్టంగా తింటాం. ఇక పచ్చిమర్చి గురించి చెప్పాల్సిందే ముంది. చాలా నచ్చేస్తుంది. కానీ మిర్చితో చేస్తే ఆ మంట నసాళానికి అంటు తుంది. అంత ఘాటు తట్టు కోలేం. కొంచెం తగ్గాలంటే ఇలా ప్రయత్నించండి. ఇది చేయాలంటే. పావు లేద పచ్చిమిరప కాయలకు అంతే తూకంలో చింపండు, ఉప్పు, వెల్లుల్లి, కరివేపాకు, చిక్కటి పుల్లమజ్జిగ, తాలింపు దినుసులు, నూనె ఉంటే సరిపోతుంది. కడాయిలో నూనె కొద్దిగా కాగాక పచ్చిమర్చి వేసి వెంటనే మజ్జిగ పోయాలి. సన్న సెగ మీద మజ్జిగను ఇంకావ్వాలి . పొయ్యి కట్టేసి చల్లారాక నానపెట్టిన చింతపండు, ఉప్పు, వెల్లుల్లి రెబ్బలు జతచేసి గ్రైండ్ చేసి, తాలింపు వేస్తే సరి ఘుమఘుమలాడే మజ్జిగ మిరి పచ్చడి' సిద్ధం. మజ్జిగ మరగడం వల్లప్రత్యూప్యేకమైన రుచి వస్తుంది. కారం కూడా తగ్గుతుంది. ఇది అన్నం, దోశ, చపాతీ, పునుగులు ఎందులోకైనా బాగుంటుంది.

## చెలి చిట్కా

- సూప్‌ను స్టవ్‌మీదనుండి దించి రెండుచెంచాల పాలమీగడ కలపండి రుచిగా ఉండటమే కాక చిక్కదనం వస్తుంది.
- కొత్తచీపురు ఎక్కువకాలం రావాలంటే కొంచెం నీటిలో ఉప్పువేసి వేడిచేయండి వేడిచేసిన నీటిలో చీపురు మొదళ్ళను నానబెట్టండి.

# మళ్లీ వెల్వెట్ ఫ్యాషన్..







మృదుత్వం, సుకుమారం పడతుల సొంతం. వారి కోసం మళ్లీ వచ్చింది వెల్వెట్ ఫ్యాషన్. సుతిమెత్తగా మెరిసే ఈ మఖ్‌మల్ దుస్తుల్లో అందం రెట్టింపు అవుతోందిన. సంప్రదాయపు చీరకు జతగా పొడవు చేతుల బ్లవుజుతోపాటు బ్లేజర్, లెహెంగా, పెప్లం బ్లవుజు, జాకెట్స్, స్లిమ్ స్ట్రెచ్ బెల్‌బాటం అంటూ పాశ్చాత్య డిజైన్లలో పడతులు మెరిసిపోతున్నారు.






# తక్షణం చికిత్స చేయించండి ..



**ఎన్.బి.సుధాకర్‌రెడ్డి**
**సైకాలజిస్టు**

**ప్రశ్న:** మా అమ్మాయి విపరీత ధోరణి ప్రదర్శిస్తోంది. స్నేహితులతో కలిసి తిరుగుళ్ళు నేర్చుకున్నది. చదువులో బాగా వెనకబడింది. రాత్రంతా ఫోన్‌లో మాట్లాడుతూ ఉంటుంది. ఒంటరిగా గదిలో కూర్చుని స్నేహితులతో ఛాటింగ్ చేస్తుంటుంది. పగలంతా నిద్రపోతుంది.. కొద్ది రోజులు చాలా బుద్ధిమంతురాలుగా ఉంటుంది. మరికొద్ది రోజులు విపరీతంగా ప్రవర్తిస్తుంది. ఆమెకు ఏదైనా సలహా ఇస్తే ఎదురు తిరిగి మాట్లాడుతుంది. ఒక్కోసారి చేతిలో ఏది ఉన్నా నేలకేసి విసిరికొడుతుంది. ఇప్పటికే కొన్ని సెల్‌ఫోన్లు, టివి రిమోట్‌లు పగిలి పోయాయి. కొన్ని సందర్భాలలో ఏడుస్తుంది. మరి కొన్ని సార్లు విపరీతంగా ప్రవర్తిస్తుంది. గత నెల కాలేజి యాజమాన్యం మమ్మల్ని పిలిపించి అమ్మాయి ప్రవర్తన బాగాలేనందున తీసుకుని వెళ్ళమన్నారు. ఇక చేసేదిలేక వెంట బెట్టుకుని వచ్చాము. ఉన్న ఒక బిడ్డ పరిస్థితి ఇలా కావడంతో నేను, నా భర్తకూడ దిగులుపడ్డాము. మా అత్తగారి సలహా మేరకు గ్రహశాంతి పూజలు చేశాము. ఒక ప్రముఖ మాంత్రికుని చేత తాయెత్తులు కట్టించాము. అయినా ఆమె ప్రవర్తనలో మార్పురాలేదు. ఇటీవల ఒక రోజు ఎలాగో నిద్రమాత్రలు తెచ్చుకుని మింగేసింది. ఎంతకూ నిద్రలేవకపోయేసరికి అనుమానం వచ్చి డాక్టర్ వద్దకు తీసుకెళ్లి చికిత్స చేయించాము. తాను నిద్ర కోసం మాత్రలు ఎక్కువగా మింగాను తప్ప ఆత్మహత్యా ప్రయత్నం చేయలేదని చెప్పింది. అయితే ఆమె మాటల్లో అప్పుడప్పుడు ఆత్మహత్యా భావనలు కనిపిస్తున్నాయి. ఈ వివరాలు తెలుసుకున్న డాక్టరు ఆమెకు సైకియాట్రిస్టు ద్వారా చికిత్స చేయించడం మంచిదని సలహా ఇచ్చారు. అయితే కౌన్సెలింగ్ ద్వారా నయం చేయించవచ్చని నా స్నేహితురాలు ఒకామె చెప్పారు. ఇచ్చే మందుల వల్ల సైడ్ ఎఫెక్ట్ ఎక్కువగా ఉంటాయని అంటున్నారు. ఎక్కువగా మత్తులో ఉండటం వల్ల శరీర బరువు విపరీతంగా విపరీతంగా పెరిగే ప్రమాదం ఉందని తెలిసింది. ఆమె వయస్సు **21** సంవత్సరాలు. ఎంబిఎ చదువుతున్నది. ఎత్తు ఐదు అడుగుల నాలుగు అంగుళాలు. బరువు **65** కిలోలు ఉంది. అప్పుడప్పుడు తలనొప్పి, వళ్లు నొప్పులు అంటుంది. ఆకలి తగ్గింది, నిద్ర పట్టడం లేదంటుంది. గత కొద్ది నెలలుగా రుతుక్రమం బాగా ఆలస్యం అవుతున్నది. గత కొంత కాలంగా ఎవరితోను కలవకుండా గదిలోనే ఉంటున్నది. రాత్రంతా ఫోన్‌లో మాట్లాడుతూ, ఛాటింగ్ చేస్తూ గడిపేస్తుంది. ఉదయం ఆలస్యంగా నిద్రలేస్తుంది. నిదానంగా స్నానం చేసి తిని మళ్లీ పడుకుంటుంది. పెళ్ళీడుకు వచ్చిన కూతురు ఇలా ఉండటం చూసి మా అత్త నన్ను విమర్శిస్తోంది. ఆడపిల్లను ఇలాగే నా పెంచేది అంటూ ప్రశ్నిస్తోంది. నేను ఒక కాలేజీలో లెక్చరర్‌గా ఉన్నాను. మావారు కూడ ప్రభుత్వ ఉద్యోగి. నలుగురికి చెప్పే స్థితిలో ఉన్న నేను ఇప్పుడు నలుగురి చేత మాట పడాల్సి వస్తోంది. ఒక్కోసారి నేను కూడా డిప్రెషన్‌కు గురవుతున్నాను. మావారు, మా అత్త పరిస్థితులను అర్థం చేసుకోకుండా నన్ను నిందించడాన్ని సహించలేకపోతున్నాను. ఈ పరిస్థితులలో నాకు ఒక్కోసారి ఆత్మహత్య చేసుకుంటే పోతుందన్న భావన కలుగుతున్నది. ఈ నేపథ్యంలో మా అమ్మాయిని మామూలు మనిషిగా మార్చాలి. అంటే ఏమి చేయాలి. కౌన్సెలింగ్ ద్వారా పూర్తిగా మార్చవచ్చాలేక సైకియాట్రిస్టు వద్ద చికిత్స తప్పని సరా? అన్న విషయాలను వివరించగలరు.

**- ఒక సోదరి, విశాఖపట్నం**



**జవాబు :** అమ్మా, మీ అమ్మాయి సమస్య అర్థం అయ్యింది. ఆమే తీవ్రమైన మానసిక సమస్యలు ఎదుర్కొంటున్నది. మీరు అందించిన సమాచారం ప్రకారం ఆమె సెల్‌ఫోన్ అడిక్షన్ వల్ల పలు సమస్యలు కొనితెచ్చుకున్నది. నిరంతరం సెల్‌ఫోన్‌తో గడపడం, రాత్రుల్లో ఎక్కువగా మేల్కోవడం వల్ల మానసిక ఒత్తిడి, హార్మోన్ల అసమతుల్యత తలెత్తి ఉంటుంది. అలాగే ఆమెలో ప్రేమ వ్యవహారాలు ఉండే అవకాశం ఉంది. లేదా అశ్లీల వీడియోలు ఊడటం లాంటి వ్యసనం కూడ ఉండవచ్చు. ఇవి అనుమానం మాత్రమే నిజం కాక పోవచ్చు. అయితే మానసిక సమస్యలు, రుగ్మతలను అన్ని కోణాలలో పరిశీలించాలి. వ్యక్తిత్వం, ప్రవర్తన, ఆలోచనలల్లో లోపాలను కౌన్సెలింగ్ ద్వారా తగ్గించవచ్చు. తీవ్రమైన రుగ్మతలకు సైకియాట్రిస్టు చికిత్స తప్పని సరి. సైకియాట్రిస్టు ఇచ్చే మందుల వల్ల కొంతసైడ్ ఎఫెక్ట్ ఉంటాయి. అనడంలో సందేహం లేదు. చాలమందుల్లో సైడ్ ఎఫెక్ట్స్ కలిగించే పదార్థాలు ఉంటాయి. అయితే వాటి నుంచి బయట పడే మార్గాలు ఉంటాయి. డాక్టరును అడిగితే జాగ్రత్తలు, సూచనలు చెపుతారు. మాత్రలు వేసుకుంటే మత్తు కలుగుతుంది. బరువు పెరుగుతుంది, సైడ్ ఎఫెక్ట్స్ ఉంటాయి. అనడం సహేతుకం కాదు. అన్ని మానసిక రుగ్మతలను కౌన్సెలింగ్, ఇతర ప్రక్రియలతో తగ్గించడం సాధ్యం కాదు. ఇక మీ అమ్మాయి విషయానికి వస్తే ఆమెలో ఉద్వేగ లోపాలు, మానసిక ఒత్తిడి, డిప్రెషన్ లక్షణాలు కనిపిస్తున్నాయి. ఆమె సెల్‌ఫోన్సు, రిమోట్లు పగలకొట్టడం బట్టి సైకోసిస్ లక్షణాలు కూడ ఉన్నాయనిపిస్తుంది. అయితే పూర్తి పరీక్షలు చేయకూడా రుగ్మతలను నిర్ధారించలేము. కాబట్టి తక్షణం సైకియాట్రిస్టు ద్వారా పరీక్షలు చేయించి చికిత్స ప్రారంభించండి. అనవసరంగా మీలో మీరు బాధపడటం మాని పరిష్కారం కోసం ప్రయత్నం చేయండి.

వ్యథ

# షిరిడీయే కాశీ



షిరిడీ మాఝే పండరీ పుర, సాయి బాబా రమావర' అంటూ కీర్తిస్తాడు దాసగణు మహారాజ్. డాక్టర్ రామస్వామి అయ్యంగార్, బచ్చు పాపయ్య శ్రేష్ఠితో కలసి షిరిడీ యాత్ర చేశారు. రామస్వామి గారికి షిరిడీయే కాశీ క్షేత్రమనిపించింది. దాసగణుకు షిరిడీని కాశీగా తలంచి, సాయిని విశ్వనాథునిగా సేవించి ఊరుకోలేదు. కాశీ యాత్ర చేసినవారు తమకు ఇష్టమైన ఒకదానిని కాశీలో విడచి పెట్టటం సామాన్యంగా జరిగే విషయము. ఇక్కడ డాక్టర్ రామస్వామి గారు కూడా అలాగే చేయాలని నిశ్చయించుకున్నారు. చిన్న తనం నుండి తమలపాకులు వేసుకోవటం ఆయనకు అలవాటు. అట్టి తమలపాకులను వదలటానికి నిర్ణయించుకున్నాడు.

ఆ ఇద్దరూ సాయిని దర్శించుకుని తిరిగు ముఖం పట్టారు 27 ఏప్రిల్ 1938న. షిరిడీ నుండి ఎద్దుల బండిపై వారు ప్రయాణం సాగిస్తున్నారు. చెట్టియార్ తన పాన్ డబ్బాను తీసి, తమలపాకులను యథావిధిగా వేసుకుంటున్నాడు. అయనయంగారికి తాను షిరిడీ నుండి కాకుండా మద్రాసు నుండి పాన్‌ను వదిలితే బాగుంటుంది అనిపించింది. పాన్ డబ్బా తీసి ఆకు, వక్కలను నమలసాగాడు. వెంటనే నోరంతా పొక్కింది. నాలుక పుండైంది. ఏదోలే అనుకున్నాడు. ఈ లోగా రహతా వస్తే తన వెంట పాన్ డబ్బాను బండిలోనే ఉన్న చెట్టియార్ దగ్గర ఉంచి, తమలపాకులు కొని తెచ్చుకున్నాడు. వాటిని దబ్బాలో పెడదామని చూస్తే డబ్బా కనిపించలేదు. ఏమైంది? చెట్టిగారక్కడే కూర్చున్నారు ఆశ్చర్యపాకులు వేసుకోవటం కాదుగదా, చివరకు ఏ పదార్థాన్ని నమలలేక, మ్రింగలేక పోయాడు. ఇలా 18 రోజులు గడిచాయి. అయ్యంగారికి తెలిసింది. తాను సాయికి ఇచ్చిన మాటను ఉల్లంఘించినందుకు అంటు తమలపాకులను అక్కడనే వదిలి, మరల అక్కడే వేసుకోవటం, మొదటనే రామదాసు నుండి వదలి పెడతాను అనుకుని, ప్రయాణంలో వేసుకుని ఉండవచ్చు. కాని అయ్యంగారు అట్లా చేయలేదు. సాయిపై ప్రేమాభిమానాలు అయనయంగార్‌కు ఉప్పొంగాయి. తన ప్రతి నడవడికను సాయి గమనిస్తున్నాడని గ్రహించాడు. సాయికి సంపూర్ణ శరణాగతుడయ్యాడు. ఈనాడు ఏప్రిల్ 27 సాయితో మొక్కుబడులు, తీర్చడాలు మొదలగు వాటితో జాగ్రత్తగా వ్యవహరించాలి అని గ్రహిద్దాం.



**- యం.పి.సాయినాథ్**

ఆధ్యాత్మికం



## మూడోసారి ఎసిసి ఛైర్మన్‌గా జైషా

**న్యూఢిల్లీ:** బిసిసిఐ కార్యదర్శి జైషా మరోసారి ఆసియన్‌క్రికెట్ మండలి అధ్యక్షుడిగా ఎన్నికయానయరు. ఎసిసి ఛైర్మన్‌గా ఎన్నిక కావడంజైషాకు వరుసగా ఇది మూడోసారి. శ్రీలంక క్రికెట్ అధనయక్షుడు షమ్మి సిల్వా జైషా అభ్యర్థిత్వాన్ని ప్రతిపాదించగా ఎసిసి సభునయలంతా దానికి మద్దతుపలికారు. ఇండోనేషియాలోని బాలి వేదికగా జరిగినెసిసి వార్షిక సమావేశంలో జైషాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఏసీసి ప్రకటించింది. తొలిసారిగా 2021లో బంగ్లాదేశ్‌క్రికెట్‌బోర్డు అధ్యక్షుడు నజ్ముల్ హసన్ వారసుడిగా బాధ్యతలు చేపట్టాడు. జైషా హయాంలో ఏసీసీ 2022లో ఆసియాకప్ టి20, 2023లో వన్డే ఫారానమట్‌లలో ఈ టోర్నీలను విజ యవంతంగా నిర్వహించారు. ఏసీసీ ఛైర్మన్‌గా ఎన్నికవడంపై జైషా స్పందిస్తూ నాపై నమ్మకం ఉంచినందుకు ధననయవాదా లని, ఆసియాలో ఇంకా ఈక్రికె ట్‌ను విస్తరించేందుకు మా వంతు కృషిచేస్తామని చెప్పాడు. జైషా హయంలోబంగ్లాదేశ్, ఇండియా, పాకిస్థాన్, శ్రీలం కలు,

## విశాఖ టెస్టుకు నలుగురు

# స్పిన్నర్లతో టీమిండియా!




**హైదరాబాద్:** ఇంగ్లండ్‌తో తొలిటెస్టులో ఘోరపరాభవం చవిచూసిన టీమిండియా రెండో టెస్టుకు మరింత సమస్యలు ఎదుర్కొంటున్నది. ఓవైపు గాయాల బెడద టీమిండియాను వేధిస్తుండగా మరోవైపు టీమ్ కాంబినేషన్ ఎంపిక తలనొప్పిగా మారింది. ముఖ్యంగా స్పిన్‌తోపాటు బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉండే వైజాగ్ పిచ్‌పై ఎలాంటి వ్యూహాలతో దిగాలనేది టీమిండియాకు సవాల్‌గానే కనిపిస్తోంది. స్టార్‌ప్లేయర్‌రవీంద్రజడేజా కెఎల్‌రాహుల్‌లుగాయాలతో దూరం కాగా వ్యక్తిగత కారణాలతో కోహ్లీ అందుబాటులో లేడు. మరోవైపు శుభ్‌మన్‌గిల్, శ్రేయస్ అయ్యర్ దారుణ వైఫల్యం ఇబ్బందిగా మారింది. కుర్రాళ్లకు ఛాన్స్ ఇవ్వాలా సీనియర్లనే కొనసాగించాలా అనేది తేల్చుకోలేకుండా ఉంది. ఎక్స్‌ట్రా బ్యాటర్‌తో బరిలోకిరావాలా ఎక్స్‌ట్రా స్పిన్నర్‌ను తీసుకోవాల అనేది కూడా అంతుబట్టకుండా ఉంది. స్పిన్‌పిచ్‌లపై మహ్మద్ సిరాజ్‌పెద్దగానరపభావంచూపించకపోవడంతో ఆతనిస్థానంలో ఒక ఎక్స్‌ట్రా బ్యాటర్‌ను తీసుకోవాలని, నలుగురు స్పిన్నర్లతో బరిలోకి రావాలని మరికొందరు కోరుతున్నారు. మరోవైపు ఇంగ్లండ్‌కోచ్ మెక్‌కల్లమ్ నలుగురుస్పిన్నర్లతో ఆడేందుకు తాము సిద్ధమని చెప్పాడు. ఈక్రమంలోనే టీమిండియా టీమ్ కాంబినేషన్‌పై దృష్టిపెంచింది. తొలిటెస్టు తరహాలో ఇదనదరుపేసర్లు, ముగ్గురు స్పిన్నర్లతో బరిలోకి దిగితే జట్టులో స్వల్పమార్పులుమాత్రమే ఉంటాయి. ఓపెనర్లుగా రోహిత్ జైస్వాల్ ఆడుతుంటే మూడోస్థానంలో శుభ్‌మన్‌గిల్, నాలుగోస్థానంలో రజత్‌పటీదార్, సర్ఫరాజ్‌ఖాన్‌లు ఆడే అవకాశం ఉంది. శ్రేయస్ అయ్యర్ ఐదోస్థానంలో ఆడవచ్చు. గిల్‌పై వేటువేస్తే సర్ఫరాజ్‌తోపాటు రజత్‌పటీదార్ ఇద్దరూ అరంగేట్రంచేస్తారు. బ్యాటింగ్‌కోచ్ విక్రమ్ రాథోడ్ మాటలుచూస్తే గిల్‌కు ఛాన్స్ వస్తుంది. వికెట్‌కీపర్‌గా కెఎస్‌భరత్ స్పిన్ ఆల్‌రౌండర్లుగా రవిచంద్రన్ అశ్విన్, అక్షర్‌పటేల్‌లు ఆడతారు. మూడోస్పిన్నర్‌గా కుల్దీప్‌యాదవ్, వాషింగ్టన్ ఉందర్‌లలో ఒకరు బరిలోకి దిగుతారు. ఎక్స్‌ట్రా స్పిన్నర్‌ను తీసుకుంటే ఈ ఇద్దరూ ఆడతారు. పేసర్లుగా బుమ్రా, సిరాజ్‌లు ఉంటారు. ఎక్స్‌ట్రా బ్యాటర్ స్పిన్నర్‌ణు తీసుకుంటే సిరాజ్ బెంచ్‌కే పరిమితం. తుది అంచనా జట్టుపరంగాచూస్తే రోహిత్‌శర్మ, యశస్విజైస్వాల్, శుభ్‌మన్‌గిల్; రజత్‌పటీదార్, సర్ఫరాజ్‌ఖాన్, శ్రేయస్ అయ్యర్, కెఎస్‌భరత్, రవిచంద్రన్ అశ్విన్, అక్షర్‌పటేల్, కుల్దీప్ యాదవ్, జస్‌ప్రీత్‌బుమ్రా, మహ్మద్ సిరాజ్, వాషింగ్టన్ సుందర్‌లు ఉంటారని

## హాలీవుడ్ వేడుకలా క్రికెట్ ఆస్ట్రేలియా అవార్డులు పంపిణీ




**మెల్‌బోర్న్:** ఆస్ట్రేలియా క్రికెట్ అవార్డుల వేడుకలు ఘనంగాజరిగాయి. సినిమా వేడుకలమాదిరిగా సాగిన ఈ కార్యక్రమంలో ఆటగాళ్లు సతీసమేతంగా హాజరయ్యారు. హాలివుడ్ హీరో హీరోయిన్లను తలపించేలా ఆసీస్ ఆటగాళ్లు తయారయి వచ్చారు. వారిభార్యలు కూడా హాలివుడ్ హీరోయిన్‌ల మాదిరిగా కెమేరాలకు ఫోజులిచ్చారు. గత ఏడాది అసాధారణ ప్రతిభ చూపించిన క్రికెటర్లకు క్రికెట్ ఆస్ట్రేలియా బోర్డు అవార్డులు అందించింది. క్రికెట్ ఆస్ట్రేలియా అందించే అవార్డుల్లో ఉత్తమ అవార్డు అలెన్‌బోర్డర్ మెడల్ మిచెల్‌మార్ష్‌కు దకినకంది. రెండు ఐసిసి టైటిళ్లు గెలిపించిన ప్యాట్‌కమిన్స్‌కు బదులు మిచెల్ మార్ష్‌కు ఈ అవార్డు ఇవ్వడం గమనార్హం.గత ఏడాది క్రికెట్‌కు వీడ్కోలు పలికిన షాన్ మార్ష్, మెగ్ లాన్నింగ్, ఆరోన్‌ఫించ్, డేవిడ్ వార్నర్లను కూడా ఘనంగా సన్మానించారు. ఇక మిచెల్‌మార్ష్‌కు అలెన్‌బోర్డు అవార్డుదక్కితే బెలిండా క్లాక్ అవార్డును అష్లే గార్ట్‌నర్‌కు దకినకంది. షేన్‌వార్న్ పురుషుల బెస్ట్ టెస్ట్‌ప్లేయర్ ఆఫ్‌ది ఇయర్‌గా నాథన్ లయన్‌కు వచ్చింది. పురుషుల వన్డే ప్లేయర్ ఆఫ్‌ది ఇయర్‌గా మిచెల్‌మార్ష్, మహిళల వన్డే ప్లేయర్, టి20 ప్లేయర్ ఆఫ్‌ది ఇయర్‌గా ఎల్లిస్ పెర్రీ, పురుషుల టీ20 ప్లేయర్ ఆఫ్‌ది ఇయర్ జాసన్‌బెహ్రెండార్ఫ్, పురుషుల డొమెస్టిక్ క్రికెట్ ఆఫ్‌ది ఇయార్‌గా కామెరూన్ బెన్‌క్రాఫ్ట్, మహిళల డొమెస్టిక్ క్రికెట్ ఆఫ్‌ది ఇయర్‌గా సోఫీడే, ఎలిస్ విల్లనీ, బ్రాడ్‌మన్‌యంగ్‌క్రికెటర్ ఆఫ్ ది ఇయర్‌గా ఫెర్గస్ ఓనీల్‌కు దక్కాయి. ఇక బెట్టీ విల్సన్ యంగ్‌క్రికెటర్ ఆఫ్‌ది ఇయర్ ఎమ్మాడీ బ్రౌఫ్, కమ్యూనిటీ ఇంపాక్ట్ అవార్డు ఆష్లే గార్టనర్, బిబిఎల్ ప్లేయర్ ఆఫ్‌ది టోర్నీ మాథ్యూషార్ట్, డబ్ల్యుబిబిఎల్ ప్లేయర్ ఆఫ్ ది టోర్నీగా చమరి ఆటపట్టు, పూల్‌వర్స్ క్రికెట్ బ్లాస్టర్ అవార్డు తాజ్‌బోవర్‌కు లభించాయి.




## రెండో టెస్ట్‌కు జాక్‌లీచ్ దూరం

**విశాఖపట్టణం:** టీమిండియాపై తొలిటెస్టులోజోరుమీదున్న ఇంగ్లండ్‌కు ఎదురుదెబ్బ తగిలింది. జట్టు కీలక స్పిన్నర్ జాక్ లీచ్ రెండోమ్యాచ్‌కు దూరం అవుతున్నాడు. మోకాలి గాయం కారణంగా ఆతడు విశాఖ టెస్టుకు అందుబాటులోకి రాకపోవచ్చు. జాక్ లీచ్ స్థానంలో పాక్‌మూలాలున్న యువ స్పిన్నర్ షోయబ్ బషీర్ ఇంగ్లండ్ తరపున అరంగేట్రంచేయనున్నట్లు వినవస్తోంది. ఉపఖండ పిచ్‌లపై బంతి బాగా టర్న్ అవుతుందన్న సంగతి తెలిసిందే. హైదరాబాద్ తొలిటెస్టులో ఇంగ్లండ్ ముగ్గురు స్పెషలిస్టు స్పిన్నర్లతో బరిలోకి దిగింది. సీనియర్ జాక్ లీచ్‌తోపాటు యువ బౌలర్లు రెహాన్ అహ్మద్, టామ్ హార్ట్లీలను తుదిజట్టులో ఆడించింది. వీరంతా మెరుగ్గా ఆడి జట్టు విజయంలో పాలుపంచుకోగా పార్ట్‌టైమ్ స్పిన్నర్ జోరూట్‌కూడా బాగా రాణించాడు. హర్లీ ఏకంగా తొమ్మిది వికెట్లు తీస్తే రూట్‌ఐదు, రెహాన్‌మూడు, జాక్‌లీచ్‌రెండు వికెట్లు తీసారు. టీమిండియా రెండో ఇన్నింగ్స్‌లో జాక్‌లీచ్ ఎడమ మోకాలికి గాయం అయింది. బానయటర్ ఓలిపోప్ మంచి ఇన్నింగ్స్‌కు తోడుగా బౌలర్లు రాణించడంతో తొలిటెస్టులో ఇంగ్లండ్ 28పరుగులతో భారత్‌పై గెలిచింది. ఫిబ్రవరి రెండవ తేదీనుంచి విశాఖ స్టేడియంలో రెండో టెస్ట్ మొదలవుతుంది. ఇప్పటికే ప్రాక్టీస్ సెషన్ మొదలుకాగా జాక్‌లీచ్‌నెట్ సెషన్‌కు దూరంగా ఉన్నాడు.

## ప్యారిస్ ఒలింపిక్స్‌కు శరవణన్ క్వాలిఫైడ్!

**న్యూఢిల్లీ:** గత ఏడాది హ్యాంగ్‌జౌ వేదికగా ముగిసిన ఆసియా క్రీడల్లో కాంస్యపతకం సాధించిన భారత సెయిలర్ విష్ణుశరవణన్ పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించాడు. సెయిలింగ్‌క్రీడలో భారత్‌నుంచి అర్హత సాధించిన తొలి సెయిలర్ విష్ణునే కావడం గమనార్హం. ఆస్ట్రేలియాలోని అడిలైడ్ వేదికగాజరుగుతున్న ఐఎల్‌సిఎ-7 ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో రాణించిన ఆతడు ప్యారిస్ బెర్త్‌ను దక్కించుకున్నాడు. ఈ ఈవెంట్‌లో ఆసియా దేశాలనుంచి ఏడు బెర్తులుండగా ఆసియా గేమన్సతోపాటు ఇటీవలికాలంలో మెరుగ్గారాణిస్తూ ర్యాంకులపంట పండిసునతన్న హాంకాంగ్, థాయిలాండ్, సింగపూర్‌సెయిలర్లను శరవణన్ వెనక్కి నెట్టేశాడు. ఆర్మీలు ప్రస్తుతం సుబేదార్‌గాపనిచేస్తున్న24 ఏళ్ల విష్ణు ఓవరాల్‌గా ఈ ఈవెంట్‌లో 174 స్కోరుచేసాడు. మ ఒత్తంగా 152మంది పాల్గొంటున్నఈ ఈవెంట్‌లో విష్ణు 26వ స్థానంలో ఉన్నాడు. ఆసియా దేశాల తరపున విష్ణు అగ్రస్థానంలోనిలిచాడు. విష్ణు 2019లో అండర్ 21 వరల్డ్‌ఛాంపియన్‌షిప్‌లో కాంస్యం పొందాడు.

## ఐసిసి టాప్‌టెన్‌లో కోహ్లీ ఒక్కడే!




**దుబాయి:** అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్‌ఐసిసి తాజాగా విడుదలచేసిన టెస్ట్ ర్యాంకుల్లో టీమిండియానుంచి విరాట్‌కోహ్లీ ఒక్కడే టాప్ 10లో నిలిచాడు. బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో విరాట్‌కోహ్లీ 767 రేటింగ్ పాయింట్స్‌తో ఆరోస్థానంలో కొనసాగుతున్నాడు. ఇంగ్లండ్‌తో తొలిరెండు టెస్ట్‌లకు వ్యక్తిగత కారణాలతో కోహ్లీ తప్పుకున్న సంగటతి తెలిసిందే. తొలిటెస్టు ఆడకపోయినా కోహ్లీ ఒకస్థానం మెరుగుపరుచుకుని ఆరోస్థానంలో నిలిచాడు. టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మ 729 రేటింగ్ పాయింట్స్‌తో ఒకస్థానం దిగజారి 12వ స్థానంలో నిలిచాడు. గత ఏడాది ఆటకు దూరంగా ఉన్న రిషబ్‌పంత్ 721 పాయింట్లతో 13వ స్థానంలో నిలిచాడు. ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ జోరూట్ 832, ఆసీస్‌స ట్టర్ బానయటర్ స్టీవ్‌స్మిత్ 818 న్యూజిలాండ్ బ్యాటర్ డారిల్‌మిచెల్ 786, పాకిస్థాన్ మాజీ కెప్టెన్ బాబర్ ఆజామ్ 768 వరుసగా టాప్ ఐదుస్థానాల్లో ఉన్నారు. టెస్టు బౌలింగ్ ర్యాంకుల్లో టీమిండియా స్టార్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ 853 రేటింగ్‌పాయింట్లతో అగ్రస్థానాన్ని నిలబెట్టుకున్నాడు. ఇక జస్‌ప్రీత్‌బుమ్రా ఒకస్థానం ఎగబాకి నాలుగోస్థానంలో ఉన్నాడు. రవీంద్రజడేజా నాలుగోప్లేస్‌లో ఉన్నాడు. దక్షిణాఫ్రికా స్టార్ పేసర్‌కగిసో రబాబా ఆసీస్ కెప్టెన్‌ప్యాట్ కమిన్స్ రెండుమూడు ప్లేస్‌ల్లో ఉన్నారు. టెస్ట్ ఆల్‌రౌండర్ల ర్యాంకింగ్స్‌లో రవీంద్రజడేజా, రవిచంద్రన్ అశ్విన్ తమ టాప్-2 రానయంకులు నిలబెట్టుకున్నారు. అక్షరపటేల్ ఒకస్థానం దిగజారి ఆరోస్థానంలో నిలిచాడు. వన్డే ర్యాంకింగ్స్‌లో విరాట్‌కోహ్లీ తన మూడోస్థానం నిలబెట్టుకున్నాడు.

# వాణిజ్యం


## మారుతిసుజుకి నికరలాభం రూ.3130 కోట్లు

**న్యూఢిల్లీ, జనవరి 31:** మారుతి సుజుకి మూడో త్రైమాసికం లాభాలు 33శాతం పెరిగాయి. మార్కెట్ నిపుణుల అంచనాలు సైతం అధిగమించి లాభాలు నమోదు చేసింది. ఎస్‌యువిల అమ్మ కాలు భారీ ఎత్తున పెరగ డంతో రాబడులు పెరిగి లాభాలు కూడా పెరిగాయి. నికరలాభాలు రూ.3130 కోట్లుగా డిసెంబరు త్రైమాసికంల నమోదు చేసింది. కంపెనీ అంతకుముందు ఏడాది ఈ సారి మార్కెట్ నిపుణుల అంచనాల ప్రకారం రూ.2978 కోట్లుగా ఉన్నప్పటికీ వాటిని అధిగమించి నమోదు చేసింది. రాబడులు కూడా 15శాతం పెరిగి రూ.33,309 కోట్లకు చేరాయి. ఇతర సర్వేల్లు 33,470 కోట్లుగా మాత్రమే అంచనా వేసింది. నిర్వహణ లాభాలు 38శాతం పెరిగి రూ.3908 కోట్లకు చేరాయి. అదే మార్కెట్ అంచనాల్లు రూ.3902 కోట్లు మాత్రమే ఉన్నాయి. పన్నుల చెల్లింపులకు ముందున్న లాభాల మార్జిన్ 11.73శాతం పెరిగింది. అంతకు ముందు కేవలం 9.75శాతం మాత్రమే ఉన్నాయి. మార్కెట్ అంచనాలు 11.7శాతం మాత్రమే నని తేలింది. ఇక అమ్మకాలు 7.6శాతం పెరిగి 5.01 లక్షల యూనిట్లను ఈ త్రైమాసికంల విక్రయించారు. ఎస్‌వి‌ల విక్రయాలు కంపెనీ రాబడులు లాభాలను పెంచినట్లు నిపుణులు చెపుతున్నారు. అలాగే ఉత్పత్తి వ్యయం తగ్గడం, ఎగుమతులు గతంల ఎన్నడూ లేని విధంగా పెరగడంతో లాభాలు అత్యంత ఎక్కువ నమోదు చేసాయి. అమ్మకాల పర్సంటేజి 170 బేసిస్ పాయింట్లు పెరిగి 74శాతంగా డిసెంబరున త్రైమాసికంల నమోదు చేసాయి. మారుతిసుజుకి షేర్లు రెండుశాతం ఎగువన 10,152.05 రూపా యలుగా ఎన్‌ఎస్‌ఇల ట్రేడ్ అయ్యాయి. అంతకుముందు బెంచ్ మార్క్ నిఫ్టీల 0.77శాతంగా పెరిగి నట్లు తేలింది. మొత్తంగా చూస్తే ఆట మొబైల్ రంగంల మారుతి సుజుకి లాభాలు, రాబడులపరంగా నంబర్‌వన్‌గా నమోదయిం దని చెప్ప వచ్చు.



## రిలయన్స్ మళ్లీ నం.1!

**ముంబై, జనవరి 31:** ప్రముఖ వ్యాపార సంస్థ రిలయన్స్ ఇండస్ట్రీస్ మరోసారి సత్తాచాటింది. భారత్ నుంచి అత్యంత విలువైన కంపెనీల జాబితాల అగ్రస్థానంల నిలిచిది. 2023 సంవత్సరానికి సంబంధించి హురున్ గ్లోబల్ ప్రపంచల అత్యంత విలువైన 500 కంపెనీల జాబితాను బుధవారం విడుదలచేసింది. ఈ జాబితాల రిలయన్స్ 44వ స్థానంల నిలిచింది. భారత్ నుంచి గతేడాది కూడా అగ్రస్థానంల నిలిచిని రిలయన్స్, ఈ సారి మాత్రం 198 బిలియన్ డాలర్ల విలువతో తన స్థానాన్ని పదిలపరుచుకుంది. అయితే కంపెనీ విలువ 2శాతం మేర క్షీణించడంతో ఓవరాల్ ర్యాంకుల్లు 10 స్థానాలు కోల్పయింది. టాప్-500 జాబితాల భారత్ నుంచి టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ 60వ, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు 68వ ర్యాంకులను దక్కించుకున్నాయి. 2023ల టిసిఎస్ విలువ 14శాతం పెరిగి 158 బిలియన్ డాలర్లకు చేరింది. దీంతో అంతకుముందు యేడాదితో పోలిస్తే ఐదు స్థానాలను మెరుగుపరుచుకుంది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకుల హెచ్‌ఇఎఫ్‌సి విలీనంవల్ల కంపెనీవిలువ అమాంతం పెరిగింది. దీంతో ఈ బ్యాంకు ఏకంగా 43స్థానాలను మెరుగుపరుచుకుంది. భారత్‌నుంచి కొత్తగా టైటాన్, సన్‌ఫార్మా కొత్తగా టాప్-500 జాబితాల చోటు దక్కించుకున్నాయి. అదానీ గ్రూప్‌నకు చెందిన అదానీ ట్రాన్స్‌మిషన్, అదానీ గ్రీన్ ఎనర్జీ, అదానీట టల్‌గ్యాస్ కంపెనీలు వాటా విలువలు కోల్పయి ఈ జాబితాల నుంచి వైదొలి గాయి. ఇటీవల కాలంల ఆయా కంపెనీల విలు వలు పెరగడం విశేషం. భారత్ నుంచి మొత్తంగా 18 కంపెనీలతో ఈ జాబితాల భారత్ ఆరో స్థానంల నిలిచింది. ఇక ప్రపంచ వ్యాప్తంగా చూస్తే, ఆపిల్,మైక్రోసాఫ్ట్, అల్ఫాబెట్, అమెజాన్, ఎన్విడియా అత్యంత విలువైన కంపెనీల జాబితాల టాప్-5ల చోటు దక్కించుకున్నాయి. ఈ కంపెనీలన్నీ తొలిసారి ఒక లక్ష కోట్ల డాలర్లు దాటడం విశేషం. ఇందుల తొలి నాలుగు కంపెనీలు గతేడాది కూడా అవేస్థానాల్ల ఉన్నాయి. మైక్రోసాఫ్ట్, ఎన్విడియా ఏఐ కంపెనీ చాట్‌జిపిటితో సంబంధం కలిగి ఉండడంతో వాటి విలువ భారీగా పెంచుకోగలిగాయి. చాట్‌జిపిటి మాతృ సంస్థ ఓపెన్‌ఏఐల మైక్రోసాఫ్ట్ పెట్టుబడులు పెట్టింది.




## 5% తగ్గిన పసిడి గిరాకీ

**ముంబై, జనవరి 31:** ప్రపంచవ్యాప్తంగా బంగారం గిరాకీ 2023ల ఐదు శాతం తగ్గి 4,448.4 టన్నులకు చేరిందని 'ప్రపంచ స్వర్ణ మండలి(డబ్ల్యూజీసి)' నివేదిక తెలిపింది. ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్ల పెట్టుబడుల నుంచి ఉపసంహరణల వల్లే గిరాకీ తగ్గిందని వివరించింది. 2022ల 4,699 టన్నుల బంగారానికి గిరాకీ నమోదైనట్లు గుర్తుచేసింది. అత్యధికంగా ఐరోపాల పసిడి గిరాకీ 180 టన్నుల మేర తగ్గింది. 2013 తర్వాత ఈ ప్రాంతంల ఈ స్థాయి క్షీణత ఇదే తొలిసారి. ఈక్విటీ మార్కెట్లు రాణించడం, వడ్డీరేట్ల కోత అంచనాల్లు అనిశ్చితి వల్లే పసిడి ఇటిఎఫ్‌ల నుంచి పెట్టుబడుల ఉపసంహరణ పెద్దఎత్తున నమోదైం దని డబ్ల్యూజీసినివేదిక వివరించింది. కేంద్ర బ్యాంక్ ఆఫ్ చైనా 225 టన్నులు, బ్యాంకు ఆఫ్ పోలెండ్ 130 టన్నుల బంగారాన్ని తమ నిల్వల్ల చేర్చుకున్నాయని వెల్లడిం చింది. సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఉజ్బెకిస్థాన్, నేషనల్ బ్యాంకు ఆఫ్ కజకిస్థాన్ అత్యధికం గా విక్రయించాయి. 2010 నుంచి కేంద్ర బ్యాంకులు నికర పసిడి కొనుగోలుదారులుగా నిలుస్తున్నాయి. అప్పటి నుంచి దాదాపు 7,800 టన్నుల బంగారాన్ని కొన్నాయి. దీంట్ల మూడో వంతు నిల్వలను గత రెండేళ్లల నే సమకూర్చుకొన్నాయి. మన భారతీయ రిజర్వు బ్యాంకు గత యేడాది 16.2టన్ను ల బంగారాన్ని కొనుగోలు చేసింది. నాణేలు, బిస్కెట్లకు గిరాకీ మూడు శాతం తగ్గింది. మరోవైపు ప్రపంచవ్యాప్తంగా ఆభరణాల మార్కెట్ల గిరాకీ 17శాతం పుంజుకోవడం విశేషం. భారత్‌ల మాత్రం ఈ విభాగంల తొమ్మిది శాతం క్షీణత నమోదైంది.

## భారీ లాభాల్ల ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జనవరి 31:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం భారీ లాభాల్ల ముగిసాయి. గురువారం కేంద్రం బడ్జెట్ ప్రవేశపెట్టనుండగా, ఈ నేపథ్యంల అధిక వెయిటేజీ కలిగిన హెచ్‌డిఎఫ్‌సి, రిలయన్స్ షేర్లు రాణించడం సూచీలకు కలిసొచ్చింది. ఉదయం స్వల్ప నష్టాల్ల ప్రారంభమైన సూచీలు, భారీ లాభాల్ల ముగిసాయి. సెన్సెక్స్ ఉదయం 71,073.04 పాయింట్ల వద్ద నష్టాల్ల మొదలైంది. తర్వాత కాసేపటికే లాభాల్లకి వెళ్లింది. రోజంతా అదే ఒరవడి కొనసాగింది. ఇంట్రాడేల 70,846-71,851.39 పాయింట్ల మధ్య కదలాడిన సూచీ, చివరికి 612.21 పాయింట్ల లాభంతో 71,752.11 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ 203.60 పాయింట్ల లాభంతో 21,725.70 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంల రూపాయి విలువ రూ.83.04గా ఉంది. ఎల్‌అండ్‌టి, టైటాన్ వంటి షేర్లు మినహా మిలిగిన అన్ని షేర్లూ లాభాల్ల ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ 81.78 వద్ద ట్రేడవుతుండగా, బంగారం ఔన్స్ ధర 2055 డాలర్ల స్థాయిల కొనసాగుతోంది.



## విప్రోల వందల మంది టెక్కీల లేఆఫ్స్..

**ముంబై, జనవరి 31:** దేశంల ని టాప్ టెక్ కంపెనీల్ల నాలుగో స్థానంల ఉన్న విప్రో షాకింగ్ నిర్ణయం తీసుకుం ది. ఐటి సేవల సంస్థ అత్యల్ప ఆదాయ మార్జిన్లను డిసెంబర్ త్రైమాసిక ఫలితాల్ల పోస్ట్ చేసింది. దీంతో కంపెనీ దిద్దుబాటు చర్యలను ముమ్మరం చేసినట్లు తెలుస్తోం ది. లాభదాయకత 16శాతా నికి పడిపోవడంతో లేఆఫ్‌మంత్రాన్ని అందుకుంది. ఈసమయంల టిసిఎస్ మార్జిన్లు 25శాతం, ఇన్ఫోసిస్ మార్జిన్లు 20.5శాతం ఉండగా, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ లాభదాయకత 19.8శాతంగా ఉన్నట్లు ఫలితాల్ల ప్రకటించాయి. కంపెనీ ఖర్చుల తగ్గింపుకు దిగడంతో లేఆఫ్స్ మొదలవగా బాధిత ఉద్యోగులకు నెల ప్రారంభంల నోటీసులను విప్రో యాజమాన్యం పంపినట్లు వెల్లడైంది. ఈ క్రమంల వంద లాది మంది మిడ్-లెవల్ ఎగ్జిక్యూటివ్‌లు లేఆఫ్ అవుతున్నారు. విప్రో 2021ల క్యాప్కో కన్సల్టింగ్‌ను 1.45బిలియన్ డాలర్లకు కొనుగోలు చేసింది. అయితే కరోనా తర్వాత వ్యాపారం మందగించడంతో కంపెనీకి కొత్త కష్టాలు ఎదురయ్యాయి. ప్రస్తుత త్రైమాసికంల లాభాలను మెరుగుపరిచే బాధ్యతను విప్రో చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ అపర్ణ అయ్యర్‌కు అప్పగించారు. అయితే ఇప్పటి వరకు లేఆఫ్ నివేదికలపై విప్రో అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదు. అయితే మారుతున్న మార్కెట్ వాతావరణంతో పాటు ఏఐ సవాళ్ల మధ్య టాలెంట్ రీస్ట్రక్చరింగ్ వ్యూహాన్ని కంపెనీ ప్రస్తుతం అవలంభిస్తోందని తెలుస్తోంది.

## సుజ్లాన్ ఎనర్జీ నికర లాభం రూ.203 కోట్లు

**ముంబై, జనవరి 31:** ఇండియాతో పాటు ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా పునరుత్పాదక ఇంధనం వైపు మళ్లుతున్నాయి. పైగా భారత ప్రభుత్వం కూడా రానున్న కాలంల ఈ రంగాన్ని ప్రోత్సహించాలని ప్రయత్నాలు ముమ్మరం చేస్తోంది. ఇలాంటి పరిస్థితుల్ల రెన్యూవబుల్ ఎనర్జీ రంగానికి చెందిన విండ్ ఎనర్జీ కంపెనీ సుజ్లాన్ మూడవ త్రైమాసిక ఫలితాలను నమోదు చేసింది. డిసెంబరుతో ముగిసిన త్రైమాసిక కాలానికి కంపెనీ నికర లాభం రూ.203 కోట్లుగా నమోదైంది. గత యేడాది ఇదే కాలంల కంపెనీ ఆదాయం రూ.78.36 కోట్ల కంటే ప్రస్తుత లాభాలు 159.11 శాతం అధికంగా ఉన్నాయి. ఎఫ్‌వై24 మూడవ త్రైమాసికంల కార్యకలాపాల ద్వారా కంపెనీ ఆదాయం 7.17 శాతం పెరిగి రూ.1,552.91 కోట్లకు చేరుకుంది. ఇది అంతకు ముందు యేడాది కాలంల కేవలం రూ.1,448.97 కోట్లుగా ఉన్నాయి. బుధవారం కంపెనీ తన కార్పొరేట్ వ్యాపార ఫలితాలను ప్రకటించడంతో స్టాక్ ధర 4.86 శాతం పెరిగి యేడాది గరిష్ట స్థాయి రూ.45.95కు చేరింది. పెట్టుబడిదారులు కూడా తక్కువ ధరల అందుబాటుల ఉన్న కంపెనీ షేర్లను కొనుగోలు చేసేందుకు ఎక్కువగా ఆసక్తిని కనబరచడంతో షేర్ ధర కొత్త జీవితకాల గరిష్టాలకు చేరుకుంది. కంపెనీ ప్రస్తుతం కొత్త కస్టమర్ల నుంచి గణనీయంగా ఆర్డర్లను పొందుతూ పటిష్టంగా ఉన్నట్లు సుజ్లాన్ గ్రూప్ వైస్-చైర్మన్ గిరీష్ తంతి వెల్లడించారు. వ్యాపారంల కస్టమర్లు తమకు అందించిన నమ్మకంతో గ్రీన్ ఎనర్జీ ఆకాంక్షలను సాకారం చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు.




## మొబైల్ విడిభాగాల దిగుమతిపై సుంకం తగ్గింపు

**న్యూఢిల్లీ, జనవరి 31:** బడ్జెట్ ప్రసంగానికి ఒక రోజు ముందు మోడీ ప్రభుత్వం మొబైల్ విడిభాగాల దిగుమతిపై సుంకాన్ని 15శాతం నుంచి 10శాతానికి తగ్గించింది. దీనిపై దేశంల మొబైల్ తయారీ పరిశ్రమ సంతోషం వ్యక్తం చేస్తోంది. తాజాగా చేసిన ప్రకటనతో రానున్న కాలంల మొబైల్ ఫోన్ ధరలు దేశంల తగ్గనున్నాయని తెలుస్తోంది. ఇప్పటికే 5జి సాంకేతికత ఉన్న ఫోన్లను కొనాలనుకుంటున్న చాలా మంది వినియోగదారులకు ఇది పెద్ద శుభవార్తని చెప్పుకోవచ్చు. ఐఫోన్ వంటి దిగ్గజ కంపెనీ కూడా ఇండియాల తన ఫోన్ల తయారీ, అసెంబ్లింగ్ కేంద్రాలను భారీగా విస్తరిస్తున్న విషయం విదితమే. ప్రపంచవ్యాప్తంగా వీటిని ఎగుమతి చేస్తోంది. దీనికి తోడు మేడ్ ఇన్ ఇండియా ఎలక్ట్రానిక్ ఉత్పత్తులను ప్రపంచానికి పరిచయం చేసేందుకు ఇది దోహదపడుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అలాగే మంచి ఫీచర్లు ఉన్న ఫోన్ల ధరలు తగ్గడం దేశీయ సామాన్య ప్రజలకు ఖర్చులను తగ్గిస్తూ ఊరటను కలిగిస్తుందని వారు అంటున్నారు. భారత్‌ల స్మార్ట్‌ఫోన్‌ల తయారీ వ్యయాన్ని తగ్గించడానికి, దానితో సమానంగా పోటీపడేందుకు మొబైల్ ఫోన్ రంగానికి సంబంధించిన కంపెనీలు దాదాపు 10 యేళ్లుగా దిగుమతి సుంకాన్ని తగ్గించడం విశేషం. ఈ వ్యాపారంల చైనా, వియత్నాం వంటి పోటీదారులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ఈ ప్రోత్సాహం ఇండస్ట్రీని ప్రేరేపిస్తుంది. భారత్ నుంచి మొబైల్ ఫోన్ ఎగుమతులు వచ్చే రెండేళ్లల మూడు రెట్లు పెరిగి 39 బిలియన్ డాలర్లకు చేరుకోవచ్చని భారత సెల్యులార్ అండ్ ఎలక్ట్రానిక్స్ అసోసియేషన్ పేర్కొంది. అలాగే 2024ల భారతీయ మొబైల్ పరిశ్రమ సుమారు 50 బిలియన్ డాలర్లు విలువైన మొబైల్ ఫోన్‌లను తయారు చేస్తుందని అంచనా వేయబడింది.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.